శ్రీ కాలజ్ఞాని

ఆధ్యాత్మిక, సామాజిక, చైతన్య మాస పత్రిక

మార్చి - 2013

సంపుటి : 01 సంచిక 02

ప్రధాన సంపాదకులు :

కొండోజు ప్రభాకరాచారి

గౌరవ సలహాదారులు :

ఎ. వేలు M.A., (A.I.H.C.&A)
Stapathi - Advisor, T.T.D. Advisor,
Govt. of A.P. Endowments Dept.

సుంకోజు ధర్మయ్య
Retd. Bank Manager

ఈశ్వరోజు చలమయ్య
Retd. Excise C.I.

న్యాయ సలహాదారులు :

సుంకోజు మోహన్
M.Com, LL.B.,

డి.వి.ఎన్. ఆచార్య
B.Com, B.L.

సహ సంపాదకులు :

వి. ముత్యమాచారి

క్షీరసాగరం శివప్రసాద్

జి. రజని M.B.A

Regd. Office :

ACHARY PUBLICATIONS
D.No. 15-29-602, EWS Quarters,
Road No. 2, Phase - II,
K.P.H.B. Colony, Kukatpally,
Ranga Reddy (Dist.,) A.P.,
E-Mail : info@kalagnani.com
Cell : **+91-94940 20070**
94940 20080
94940 20090

ఈమాసం... మీకోసం....

1. మామాట (సంపాదకీయం) 5
2. వేదోపదేశములు 7
3. శ్రీ వీరబ్రహ్మేంద్రుని తాత్విక దార్శనికత 10
4. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి వేదవాణి 15
5. లఘు గ్రంథంపై బహిరంగ లేఖ 20
6. రాశుల ఫలితములు 26
7. ధర్మ సందేహములు - వివరణలు 28
8. కాలజ్ఞాన గోవింద వాక్యములు - వివరములు 31
9. శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి జననం-విభిన్న ధోరణులు 34
10. శ్రీ స్వామివారి దీక్షా, మాలధారణ 46

Designed & DTP :
Smt. MULUGU JAYA LAKSHMI
Call : 9290703295

Edited, Printed, Published and Owned by **KONDOJU PRABHAKARACHARY** on behalf of Achary Publications, D.No. 15-29-602, EWS Quarters, Road No. 2, Phase - II, K.P.H.B. Colony, Kukatpally, Ranga Reddy (Dist.,) A.P., Printed at Achary Printers, D.No. 15-29-602, EWS Quarters, Road No. 2, Phase - II, K.P.H.B. Colony, Kukatpally, Ranga Reddy (Dist.,) A.P.,

తేది : 25-02-2013, రోజున తెలుగు విశ్వవిద్యాలయంవారు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి లఘుగ్రంథంపై కమిటీ తీర్మానం తర్వాత పత్రికా ప్రకటనను ఇవ్వటం జరిగింది. ఆ పత్రికా ప్రకటన మా పాఠకులకోసం యథాతథంగా...

ఫోన్స్: 23231003, 23230435(0)

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

డా.జి.చెన్నయ్య
ప్రజా సంబంధాల అధికారి I/c

తేది:25-2-2013

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పుస్తక విక్రయాల్ని
నిలిపివేసిన తెలుగు విశ్వవిద్యాలయం

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రచురించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి లఘు గ్రంథ విక్రయాలను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిలిపివేసింది. ఈ గ్రంథంలో రచయిత వెలిబుచ్చిన అభిప్రాయాలపై కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో విశ్వవిద్యాలయం గ్రంథ పరిశీలనకు ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది. ఈ సంఘం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన సోమవారం హైదరాబాదులో సమావేశమై గ్రంథంలో కొన్నిచోట్ల రచయిత పొందుపరచిన విషయాలు, ఉపయోగించిన భాష సరిగాలేదని నిర్ణయానికి వచ్చిందని, ఈ గ్రంథ విక్రయాలను నిలిపివేయాలని, భవిష్యత్తులో దీన్ని విశ్వవిద్యాలయం పునర్ముద్రించరాదని నిర్ణయించిందని రిజిస్ట్రార్ ఆచార్య కె.ఆశీర్వాదం ఒక ప్రకటనలో తెలియజేశారు.

పి.ఆర్.ఓ I/c

అన్ని తిట్లు తిట్టి అజ్ఞాని దనుజుడౌ
తిట్లుమాని జ్ఞాని దేవు డగును
అరయ నిదియె జ్ఞాని యజ్ఞానులకు తేడ
కాళికాంబ! హంస! కాళికాంబ! **- 176**

అంటూ సుమారు 15వ, 16వ శతాబ్ధములలోనే శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామివారు తాను స్వయంగా రచించిన '**కాళికాంబాసప్తశతి**' లో పండిత, పామరులను సైతం హెచ్చరిస్తే, నేడు కొందరు స్వార్థపరులు, అవకాశవాదులు జనంలో పేరుప్రఖ్యాతుల కోసం, ప్రచారకాంక్షతో, అజ్ఞానంతో, లేనిపోని ప్రక్షిప్తాలతో, పనికిమాలిన ఉపమానాలతో, చరిత్రలపేరుతో మరియు పరిశోధనలపేరుతో పిచ్చి పిచ్చి వ్రాతలతో ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకొంటున్నారు. వీరి పరిస్థితి ఇలావుంటే రాష్ట్రంలో తెలుగువారి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ధనార్జనే ద్యేయంగా మానవీయ విలువలను మంటగలుపుతూ గర్వంతో, అహంకారంతో, నిర్లక్ష్యంతో, అజ్ఞానంతో చారిత్రకపురుషుడు, తెలుగు వైతాళికులైన శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామిపై ఏ ఆధారాలులేని ఊహాజనితమైన పరిశోధన గ్రంథంపేరుతో 'శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి' లఘుగ్రంథం ప్రచురించి 4వ ప్రపంచ మహాసభల్లో ఆవిష్కరించటం జరిగింది. ఈ పుస్తకంపై రాష్ట్రవ్యాప్తంగా స్వామివారి భక్తుల నిరసనలు, ఆందోళనలు, విమర్శలు తదితర కార్యక్రమాలకు విశ్వవిద్యాలయంవారు భయపడి కమిటీని ఏర్పాటు చేయటం, కమిటీ తీర్మానంపేరుతో ఈ లఘుగ్రంథాన్ని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పుస్తక విక్రయ కేంద్రంలో అమ్మకాలు నిషేదించటం తిరిగి ఈ లఘుగ్రంథాన్ని పునః ముద్రణ చేయమని పత్రికాప్రకటనలు విడుదల చేయటం చూస్తుంటే అత్తసొమ్ము అల్లుడు ధానంచేసిన చందంగా ప్రజాధనాన్ని వృధాచేయడం దుర్వినియోగపరచటం జరిగింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కొందరు పనికిమాలిన రచయితలు వ్రాసిన గ్రంథాలను అచ్చువేయించటం, తర్వాత నిషేదించటం విశ్వవిద్యాలయంవారి అధికార దుర్వినియోగానికి, అహంకారానికి పరాకాష్ట. తెలుగు విశ్వవిద్యాలయంవారు గర్వంతో తామేమి చేసినా పట్టించుకొనే నాదుడే లేడన్నట్లు వ్యవహరించిన తీరు చూస్తుంటే విస్మయానికి గురికాక తప్పదు. వీరి పనికిమాలిన, నిర్లక్ష్యమైన, హేయమైన చర్యలకు ఇటు రాష్ట్రప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తెలుగుప్రజలు ప్రపంచవ్యాప్తంగా అపఖ్యాతిని మూట కట్టుకున్నారనుటలో సందేహం లేదు. స్వామివారి భక్తుల మనోభావాలతో చెలగాటమాడటం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 4వ ప్రపంచ తెలుగు మహాసభలలో ఇలాంటి

అపఖ్యాతిని, ఉహాజనిత చరిత్రలను ఆవిష్కరించి సంఘసంస్కర్తగా, సాంఘీక దురాచారాలను రూపుమాపి, సమతాసిద్ధాంతాన్ని ప్రతిపాదించి, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పిన శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామిని అవమానం చేయటం. మరియు స్వామివారి భక్తుల మనోభావాలతో చెలగాటమాడిన ఈ అధికారులను ఏం చేయాలి? ఏవిధంగా శిక్షించాలి?

శ్రీ స్వామివారిపై వీరు వ్యవహరించిన తీరు చూస్తే మనకో సామెత గుర్తొస్తుంది. పంచ పాండవులు ఎంత మంది? అని అడిగితే బిగ్గరగా నవ్వి ఆ మాత్రం తెలియదా? మంచం కోళ్లవలె మూడే అని చెప్పుతూ, రెండు వ్రేళ్ళు చూయించి పెన్నుతో ఒకటి గీశాడట ఓ ప్రబుద్ధుడు అన్న ఛందంగా ఉంది. ఎప్పుడో 2001లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మం – కాలజ్ఞానాలు అన్నపేరుతో డా॥ మట్టి వెంకట నరసింహారెడ్డి పరిశోధన గ్రంథంగా రాయటం జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ పరిశోధన గ్రంథం ముద్రణకు నోచుకోకపోవటం కూడా ఎన్నో అనుమానాలకు తావిస్తున్నది. ఇలాంటి అనుమానాస్పద పుస్తకంపై తెలుగు విశ్వవిద్యాలయంలోని కొందరు ఉన్నతాధికారులు లఘుగ్రంథంగా ముద్రించటం. ఆవిష్కరణ భాద్యతను తమ భుజాన వేసుకున్న తీరుచూస్తుంటే సమాజంలోని ఒక వర్గం శ్రీ స్వామివారిపై ఏదో సాధించాలని, స్వామి వారికి అపఖ్యాతిని ఆపాదించాలనే కుట్ర చేసినట్లు తేట తెల్లమవుతున్నది. ఏది ఏమైనా శ్రీ స్వామివారిపై జరిగిన కుట్రను సమర్థవంతంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు, తదితర కార్యక్రమాలద్వారా లఘు పుస్తక విక్రయాలను, పునఃముద్రణను నిషేదింపజేయటం. ఇది స్వామివారి భక్తులు మరియు తెలుగు ప్రజల ఘన విజయంగా అభివర్ణించవచ్చు.

ఏది ఏమైనా 4వ ప్రపంచ మహాసభల్లో స్వామివారి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగిందనే చెప్పవచ్చు. ఇలాంటి అపఖ్యాతిని కలిగించే పుస్తకాలు తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలసి ఉంది. శ్రీ పోతులూరి వీరబ్రహ్మం – కాలజ్ఞానాలు సిద్ధాంతగ్రంథంలో డా॥ మట్టి వెంకట నరసింహారెడ్డి వ్రాసిన ప్రతివిషయానికి ఆధారాలను, వాస్తవాలను బహిర్గతపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అలాగే ఈ లఘుగ్రంథం మరియు పరిశోధనగ్రంథంపై సమగ్ర విచారణ జరిపించాల్సిన భాద్యత కూడా తెలుగు విశ్వవిద్యాలయం వారిదే. తెలుగు ప్రజల కోసం, తెలుగు భాషాభివృద్ధికోసం తెలుగు ప్రజల ధనంతో, తెలుగు ప్రజాప్రభుత్వంతో ఏర్పాటైన ఈ విశ్వవిద్యాలయం అధికారులు ఇకనైన బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిస్తూ....

మీ

ప్రభాకరాచారి కొండోజు

(గత సంచిక తరువాయి...)

యజుర్వేదము : యజుర్వేద శబ్దములో రెండు పదములున్నవి. యజుర్+వేదము కలసి యజుర్వేదము సిద్ధమగును. "యజుర్" పదము "యజదేవపూజ సంగతీ కరణ దానేషు"*. యను ధాతువు నుండి సిద్ధమగును. దీనినే "యజుర్" లేక "యజుస్" అని వాడబడును. "యజుర్ లేక యజుస్" ఇది సంధి నియమమును బట్టి మారుచుండును. ఇదే పదము వేద మంత్రములలో బహువచన రూపముగా వచ్చినప్పుడు "యజూంషి" అని వాడబడుచున్నది.

యజుర్వేదము కర్మకాండ జ్ఞానమును ప్రకటించుటలో అంతులేని మహాసముద్రము వంటిది. సమస్త మానవాళికి సంబంధించిన శ్రేష్ఠతను క్రియ చెప్పుడేదెట్లు చేయవలయునో బోధించబడినవి. యజుర్వేదములోని మొదటి మంత్రము "ఇషే త్వోర్జేత్వా వాయవస్థ దేవోవః సవితా ప్రార్పయతు శ్రేష్ఠతమాయ కర్మణ" అనగా ఉత్కృష్టతమమైన కర్మల నాచరించుటకు తమకు తాము అర్పించుకొనుడని భావార్ధము.

ఇందులో పంచమహాయజ్ఞములు, షోడశ సంస్కారములు మరియు మనుష్యుల బ్రహ్మముహూర్తము నుండి మొదలుకొని తిరిగి బ్రహ్మముహూర్తము వరకు చేసే కార్యకలాపములన్ని క్షుణ్ణముగా తెలియజేయబడినవి. ఇయ్యది శతపథ బ్రాహ్మణములో వ్రాయబడినది.

యజుర్వేద సంహితలో గల మంత్రముల సంఖ్య : యజుర్వేదములో ౧౯౭౫ మంత్రములు ఉపదేశించబడినవి. ఈ మంతములను ౪౦ అధ్యాయములుగా విభజింపబడినవి.

యజుర్వేదము మరియు ఈశోపనిషత్తు : యజుర్వేదము అంతిమ అధ్యాయమే ఈశావాస్య ఉపనిషత్తుయని ప్రసిద్ధిగాంచినది. ఈ యుపనిషత్తు ఆర్ష ఉపనిషత్తులలో మొట్టమొదటిదిగా యెంచబడుచున్నది.

వర్ణాశ్రమ వ్యవస్థ : బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్రుల వ్యవస్థవారి వారి కర్మలను బట్టి నిర్ధారణ చేయబడినది. కాని జన్మతో జెప్పుట సమంజసముకాదు. యజుర్వేదములో అనేక చోట్ల యనేక పర్యాయములు వర్ణములు కర్మనుండి ఏర్పడును, జన్మనుండి గాదని తెలుపబడుచున్నది.

కల్యాణకారి వేదవాక్కు : వేదముల విశిష్టత ఏమనగా కళ్యాణకారియైన వేదవాక్కు యావత్ భారతమునకు సీమతము గాకుండ విశ్వమానవులందరికి ఉపదేశ మొనరించ బడినది.

శివ సంకల్ప మంత్రములు : యజుర్వేదము యొక్క శివ సంకల్ప మంత్రములలో మనస్సు యనగా నేమి? అదేమి చేయును? మనోజ్యోతియెటువంటిది? దాని వలన మనకేమి లభించును? మరియు నది మానవ శరీరంలో ఎచ్చటున్నది యను మొదలగు విషయములను వీటిలో అవి మనోహరముగ తెలియజేయబడినది.

3. సామవేదము : సామవేద శబ్దమునకు అర్థము "సామ సాన్త్వప్రయోగే" అను ధాతువునకు "మనిన్" ప్రత్యయము జోడించగా "సామ" అను శబ్దమమేర్పడును. సామ అనగా ఓదార్చుట, సమాధానపరచుట, శాంతపరచుట.

---

* దేవపూజ = విద్వాంసుల సత్కారము, సంగతీ కరణ = ఉత్తమ పదార్థముల సేకరణము, దానేషు = కష్టపడి న్యాయమార్గమున సంపాదించిన ద్రవ్యము పరుల ప్రయోజనార్థము వినియోగించుట.

సాతిభ్యాం మనిన్మనిణే। (ఉ॥౪-౧౫౪) - సామ - అత్మా (ఉ॥౪-౧౫౪) స్యతి కర్మాణి సమాపయతీతి సామ, వేద భేదో వా। అతితి నిరన్తరం కర్మఫలి ప్రాప్నోతి వా స ఆత్మా। ఆత్మనే హితమ్ "ఆత్మనీనమ్" అనగా సమస్తమైన కర్మలను సమాప్తము జేయునది ఏది కలదో అదియే సామ. వేదములలో మూడవది సామ. అవిచ్ఛిన్నముగా (నిరంతరముగా) కర్మలను సమాప్తమొనరించునది ఏదో అదే సామ. నిరంతరము - ఎడతెగకుండా కర్మ ఫలములను ఏది అనుభవించునో అది ఆత్మ, పరమాత్మను - పరమేశ్వరుని ఉపాసనను పొందజేయు వేదమని తాత్పర్యము.

సామవేదము ఉపాసన ప్రధాన వేదము : సామవేదములో ఈశ్వర భక్తి, స్తుతి ప్రార్థన మొదలగు విషయములు గలవు. అగ్నిస్తుత్యాది, మిత్రావరుణసోమాది, ఇన్ద్రాది, సూర్యాది, సోమపానగుణాది, ధర్మాది, ప్రాణాది, పృథివ్యాది, బ్రహ్మేశ్వర పదార్థవిద్యా, సరస్వత్యాది, గణితాది, యజ్ఞాది, విశ్వకర్మాది, గోవిద్యా, వాయువిద్యా, అలంకారాది, జలాది, ఈశ్వర ప్రార్థనాది పదార్థవిద్యల ప్రశంస అతి మనోహరముగా ఉపదేశము జేయబడినది.

సామవేద మంత్రముల సంఖ్య : సామవేదములో ౧౮౭౫ మంత్రములు ఉపదేశింపబడినవి. ఈ మంత్రములను రెండు గణములుగా విభజింపబడినవి. మొదటి గణము నందు గల పూర్వార్చికలో ౬ ప్రపాఠకములు గలవు. అందు ప్రథమ ప్రపాఠకములో ౯౬, ద్వితీయ ప్రపాఠకములో౯౭, తృతీయ ప్రపాఠకములో ౯౯, చతుర్థ ప్రపాఠకములో౯౮, పఞ్చమ ప్రపాఠకములో౯౬, షష్ఠమ ప్రపాఠకములో౧౫౪, మంత్రములు, పూర్వార్చిక అంతర్ధాగమను మహానామ్యార్చిక యందు ౧౦ మంత్రములు గలవు. రెండవ గణము నందు గల ఉత్తరార్చికలో ౯ ప్రపాఠకములు గలవు. అందు ప్రథమ ప్రపాఠకములో౧౨౪, ద్వితీయ ప్రపాఠకములో౧౧౧, తృతీయ ప్రపాఠకములో౧౪౫, చతుర్థ ప్రపాఠకములో ౧౪౪, పఞ్చమ ప్రపాఠకములో౧౭౨, షష్ఠమ ప్రపాఠకములో౧౪౨, సప్తమ ప్రపాఠకములో ౧౨౮, అష్టమ ప్రపాఠకములో౧౭౨, నవమ ప్రపాఠకములో౧౧౧ మంత్రములు గలవు.

అథర్వవేదము : అథర్వవేద శబ్దమునకు అర్థము, అథర్వ వేదము రెండు పదముల సమాసము. దీనిని షష్ఠీ తత్పురుష సమాసమందురు. ఇందులో అథర్వ + వేదము కలసి అథర్వవేదమను పదము ఏర్పడినది. ఇందులో పూర్వ పదము "అథర్వణ్" యని గ్రహించ వలయును. అథర్వ శబ్దములో "థర్వ చలనే" యను సౌత్రిక ధాతువు నుండి ఏర్పడినది. అందువలన "థర్వ" యనగా చలించునదియని అర్థము. అథర్వణ్ యనగా నిశ్చల పదార్థమని భావము. వేదమనగా జ్ఞానము. అందువలన అథర్వవేదమనగా త్రికాలములో నిశ్చల స్వరూపుడైన పరమేశ్వరుని జ్ఞాన భండారమని తాత్పర్యము.

అథర్వవేదమందు పృథివి మొదలుకొని యాకాశపర్యంతము నందలి సమస్త పదార్థముల యొక్క నిర్మాణ విధానము మరియు వాటి, క్రియా కౌశలముల నుపదేశించబడినది. ఇదియే గాక సృష్టియొక్క గూఢాతిగూఢమైన రహస్యములను మరియు నతి నిగూఢమైన ఆధ్యాత్మిక విషయ ప్రభోధన గూడ ప్రకటించబడినది. సంసార సాగరమును తరించి మానవ జీవితమును పావనము జేసుకొనుటకు వలయు నుపాయములన్నియును ప్రకటించబడినవి.

అథర్వ వేదమునకు నామాంతరములు : అథర్వ వేదమునకు ఎనిమిది పర్యాయ నామధేయములు గలవు. ౧. అథర్వవేదము, ౨. అథర్వాంగిరావేదము, ౩.ఛందో వేదము, ౪. బ్రహ్మవేదము, ౫. ఆత్మ వేదము, ౬. అమృతవేదము, ౭. భిషగ్వేదము, ౮. క్షత్రవేదములను పేర్లతో వ్యవహరింపబడుచున్నది. వీటన్నిటిలో తరచుగా అథర్వవేదము మరియు అథర్వాంగిరా వేదము (అథర్వణ వేదము) లను నామదేహములే ప్రసిద్ధికెక్కినవి.

అథర్వవేద సంహితలో మంత్రముల సంఖ్య : అథర్వ వేదములో సుమారు పాఠభేదములతో కలసి మొత్తం ౬౦౦౦ మంత్రములు గలవు. ఇందులో ౨౦. కాండములుగా, ౧౧౧ అనువాకములుగా, ౭౩౧ సూక్తములుగా, ౫౯౭౭ మంత్రములుగా విభజింపబడినవి. కొన్ని మంత్రములు ఋగ్వేదస్థములు మరియు యజుర్వేద మంత్ర సంహితలో చెప్పబడిన మంత్రములనే కొద్దిపాటి పాఠభేదములతోను మరికొన్ని చోట్ల యున్నది యున్నట్లుగానే యుపదేశించబడినది.

ఉదాహరణమునకు "య ఆత్మదా బలదా" మరియు "హిరణ్య గర్భః సమవర్త తాగ్రే" సుమారుగా ఋగ్యజుస్సామ వేదములలోని యనేక మంత్రములు పునరావృత్తముతో యుపదేశించబడినవి. ఈ మాదిరిగా పునరావృత్తము మరియు యథాతథముగా యున్న మొత్తము మంత్రముల సంఖ్య ౨౦౦౦ యని చెప్పవచ్చును.

ఆదర్శ జీవనము : సుఖమయ గృహస్థాశ్రమము నందు పాటించవలసిన సన్మార్గోపదేశము మరియు ఆయుర్వేదోపదేశము స్పష్టముగా వర్ణించబడినది. శరీరము నిరోగముగా యుండుటకు వాత, పిత, శ్లేష్మములను త్రిదోషముల సమానత్వము మరియు రసరక్తాది. సప్తధాతువుల సమానత్వము రోగనిధాన విధానములను సక్రమముగా మంత్రములలో సంహితోపదేశము చేసెను. ఉదాహరణముగా యక్ష్మ (టి.బి) మరియు రాజయక్ష్మాది మున్నగు రోగచికిత్సా పద్ధతులు దర్శనీయములు. అనేక రోగముల యొక్క ఉపచారములో మధువు (తేనె) ను విరివిగా సేవించి వంద సంవత్సరములు దీర్ఘాయువును పొంద వలయునని ఉపదేశించబడినది.

:నాలుగు వేదముల మంత్రముల సంఖ్య:

౧.ఋగ్వేద మంత్రముల సంఖ్య : ౧౦ మండలములు, ౧౦౨౮ సూక్తములు, ౧౦౫౨౧ మంత్రములు.

౨. యజుర్వేద మంత్రముల సంఖ్య : ౪౦ అధ్యాయములు, ౧౯౭౫ మంత్రములు

౩. సామవేద మంత్రముల సంఖ్య : ౧౫ ప్రపాఠకములు, ౧౮౭౫ మంత్రములు.

౪. అథర్వవేద మంత్రముల సంఖ్య : ౨౦ కాండములు, ౭౩౧ సూక్తములు, ౫౯౭౭ మంత్రములు.

నాలుగు వేదముల మంత్రముల సంఖ్య : ౨౦౩౪౮ మంత్రములు

సృష్టియొక్క ఆరంభములో సర్వాంతర్యామి, సర్వజ్ఞుడైన పరమేశ్వరుడు సమస్త జనులకు ధర్మార్థకామ మోక్షములను ప్రసాదించుట కొరకు కల్యాణమును యభిలశించి అగ్ని, వాయు, ఆదిత్య, అంగిరా యను నామధేయములు గల ఋషుల యొక్క మనస్సులందు క్రమేణ ఋగ్యజుస్సామాథర్వవేదములు యుపదేశించెను.

తదుపరి నలుగురు ఋషులు ఋగ్వేదాది భగవత్ప్రేరితమయిన సంహితలను తమ మనస్సుల ద్వారా బ్రహ్మకు నుపదేశించెను.

ఇందుకు ప్రమాణము :

అగ్నివాయు రవిభ్యస్తు త్రయం బ్రహ్మ సనాతనమ్।
దుదోహ యజ్ఞ సిద్ధ్యర్థమృగ్యజుః సామ లక్షణమ్॥ (మను 1-23)

ఈ విధముగా వేదచతుష్టయ మందు జ్ఞాన కర్మోపాసనాదుల సమ్మిశ్రణ యుపదేశింపబడినవి.

(మిగతాది వచ్చేసంచికలో)

పాఠక స్పందనకు ఆహ్వానం

"శ్రీ కాలజ్ఞాని" ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య మాస పత్రిక ఒక సంవత్సరం పాటు ఉచితంగా పొందదలిచారా? అయితే ఇంకెందుకు ఆలస్యం వెంటనే పాఠక స్పందనలో పాల్గొనండి.

"శ్రీ కాలజ్ఞాని" మాస పత్రికలో ఏయే మార్పులు చేయాలి? ప్రస్తుతం మీ అభిప్రాయం ఏయే అంశాలు మీకు నచ్చలేదు. మొదలైన అంశాలను నిస్సంకోచంగా, నిస్సందేహంగా మాకు వ్రాయండి.

'పాఠక స్పందన'లో పాల్గొనేటప్పుడు మీ ఫోటోను పంపడం మరవకండి, మీ ఫోటోతో పాటు మీరు పంపిన సంపూర్ణ విశ్లేషణలను, మీ అభిమాన పత్రిక 'శ్రీ కాలజ్ఞాని" లో ప్రచురిస్తాము గమనించండి. మీ సలహాలు, సూచనలు, విశ్లేషణలు పంపవలసిన చిరునామా: **ఎడిటర్ – శ్రీ కాలజ్ఞాని మాస పత్రిక**

(2006లో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి నుంచి పి.హెచ్.డి అవార్డు పొందిన సిద్ధాంత వ్యాసం.)

(గత సంచిక తరువాయి...)

1.3 బ్రహ్మంగారి బాల్య విద్యాభ్యాసాలు

"అనధిగతే వేదాన్తే కలిమల కలుషే జనే సదా చరతి
వీరబ్రహ్మాభిధయా సమజని లోకేహి శాంకరం తేజః" 11

– డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు

పై శ్లోకంలో పుట్టపర్తి వారు బ్రహ్మంగారిని జగద్గురు శంకరుల వారితో సమన్వయపరచారు.

వీరిద్దరు కూడా కర్మ, జ్ఞాన, యోగ మార్గాలలో ఆధ్యాత్మిక తేజాన్ని ప్రపంచానికి వెదజల్లిన వారే! దివ్య శక్తులను ప్రదర్శించిన వారే! ప్రపంచమంతా శంకరుని ఈశ్వరాంశ సంభూతుడని చెబుతూ బ్రహ్మంగారిని విష్ణ్వంశ సంభూతుడుగా కొనియాడింది.

> శిష్యులు బ్రహ్మంగారిని వీరబ్రహ్మేంద్రస్వామి అని వ్యవహరిస్తారు. శిష్టులూ సామాన్యులూ బ్రహ్మంగారని వ్యవహరిస్తుంటారు. అందుకని ఈ సిద్ధాంత వ్యాసానికి శిష్టమార్గంలో ''శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి పద్యరచనలు, తత్వవిశ్లేషణ" అని నామకరణం చేశాను. వ్యాసంలో అందరి మార్గంలో సౌలభ్యాకాంక్షతో 'బ్రహ్మంగారు' అని సంభోధిస్తూ వచ్చాను.
>
> – డా॥ మూల మల్లికార్జునరెడ్డి

బాల్యంలో వీరి జీవితాలు సామాన్య మానవుని జీవితంలాగే జరిగాయి. మూడవ యేటనే శంకరుని తండ్రి శివగురువు పుత్రునికి ఉపనయనం జేసి పరలోకానికి వెళ్లారు. అదే విధంగా బ్రహ్మంగారికి చిన్నతనముందే పెంపుడు తండ్రి వీరభోజయాచార్యులు పరమపదించారు. శంకరుని తల్లి కుమారునికి వివాహం చేయ సంకల్పిస్తే, ఆయన సన్యాసించడానికి ఆమె అనుమతి కోరారు. బ్రహ్మంగారు వివాహ సమయానికి ముందే తాను దేశాటన చేయాలని తల్లిని వేడుకున్నాడు.

ఒకనాడు శంకరాచార్యులు తల్లితో కలసి నదికి వెళ్లి స్నానమాచరిస్తూ ఉన్నాడు. ఆ సమయంలో తను మొసలి చేతులో చిక్కుకొన్నానని చావడం తప్పదని కనీసం ఈ సమయంలోనైనా సన్యసించడానికి అనుమతించమని తల్లిని ప్రార్థించగా తల్లి అలాగే సన్యసించి బ్రతుకమని దీవించింది. తరువాత శంకరుడు సన్యసించడానికి సిద్ధపడితే తల్లి కుమారా! నీవు వివాసం చేసుకొనక ఈ విధంగా దేశాలు బట్టి తిరుగుతుంటే నేను చనిపోతే కర్మకాండ లెవరు జేస్తారని ఆవేదన వ్యక్తం చేసింది. శంకరుడామె ప్రశ్నకు సమాధానంగా అమ్మా! నీవు మరణించే సమయానికి నీ దగ్గరుంటానని మాటిచ్చి సన్యసించడానికి వెళ్లి మరణ సమయానికామె దగ్గరకు వచ్చి ఒక బిడ్డగా తల్లికి చేయవలసిన కర్మకాండను పూర్తిచేసి ఆమెకిచ్చిన మాటను నిలబెట్టుకొన్నాడు.

అదే విధంగా బ్రహ్మంగారు కూడా దేశాటనకు వెళ్లేటప్పుడు తల్లికి జ్ఞానోపదేశం చేసి దేశాటనలో అనేక పుణ్యక్షేత్రాలను దర్శించి బనగానపల్లె చేరారు. అక్కడే తల్లి వీరపావమాంబ మరణవార్త చెవిబడింది. వెంటనే ప్రయాణమై పాపాగ్ని మఠానికి వెళ్లి తల్లి అంత్యక్రియలు పూర్తి గావించి ఆమె జ్ఞాపకార్థం బనగానపల్లెలో నేలమఠంలో ఆమె సమాధిని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికి బనగానపల్లెలో అచ్చమ్మగారి నేలమఠంలో వీరపాపమాంబ సమాధిని చూడవచ్చు.

బ్రహ్మంగారి బాల్యాన్ని గమనించే ముందు మరొక విషయం ఇక్కడ చెప్పాలి. సంతానార్థమై

తీర్థయాత్రలకు బయలు దేరిన వీరభోజయాచార్య వీరపాపమాంబ దంపతులు సరస్వతీనదీ తీరమందలి అత్రిమహాముని ఆశ్రమానికి వెళ్లారు.

అత్రిమహాముని వారి చరిత్రను తెలుసుకొని పుణ్యదంపతులని తలచి తనవద్ద పెంచుకొనుచున్న బిడ్డ యొక్క జన్మ వృత్తాంతాన్ని వారికి చెప్పి బిడ్డని వారికిస్తూ ఈ విధంగా పలికాడు.

ఓ దంపతులారా! ''ఈ బాలుడు దైవాంశ సంభూతుడు. ఒకనాడు బాలుడు నిద్రిస్తుండగా ఆయన ముఖంపై సర్పమొకటి తన పడగతో నీడను బట్టిందని, ఈ దృశ్యాన్ని మేము కళ్లారా చూచామని, మరియు ఈ బిడ్డ దేహంపై ఈగగాని దోమగాని వాలవనీ, వెలుగులో ఉన్నప్పుడు ఈ బాలుని నీడ పడదని, ఇక భవిష్యత్తులో ఏ లీలలు ప్రదర్శించనున్నాడోనని చెప్పి బాలునుని వారి కప్పగించినట్లు ఆ బాలుడే బ్రహ్మంగారని'' నాగశ్రీ బ్రహ్మంగారి జీవిత చరిత్రలో వ్రాశారు.[12]

మరీచి, అత్రి, అంగీరసుడు, పులహుడు, పులస్త్యుడు, క్రతువు, వశిష్ఠుడు అనే సప్త బ్రహ్మల్లో అత్రి ఒకడు. అదే విధంగా వశిష్ఠుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, భరద్వాజుడు, అత్రి, కశ్యపుడు అనే సప్తర్షుల్లోను అత్రి యున్నాడు. వీరంతా ఏ కృత, త్రేతాయుగాల నాటి వారోనని మనకు పురాణాలు చెబుతున్నాయి. మరి బ్రహ్మంగారిని పెంచిన అత్రిమహర్షి ఎవరు? ''ఆ తర్వాత పూర్వ భాగంబున సరస్వతీ నదీ తీరంబున ఒక పుణ్యుండు పుట్టేని'' అని ''పూర్వంమందు అయోని సంభవులమై అత్రి మహాముని కుమారులమై దత్తాత్రేయులు పేరుగలిగి'' అనే రెండు కాలజ్ఞాన వచనాల ఆధారంతోనే రచయితలు అత్రి మహామునిచేత పెంచబడిన కుమారుడే బ్రహ్మంగారని వ్రాశారు. పై రెండు కాలజ్ఞాన వచనాలే తప్ప బ్రహ్మంగారు అత్రిమహర్షిచే పెంచబడినాడని చెప్పడానికి మరే విధమైన ఆధారాలు లేవు. బ్రహ్మంగారు ఎవరికి జన్మించారనే ప్రశ్నకు సమాదానం లేనప్పటికీ ఆయన ఒక మునిచేత వీరభోజయాచార్య, వీర పాపమాంబ దంపతులకు లభించాడని మాత్రం చెప్పవచ్చు.

ఆ దంపతుల పెంపకంలో బ్రహ్మంగారు చిన్నతనంలో పాపాగ్ని మఠంలోనే పెరిగాడు. పాపాగ్ని మఠంలో వీరపాపమాంబ దంపతులు వేదోక్తంగా ఆయనకు మొదట ''వీరప్పయ్య'' అని నామకరణం చేశారు. ఐదేండ్ల వాడైన వీరప్పయ్యను వీరభోజయాచార్యులు కుమారుని విద్యాభ్యాసానికై ఆనందాశ్రమంలో చేర్పించాడు. ఈ ఆనందాశ్రమము గురించి శ్రీ వీరబ్రహ్మంగారి జీవిత చరిత్రను వ్రాసిన చాటకొండు సుబ్బయ్య గారు ఇలా చెప్పారు.

''పర బ్రహ్మమును తెలియుటకై ప్రయత్నపడుటయే శిష్యత్వము వహించుట. ఆ బ్రహ్మావలోకన మందుటయే ఆశ్రమము''

పూర్వకాలంలో ప్రతి ఒక్కరూ ఆశ్రమ వాతావరణంలోనే విద్యాభ్యాసం చేసేవారు. అందులోను అన్ని విద్యలకు ఆధ్యాత్మిక విద్యయే ముఖ్యమైంది. కనుక బ్రహ్మంగారు ఆనందాశ్రమంలో విద్యాభ్యాన మొనరించారని చెప్పుటలో సందేహమే లేదు.

బ్రహ్మంగారికి వీరభోజయాచార్యులు ఉపనయనాది సంస్కారములు జరిపి చనిపోయాడు. ఆయనకు బ్రహ్మంగారు పెంపుడు కుమారుడైనందువలనే వీరభోజయాచార్యుల ఇంటిపేరైన ''యనమదల'' బ్రహ్మంగారి పేరు ముందు చేరలేదు. బ్రహ్మంగారి జీవిత చరిత్రలు వ్రాసిన ప్రతి ఒకరు ఆయన ఇంటిపేరు 'పోతులూరి' అని వ్రాశారు. ఈ గృహనామం జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సంబంధించింది కాదు. ఎందుకంటే ఆయన తల్లిదండ్రుల విషయం తెలియదు.

రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు బ్రహ్మంగారిని గురించి ప్రస్తావిస్తూ ఈయన స్థలం పోతులూరు అని తెలిపారు. ఇందుకు తగిన ఆధారం ఆయన పోతులూరు అనే గ్రామంలో నివసించడమే! ఈ గ్రామం కర్నూలు మండలంలో ఉంది. బ్రహ్మంగారు పాపాగ్ని మఠాన్ని

వదిలిన తర్వాత అనేక పుణ్య తీర్థాలు సేవిస్తూ ఈ పోతులూరు గ్రామంవచ్చి అక్కడ కొద్దిరోజులు జీవించాడు. తాను నివసించిన గ్రామం పేరుతోనే ఇంటిపేరుగా ప్రసిద్ధులైన వారు చాలామంది ఉన్నారు. బ్రహ్మంగారు కూడా పోతులూరు గ్రామంనుంచే వచ్చారు గనుక "పోతులూరి వీరబ్రహ్మం"గా పిలువబడ్డారు.

బ్రహ్మంగారి గురువెవరు? అన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. దత్తాత్రేయులని కొందరు. అల్లాడు పల్లె వీరభద్రస్వామి అని మరికొందరు వ్రాశారు కొంతమంది ఆయన కాయనే గురువని చెప్పారు. దత్తాత్రేయులు కాని వీరభద్రస్వామి కాని బ్రహ్మంగారి కాలం నాటికి విగ్రహమూర్తులే కాని మానవమాత్రులు కారు. ఇందులోని సంభావ్యత ఎంతవరకు సమంజసం? బ్రహ్మంగారి గురువును గూర్చి వ్రాసిన రచనలన్నీ అసమగ్రమనే చెప్పాలి.

1.4 తల్లికి తారకోపదేశం

బ్రహ్మంగారు పండ్రెండు సంవత్సరాల వయస్సు నందే ఒకనాడు తల్లి దగ్గర చేరి ఈ విధంగా అన్నారు.

అమ్మ! నాకు పుణ్యక్షేత్రాలు దర్శించాలని అభిలాష ఉంది. మీరు అనుమతిస్తే వెళ్లిరాగలనని కోరగా వీరపాపమాంబ దుఃఖించి కుమారా! నిన్ను చూడకుండా ఒక రోజైనా నేను జీవించగలనా! నీవు పాపాగ్ని పీఠానికి పీఠాధిపత్యం వహించి చూచి ఆనందించే భాగ్యం కల్పిస్తావనుకొన్నాను. ఈ తల్లిని విడిచివెళ్లుట న్యాయమా! నీకంత తీర్థయాత్ర సందర్శనేచ్ఛ ఉంటే నన్ను గూడా నీతోడ తీసికెళ్ళుము. నీవు మాత్రమే వెళితే నాప్రాణాలు నిలువవని విలవిలలాడింది. తల్లి మనోవేదనను గుర్తించాడు బ్రహ్మంగారు.

'తల్లీ! లోకాధిపత్యం వహించే వారికి ఈ పీఠాధిపత్యమెంత? నీవేల పరితపిస్తావు' అని ఆమెకు తత్త్వోపదేశం చేస్తూ 'అమ్మా! ఈ శరీరం పంచభూత నిర్మితం. సుఖ దుఃఖాలకు భోగస్థానం. తనను గురించి తనకు తెలియక భ్రాంతిచే శరీరమే శాశ్వతమని నమ్మి ఆ భ్రాంతిచే జీవుడు చస్తూ పుడుతూ అనేక కష్టముల ననుభవిస్తున్నాడు. వీరు నా తల్లిదండ్రులు, వీరు నా భార్యబిడ్డలు, ఇది నా ఇల్లు, ఇవి నా ఆస్తులంటూ వ్యామోహంతో జీవిస్తున్నారు. ఆలోచిస్తే జీవితమే క్షణభంగురం. ఈ భోగములన్నీ క్షణికములే! నాడులు, ఎముకలు, మాంసం, చర్మం, రక్తం, నేత్రాదులచే మాంస విగ్రహరూపమైన ఈ శరీరం కడు హేయమైంది. పరిపూర్ణ జ్ఞానంతో చూస్తే ఈ శరీరమే నీవు కావ'ని కుమారుడు జ్ఞానబోధను చేస్తుంటే తల్లి 'నాయనా! ఈ శరీరమన ఎట్టిదో వివరింపుమని వేడగా' స్వామివారు మొదట సాంఖ్యం గురించి ఈ విధంగా చెప్పారు.

'అమ్మా! పంచభూతముల వలననే ఈ శరీరం ఏర్పడింది. ఎట్లనగా భూమి వల్ల వాక్కు, పాణి, పాద, గుహ్య గుదములనే కర్మేంద్రియాలైదును, జలం వల్ల శబ్ధం, స్పర్శ, రూపం, రసం, గంధం అనబడు విషయాదులైదును, అగ్నివలన చెవులు, చర్మం, నాలుక ముక్కు, కళ్లనబడు జ్ఞానేంద్రియాలైదును, వాయువువలన వ్యాన, ఉదాన, సమాన, ప్రాణ, అపానములనుబడు పంచప్రాణాలును, ఆకాశంవలన మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారమనే అంతఃకరణ చతుష్టయం కలిపి మొత్తం 24 తత్వాలు ఒకటిగాగూడి స్థూల శరీరం తయారవుతుంది. ఈ స్థూల శరీరంనందుండు జీవుడే 25వ తత్వమనబడును. ఈ జీవుని తెలుసుకోవడమే ఆత్మతత్వం. ఈ ఆత్మవలన పరమాత్మను కనుగొన్న జీవుడే పరిపూర్ణం తెలిసిన వాడగునని సాంఖ్యాతత్వాన్ని బ్రహ్మంగారు తల్లికి ఉపదేశించారు.[13]

ఆనంద పారవశ్యంతో కుమారుని మాటలు వింటున్న తల్లి వినమ్రురాలై 'నాయనా! మరి ఆ పరమాత్మ తత్వం తెలిసికొను మార్గముపదేశింపుమని ప్రార్థించగా స్వామివారు తల్లికి తారక ముపదేశించారు.

'తల్లీ! సత్యగుణ సంపన్నమైన ఆహార నియమాలననుసరిస్తూ ప్రశాంత వాతావరణంలో పద్మాసనస్థుడై మనస్సును ఏమాత్రం చలింపనీయక చూపును భ్రూమధ్యంలో నిలిపిన సూక్ష్మాతి సూక్ష్మమైన వెలుగు మనకు దర్శనమిస్తుంది. ఇదిగాక పంచ

ముద్రలైదు గలవు' అంటూ బ్రహ్మంగారు తల్లికి పంచముద్రల స్వరూపాన్ని చెప్పి 'అమ్మా! అటు తర్వాత ధ్యానమందున్న మనకు శ్రవణానందకరమైన చిణి, చిణిచిణి, ఘంట, శంఖ, వీణ, తాళ, వేణు, భేరి, మృదంగ మొదలైన దశనాదాలు వినగను. ఈ నాదబిందు కళలతో గూడిన ఒంకారమే తారకమని, ఆ స్థితికి వెళ్లగలిగినపుడే పరమాత్మ తత్వమెరుక పడున'ని తెలిపి తల్లికి తన్మయత్వాన్ని కల్గించాడు.

తిరిగి 'తల్లీ! నీవు కూడా ఆ పరతత్వమార్గాన్ని అనుసరించు.' అంటూ తనకు దివ్యక్షేత్ర దర్శనాన్ని కనుజ్ఞ ఇవ్వమని కోరాడు. బ్రహ్మంగారి మాటలకు ఆమె కళ్లనుండి ఆనంద బాష్పలు రాలుస్తూ 'తండ్రీ! నీకు నేను అనుజ్ఞ నిచ్చునంతటిదానను గాన'ని చేతులెత్తి కుమారుని వీడ్కోలు పలుకగా స్వామివారు ప్రయాణానికి సిద్ధమయ్యారు.

బ్రహ్మంగారు తల్లికి జ్ఞానబోధ చేయడంలో యథార్థ జ్ఞానాన్ని మనకందించాడు. మన పురాణాలు కూడా దోసిట్లో నీళ్ల వలె ఆయువు నానాటికి తరిగిపోతుందనీ, కర్పూరంవలె కట్టెదుటే కరిగిపోతుందని కనుక జ్ఞానమార్గాన్ని అన్వేషించి పరమాత్మ తత్వంలో విలీనం కావాలని తెలుపు తున్నాయి. బ్రహ్మంగారు గూడా తల్లికి తగిన సమయంలోనే జ్ఞానాన్ని ఉపదేశించి ఆమె జీవితాన్ని చరితార్థం చేశారు.

1.5 దివ్యక్షేత్ర దర్శనం

బాల్య దశలోనే బ్రహ్మంగారు తల్లి అనుమతితో అనేక దివ్య క్షేత్రాలను దర్శించినట్లు ఆయన జీవిత చరిత్రల వల్ల తెలుస్తున్నది. వివాహమైన తర్వాత కూడా స్వామివారు ధర్మపత్ని గోవిందమాంబతో కలసి తిరుపతి, రామేశ్వరం, జగన్నాథం, శ్రీశైలం, శ్రీరంగం, చిదంబరం, హంపి, మహానంది. ఆహోబిలం మొదలైన పుణ్యక్షేత్రాలను దర్శించాడు. తరువాత శిష్యజన పరివేష్టితుడై తెలుగునేల నాలుగు చెరగుల తిరిగి ధర్మప్రభోధం చేసినట్లు తెలుస్తుంది.

బ్రహ్మంగారి జీవితచరిత్రపై పరిశోధన చేసిన కన్నెకంటి రాజమల్లాచారిగారు కాలజ్ఞానం ఆధారంగానే బ్రహ్మంగారు తిరిగిన ప్రదేశాలను పట్టిక రూపంలో మనకంద జేశారు. ఆ పట్టికను ఇక్కడ పొందుపరుస్తున్నాను.

"అలజాపూరి, అవుకువనం, అహోబిలం, అరణి, అలంపూరు, అగరాము, అద్దంకి, అలహాబాదు, అనెగొంది, ఆదవేణి, ఆత్మకూరు, ఆర్కాటు, ఇంజేడు, ఇంజేటిపాడు, ఉదయగిరి, ఏలూరు, ఓరుగల్లు, ఓరెంపాడు, కనకగిరి, కంభం, కందుకూరు, కందవోలు, కందనూరు, కర్నూలు, కంచి, కాశి, కడమల్ల కాలువ, కల్యాణం, బనగానపల్లి, కటకం, కలకత్తా, కకుతిల్గానగరం, కర్లపాలెం, పొరుమామిళ్ళ, కాశ్మీరం, కుంభకోణం, కురుకొండ, కురుకుంద, కొండవీడు, కొలువుపాక, కోటకొండ, కోడుమూరు, కొత్తపేట, కోవెలకుంట, గండికోట, గజపురం, గయ, గుత్తి, గురిజాల, గూడూరు, గుట్టంకొండ, గోలకొండ, ఘనడించిననగం, చెంగల్వకోట, చంద్రగిరి, చండిచర్ల, చాగలమర్రి, చెన్నంపల్లె, చెంజి, చెంచుదుర్గం, చెలంచెర్ల, చెన్నూరు, చిత్రికటకం, జింకాపురం, దక్షిణ అమెరికా, ధేనువకొండ, తాడిపత్రి, తిరుపతి, త్రిపురాంతకం, నంది మండలం, నంద్యాల, నందిమండల క్షేత్రం, నందపల్లె, నెల్లూరు నెమలిగూడెం, పర్వతం, పల్నాటి సీమ, పాలుట్ల పాణెం, పానుగల్లు, పంచలింగాలకొండ, భళ్లాపురం, బండి ఆత్మకూరు, బంకాపురం, బంగారుపురం, బిజనూరు, బేతంచెర్ల, బెల్లంకొండ, బెజవాడ, భూసుర నగరం, మంగళగిరి, మధుర, మార్కాపురం, మహానంది, మైనూరు, మేలోరునగరం, మోతుకూరు, మున్నూరు, మూలమ్మ ఔకు, ముండ్లపాడు, ముత్తలూరు యమ్మనూరు, యాగంటి రామేశ్వరం, రంగాపురం, రాయదుర్గం, రాచవీడు, రేపల్లె, రాచూరు, లంజపోలూరు, వద్దిమడుగు, వారణాసి, విజయనగరం, వినుకొండ, విద్యానగరం, విరూపాక్షం, వెలయపురి, వేలూరు, వేల్పూరు, వీరనారాయణపురం, శిరువెళ్ల, శృంగేరి, శ్రీశైలం, శ్రీరంగం, శ్రీరంగపట్నం, సరింబాక, సూర్యనంది, సిద్దంపురం, సుండూరు, హరిహరపురం, హంపి" మొదలైన గ్రామాలు, పట్టణాలు, పుణ్యక్షేత్రాలను బ్రహ్మంగారు చూచినట్లు రాజమల్లాచారిగారు చెప్పారు.[14]

ఇవిగాక ఇంకను అనేక గ్రామాలను ఆయన సందర్శించినట్లు ఆయన జీవిత చరిత్రల వలన మనకు తెలియుచున్నది. రామల్లాచారిగారు ముఖ్యంగా "పుష్పగిరి"ని వదలడం మనకు ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. తన శిష్యులతో గలసి పుష్పగిరి అగ్రహారం బ్రహ్మంగారు ప్రవేశిస్తే అక్కడి బ్రాహ్మణులు వారిని అడ్డగించారు. కులమతాలనే పరుతో వారు బ్రహ్మంగారిని తూలనాడగా స్వామి వారు వారికి సంస్కార బోధను చేసినట్లు ఆయనకు సంబందించిన అన్ని గ్రంథాలలోను చోటుచేసుకొంది ఇంకను బ్రహ్మంగారు వివాహం చేసుకొన్న పెద్దకొమర్ల గ్రామాన్ని గాని, నవాబుకు కాలజ్ఞానం బోధించిన హైదరాబాదు నగరంగాని, స్వామి వీరభద్రుని విగ్రహ ప్రతిష్ట చేసిన అల్లాడుపల్లెగాని, స్వామి నవాబుకు కాలజ్ఞాన బోధించిన కడప పట్టణం గురించిగారి వారు తమ పరిశోధన వ్యాసంలో పొందుపరచలేదు.

పై గ్రామాలే గాక బ్రహ్మంగారు సంచరించిన ప్రదేశాలను ఈ క్రింద తెలియ జేస్తున్నాను.
ఓంకారం, ద్వారవతి, చీయాళి, చిదంబరం[15], దువ్వూరు, ప్రయాగ, సింహాచలం, కాళహస్తి, గుంతకల్లు, పండరి[16], గిద్దలూరు, రాజమండ్రి, వరంగల్లు[17], తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, దిగువమెట్ట, పొద్దుటూరు, జగన్నాథం[18], సిద్ధపటం. పై ప్రదేశాలలో కూడా స్వామి సంచరించినట్లు జవంగుల నాగభూషణ దాసుగారు వీరబ్రహ్మేంద్రస్వాములవారి సంపూర్ణ చరిత్రలో తెలిపారు.

(మిగతా వచ్చే సంచికలో...)

సందేహ నివృత్తి భాద్యత మఠాదీపతులదే!

డా॥ మల్లి వెంకట నరసింహరెడ్డిగారు లఘుగ్రంథముగా విడుదల చేసిన "శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి"లో బ్రహ్మంగారిపై పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం, హైద్రాబాద్‌వారు ప్రచురించటము జరిగినది మరియు దీనిని తిరుపతిలో జరిపిన ప్రపంచ తెలుగు మహాసభలలో ఆవిష్కరించడము చాలా అభ్యంతరకరమైన విషయము.

ఈ గ్రంథములో ఆవిష్కరించబడిన అభ్యంతరకరమైన విషయములపై వేలాది బ్రహ్మంగారి భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఏది నిజమో ఏది అబద్దమో తెలియక సందిగ్దావస్థలో ఉన్నారు. దీనిలోని వివాదాస్పద ఆంశాలపై బ్రహ్మంగారి మఠాధిపతులవారు చలనము లేకుండా నిమ్మకు నిరెత్తినట్లు ఉండడము సరియైనదిగాదు. గౌ॥ శ్రీ మఠాధిపతులవారు ఇకనైన స్పందించి ఏది నిజమో, ఏది అబద్ధమో సందేహనివృత్తి చేయగలరని కోరుచున్నాము. తమ భాద్యతను నిర్వర్తించవలసినదిగా మనవి.

విషయ పరిజ్ఞానములేని కొందరు టి.వి. చర్చాగోస్టులలో పాల్గొనడం వలన రచయిత అభిప్రాయమే సరైనదని భావిస్తే అందుకు భాద్యులు మఠాధిపతులవారే తప్ప వేరేవ్వరు కాదు. అందువలన దీనిని కట్టడి చేయవలసినదిగా కోరుచున్నాము. చర్చాగోస్టులలో పాల్గొనుటకు ఉద్దండులైన వారెందరో ఈ సమాజమున కలరు. వారిలో కొందరినిగాని లేదా కొంతమంది సమూహముగాని పంపాలి. ఇలాంటి వితండ వాదనలకు అడ్డుకట్ట వేయవలసినదిగా కోరుచున్నాము. ఇలాంటి సంఘటనలు పునరావృతము గాకుండ మఠాధిపతులు స్వయంగా పూనుకోవాలి. అందుకు తగిన యంత్రాంగాన్ని నిర్మించాలని కోరుచున్నాము.

– **సి.హెచ్. రాంరెడ్డి,** భక్తుడు, హైదరాబాద్

(గత సంచిక తరువాయి...)

స్వేచ్ఛగోరువాడే సిద్ధుడు

299 గాఢతమములైన మూఢవిశ్వాసాల
జలధిలోన మునుగు జనులకెల్ల
స్వేచ్ఛ గోరువాడె సిద్ధుండు బుద్ధుండు
కాళికాంబ! హంస! కాళికాంబ 9

గాఢతమము అనగా కటిక చీకటి అనగా అజ్ఞానముతో కూడుకొని యుండుట. మూఢవిశ్వాసములు అనగా జడపదార్థములు తాము కోరిన కోర్కెలు తీర్చునని తమ కష్టాలు తొలగించునని నమ్ముట, తండ్రి లేకనే సంతానము కలుగునని ప్రకృతికి విరుద్ధమైన విషయములను నమ్ముట, ప్రార్థన వలననే రోగములు, నయమగునని నమ్ముట శూన్యములో నుండి వస్తువులువచ్చునని నమ్ముట. ఇలాంటి వాటినే మూఢ విశ్వాసములు అంటారు. ఇలాంటి గ్రుడ్డి నమ్మకములు అనే సముద్రమునుండి వీరిని దరిజేర్చి యథార్థమైన జ్ఞానమును సత్యమైన మార్గమును చూపించి వారిని పరమేశ్వర ప్రాప్తికి తగిన మార్గమును చూపించు వారే యథార్థమైన సద్గురువులు. అలాంటి సద్గురువులను తెలుసుకొని వారిని ఆశ్రయించి జన్మసాఫల్యం చేసుకొనండి లేకుంటే మానవజన్మ వృథా అని వీరబ్రహ్మేంద్రస్వాముల వారు హితవు చెప్పినారు. కనుక ప్రతివారు యథార్థమును గ్రహించి అట్లు ఆచరించి ఆ పరమేశ్వర ప్రాప్తిని పొందుట ఉచితము.

గురుని మంత్రము

202 మాయబడిన జనులు మర్మంబు గనలేరు
మాయ దొలగిపోవ హాయి గలుగు
మాయ ద్రుంచ గురుని మంత్రమ్ము శక్తమ్ము
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 10

మాయ అనగా అజ్ఞానము. ఈ అజ్ఞానమువలన మానవుడు యథార్థమైన విషయమును గ్రహించలేడు. అందుకు నిదర్శనము జడపదార్థములైన రాళ్ళను దేవతలని భ్రమించి ఆ విగ్రములు తను కోరిన కోరికలు తీర్చునని ఆపదలు తొలగించునని నమ్మి పూజలని, అష్టోత్తరాలని శతోత్తరాలని, అభిషేకములని, చేయుచూ మానవ జన్మను నిరర్థకము చేసుకొనుచున్నారు. మానవుల ఉన్నతిని కోరి మహర్షులు చూపిన మార్గములను తెలుసుకొనకుండ ఇట్టి నిరర్థకమైన పనులే నమ్మి చెడిపోతున్నారు. మానవులు ఈ మాయను తోలగించుకొనుటకు గురు మంత్రమైన గాయత్రీ మంత్రమును అర్థసహితముగా గ్రహించి నిత్యము ధ్యానించితే ఆ మాయతొలగి పోయి యథార్థమైన జ్ఞానం ప్రాప్తిస్తుంది అని స్వాములవారు తెలియజేసియున్నారు.

గురువు - బరువు

128 గురువులనుచు ప్రజకు బరువుగా నుందురు
గుట్టు దెలియనట్టి గురువులెల్ల
గుట్టుమట్టు దెలియు గురువులే హరిహరుల్
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 11

గురువులబంటూ కొందరు ఆత్మజ్ఞానము అనగా జీవుడంటే ఏమిటి పరమేశ్వరుడు అంటే ఏమిటి ప్రకృతి అనగా యేమి అనే విషయాలు తెలియకుండగనే తెలిసినవారిలాగా డాంబికమైన వేషాలు వేసుకొని అంతా తమకు తెలిసినట్లుగా నటిస్తూ ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. ఇలాంటి వారే ప్రజలకు బరువుగా ఉన్నారు అంటాడు స్వామి. అలాకాక యథార్థమైన జ్ఞానము అనగా వేద విహితమైన జ్ఞానమును ప్రజలకు అందజేసి వారిని పరమేశ్వరప్రాప్తికి తగిన విధముగా తీర్చిదిద్దువారే సద్గురువులు. అలాంటి గురువులను తెలుసుకొని వారిద్వారా యథార్థమైన జ్ఞానమును గ్రహించి

జన్మసాఫల్యము చేసుకొనండి అని వీరబ్రహ్మేంద్ర స్వాములవారు తెలియజేసినారు.

ముల్లు కల్లలు

148 ముల్లుగుట్టు తావు మొదట గన్పింపదు
మెల్లమెల్ల వెదకి మీటవలయు
కల్లలట్లె దిగును కాయమ్ములోపల
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 12

కాలిలో ముల్లు గ్రుచ్చుకొంటుంది గుచ్చుకున్న వెంటనే ముల్లు లోపలకు వెళ్ళి చర్మంపైన కప్పుకొంటుంది. ఆముల్లు కన్పించదు. ఆ తరువాత దానిని మరొకముల్లుతో మెల్లమెల్లగా పైన కప్పబడిన ఆ చర్మమును తొలగించాలి అప్పుడు ఆముల్లు బయటకు వస్తుంది.

అలానే ఈప్రపంచములో మనుజుల మనస్సులలో అనేకమైన మూఢ విశ్వాసములు, యెన్నో అభూతకల్పనలు, బూటకపు కథలు, ప్రకృతికి విరుద్ధమైన విషయములు బాగా ప్రజల మనస్సులలో నాటుకొనియున్నవి. నాటుకొని ఉన్న నమ్మకములను అన్నిటిని. యథార్థమైన వేదజ్ఞానమును తెలుసుకొని అజ్ఞానము ద్వారా బాగా ఆలోచించి సత్యసత్యములను గ్రహించి సత్యమైన మార్గమును అనుసరించి అసత్యమైన మార్గములను వదలి ఈ మానవ జన్మను చరితార్థం చేసుకొనండి లేకుంటే మానవజన్మ వృథా అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు మనకు కనువిప్పు కలుగునట్లు ఉపమానములతో చెప్పియున్నారు.

చిత్తశుద్ధి లేని చేష్టలు

309 తెట్టగట్ట బూది, తిరుమణి, తిరుచూర్ణ
ములు మొగాన బూయ ముక్తిరాదు
చిత్తశుద్ధిలేని చేష్టలు దుష్టాలు
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 13

కొందరు ఎల్లప్పుడు ముఖాన విభూతి రేఖలు దిద్దుకుంటారు ఇంకా కొందరు తిరుమణి తిరుచూర్ణములు ఇంకా కొందరు గంధముతో బొట్టు అలంకరించు కుంటారు ఇంకా నానారకముల చిహ్నాలు ముఖమున అలంకరించుకుంటారు. ఇలాంటి చిహ్నాలు అలంకరించుకున్నందువల్ల అవరమాత్మతత్వం తెలియబడదు. ఆపరమాత్మతత్వం తెలియాలంటే ముందుగా తన మనస్సులో చంచలత్వం లేకుండా ఉండేటట్లు సాధన చేయాలి. తనలో ఉన్న అరిషడ్వర్గాలను జయించాలి. అందుకు యమనియమములనే అష్టాంగయోగమును తెలుసుకొని తాను ఆచరించాలి. అప్పుడు ఆ పరమేశ్వరతత్వం తెలియబడుతుంది అంతేగాని బాహ్య ఆడంబరాలవల్ల యేమీ తెలియదు ఆపరమాత్మతత్వం. ఈ విషయమును గ్రహించి ప్రతివారు అట్లే ఆచరించి మానవజన్మను చరితార్థం చేసుకొనండి అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు తెలియజేసినారు.

బైరాగి వేషాలు

466 ప్రకృతి యోచనముల, బైరాగివేషాల
పూజచేయ నేమి పుణ్యమబ్బు?
ప్రకృతి దీసివేయ ఫలమబ్బు ముబ్బుడి
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 14

మానవుడు ప్రాపంచిక విషయాలలో చిక్కుకొని అనవసరమైన ఆలోచనలు చేస్తూ నిరుపయోగమైన పూజలని తీర్థయాత్రలని దేవుడు యెక్కడో ఉన్నాడని ఆలోచనలు చేస్తూ తిరుగుతున్నంతకాలం తనలో ఉన్న ఆత్మ పరమాత్మలతత్వాన్ని తెలుసుకొనలేడు అది తెలియాలంటే ఈ ప్రాపంచిక విషయాలపై విరక్తుడై అనగా భార్యపిల్లలు ఆస్తులు సంపాదనలు ఇది అన్నీ శాశ్వతమైనవి కావు అనే జ్ఞానం కలగాలి. ఇవి శాశ్వతసుఖాన్ని ఇవ్వలేవు. ఈ శరీరమునేను కాదు ఇది కొన్ని రోజులకు గతించేదే అని గుర్తించి శాశ్వతసుఖమును పొందుటకు తగిన ఉపాయము ఆలోచన చేయాలి. అట్టి ఉపాయములు తెలిసిన యథార్థ జ్ఞానం కలిగిన గురువులవద్ద తెలుసుకొని తాను అట్లు ఆచరించినట్లైన ఆ ఆత్మపరమాత్మలతత్వం తెలుస్తుంది. అప్పుడు శాశ్వతమైన ఆనందమును పొందగలడు అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు తెలియజేసినారు. ఇది ప్రతివారు గ్రహించి బాహ్య ఆడంబరాలను వదలి యథార్థమైన విషయమును గ్రహించి అట్లు ఆచరించి మానవ జన్మను చరితార్థం చేసుకోండి. అని స్వాములవారు చెప్పినారు.

నేను మేను

310 బుజము గాల్చుకొన్న బుజముపై జందెపు
పోగువేసికొన్న ముక్తి రాదు
నేను మేనులోన నే నెఱింగిన ముక్తి
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 15

మానవులు కొందరు భుజములపై కొన్ని చిహ్నాలు అనగా శంఖు చక్రములు ఇంకా ఎన్నో రకాల చిహ్నములు కాల్చుకుంటారు భుజంపై జందెము పోగులు ధరించుతారు. అంతమాత్రంచేత ఆపరమేశ్వరతత్వం తెలియబడదు ముక్తిరాదు. ఇవి అన్నీ బాహ్యఆడంబరాలే. అయితే ఈ శరీరంలో ఉండి ఈ శరీరాన్ని ఆడిస్తూ ఉన్న ఆత్మతత్వంమేమిటి అన్న విషయం తన ఆలోచనకు రావాలి. అది తెలిసికొనుటకు యథార్థమైన జ్ఞానం కలిగిన గురువు వద్దజేరి తెలుసుకొని తాను అట్లు ఆచరించితే అప్పుడు తనతత్వం ఆపరమేశ్వరతత్వం తెలియబడుతుంది. అంతేగాని బాహ్యఆడంబరాల వల్ల యేమీ తెలియదు అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు తెలియజేసినారు.

గురునిదీక్ష

65 బుజముపైని ముద్ర బుద్ధిపై పడబోదు
బుద్ధి మార్చువాడె పూర్ణగురుడు
గురునిదీక్ష స్వర్గనరకాల దాటించు
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 16

కొందరు మానవులు భుజాలపై కొన్ని చిహ్నాలు ముద్రలు కాల్చుకుంటారు. అంతమాత్రం చేత ఆపరమేశ్వరతత్వం తెలియబడదు. ఇవి అన్నీ బాహ్య ఆడంబరాలే. ఆ భుజంపైన వేసిన ముద్రలు బుద్ధిపైపడవు అంటారు స్వామి. అట్లు పరమేశ్వరతత్వం తెలియాలంటే బుద్ధి నిర్మలం కావాలి అంటే యమనియములనే అష్టాంగయోగమును యథార్థజ్ఞానము కలిగిన గురువువద్ద తెలుసుకొని తాను అట్లు ఆచరించితే అప్పుడు ఆపరమాత్మతత్వం తెలుస్తుంది. అంతేగాని భుజాలు కాల్చుకున్నందువల్ల జంధ్యము పోగులు భుజముపై వేసుకొన్నందువల్ల ఈ బాహ్య ఆడంబరాల వల్ల ఆ పరమాత్మతత్వం తెలియబడదు అని గ్రహించి తగిన యథార్థమైన మార్గమును ఆచరించి మానవ జన్మను చరితార్థం చేసుకోండి అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు తెలియజేసినారు.

ఆశలు ఆత్మశుద్ధి

71 ఆశలున్నవారి కదియేది అంటదు
ఆశ లుడుగ గలుగు ఆత్మశుద్ధి
ఆత్మశుద్ధి గలుగ నందును పరమాత్మ
కాళికాంబ! హంస! కాళికాంబ!॥ 17

మానవులకు ప్రాపంచిక విషయాలపై ఆశలు అనగా భార్య పిల్లలు బంధువులు ఆస్తులు సంపాదన మొదలగు విషయములపై మమకారం ఉన్నంతకాలం పరమేశ్వరతత్వం తెలియబడదు. మరియెట్లా తెలియాలి అంటే ఆ ఆస్తులు భార్యాపిల్లలు బంధువులు ఇవేవీ శాశ్వితమైనవికావు ఇవి అన్నీ అశాశ్వతమైనవే అనే జ్ఞానం కలగాలి. అట్లు జ్ఞానం కలిగి ఈ విషయాలపై వ్యామోహంవదలాలి అంటే వీటియందు అత్యంత ప్రీతి కలిగియుండకుండుట. ఈ శరీరమునేను కాదు అనే జ్ఞానము కలగాలి. అప్పుడు పరమేశ్వరుని తెలుసుకొనుటకు తగిన ప్రయత్నం జేసి అందుకు తగిన సాధన చేసినట్లైన ఆపరమేశ్వర సాక్షాత్కారం కలుగుతుంది అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు తెలియజేసినారు.

ఆత్మలోని ఆశ

617 తనువు ముడుతపడిన తల తెల్లవారిన
చెవులు, కనులు, ముక్కు చేవచెడిన
ఆత్మలోని ఆశ హద్దుపద్దులు మీఱు
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 18

మానవులకు ముసలితనంవల్ల శరీరం శుష్కించి ముడతలు పడి తలవెండ్రుకలు తెల్లగనరిశి, కనులు కనుపించక, చెవులు వినిపించక, ముక్కువాసన గ్రహించే శక్తి నశించినా తమ మనసులోని ఆశలు మాత్రం వదలలేరు మానవులు. ఇది ఎంత చిత్రం అంటాడు స్వామి. మరి ఈ విషయమును తెలుసుకొని ప్రతి మానవుడు ఈ శరీరం దృఢముగా ఉన్నప్పుడే ఆ పరమేశ్వరతత్వాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నించి అందుకు తగిన ప్రయత్నం చేసి తగిన గురువుల వద్ద

జేరి, యథార్థమైన జ్ఞానమును పొంది అట్లు ఆచరించి ఆపరమేశ్వరునిలో ఉండే ఆ ఆనందమును పొందండి లేకుంటే మానవ జన్మ వృథా అవుతుంది. అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు తెలియజేసినారు.

బ్రహ్మనిష్ఠ

667 అల్పసుఖము నిచ్చి యత్యంత దుఃఖమ్ము
కలుగజేయు కామ్య కాంక్షలెల్ల
నిత్యసుఖము బ్రహ్మనిష్ఠ మాత్రము కూర్చు
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 19

ఈ ప్రపంచములో మానవులు అనుభవించే సుఖాలన్నీ అల్పసుఖాలు. ఈ సుఖాలు అనుభవించే కొలది అత్యంత దుఃఖాన్ని కలుగజేస్తాయి అనగా వృద్ధాప్యం వచ్చేవరకు అనుభవించినా తృప్తి ఉండదు సరికదా ఈ శరీరము శుష్కించి రోగగ్రస్తమవుతుంది. కాని అదే **బ్రహ్మనిష్ఠ** అనగా ఆ పరమేశ్వరుని తెలుసుకొనుటకు తగిన ప్రయత్నం చేసి అందుకు తగిన గరువువద్దచేరి యథార్థమైన జ్ఞానమును పొంది అట్లు ఆచరించితే అప్పుడు ఆపరమేశ్వరునిలో ఉండే శాశ్వతమైన ఆనందమును శాశ్వత సుఖమును మానవులు పొందగలరు అని వీరబ్రహ్మేంద్రస్వాములవారు తెలియజేసినారు.

మనుజ పశువు

31 ఎద్దు మొద్దులందు నేమి భేదము లేదు
బుద్ధిగలుగువాడె పురుషుండు
మనుజపశువుకంటె మహి పశువే మేలు
కాళికాంబ! హంస! కాళికాంబ! 20

ఒకయేడాది శిక్షణయిస్తే ఎద్దుకూడా యజమాని మాటను అర్థం చేసుకొని నడుచుకొంటుంది. మొద్దు మనుష్యులకు ఎన్ని రోజులు చెప్పినా అర్థం చేసికోరు. పశువులకు భాషరాదు కాని గురుతులు కేకలు అర్థమవుతాయి. అవి యజమాని మాటను మనస్సును కనిపెట్టినడుచుకుంటాయి. మొద్దు మనుషులకు వారి మంచి కోరి యెంత జెప్పినా యథార్థాన్ని గుర్తించలేరు అలాంటి వారికి యెవరు చెప్పగలరు. అలాంటి వారెకంటె జ్ఞానం లేని ఆ పశువువేలు అని అంటాడు వీరబ్రహ్మేంద్రస్వాములవారు.

జడుండు

15 సర్వలక్షణములు సాధింపగా జూచు
దివిని భువిని గలుప దివుర జూచు
తన్ను దాను దెలియ తలపెట్టడు జండుండు
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 21

మానవులు అనేక శాస్త్రాలు అనేక విద్యలు అనేక రకములైన సంపాదనలు ఇంకా విమానయానములు అణుబాంబులు మొదలైన ఎన్నో విద్యలు తెలుసుకొనుటకు ప్రయత్నించుతారు ప్రయత్నించి సాధించుతారు. కాని తనలో ఉండి ఈ శరీరాన్ని ఆడిస్తూ ఉన్న ఆ తత్వం ఏమిటి అనేది తెలుసుకొనుటకు ప్రయత్నం చేయరు మానవులు. ఇది గమనించవలసిన విషయం. ఎందుకనగా జీవుడు ఈ శరీరములో ఉన్నంతకాలం ఈ శరీరం సజీవముగా వ్యవహరించుతుంది. ఆ జీవుడు ఈ శరీరం వదలి వెళ్ళగానె ఈ శరీరం ఎందుకు పనికిరాని శవమైపోతుంది గదా మరి ఈ విషయం ఆలోచించి ఆ జీవతత్వ మేమిటో మానవుడు తగిన విధముగా తెలుసుకొనుటకు ప్రయత్నించాలి లేకుంటే మానవుడు అనిపించుకొడు మూర్ఖుడనిపించుకుంటాడు అని వీరబ్రహ్మేంద్ర స్వామివారు తెలియజేసినారు.

నరుడు నక్కలపాలు

183 దార బంది – కన్నతనయుళ్ళు సంకెళ్ళు
బంధువర్గమెల్ల ప్రహరిగోడ
చిక్కి స్రుక్కి నరుడు నక్కలపాలౌను
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 22

మానవుడు తన్నుతాను తెలుసుకోవాలి అంటె ముందుగా తెలుసుకొనవలసిన విషయములు భార్య అనే బంధిఖాన సంతానమనె సంకెళ్ళు బంధువర్గమంతా ప్రహరిగోడ లాంటివి అనే విషయాలు తెలుసుకొన వలయును. తరువాత కొంతకాలానికైనా ఈ బంధనములను విడిపించుకొని ఆపరమాత్మతత్వం తెలుసుకొనుటకు ప్రయత్నించాలి అంతేగాని జీవితాంతం ఈ సంసార బంధంలోనే చిక్కుకొని ఉంటే చివరకు నక్కలపాలు కావలసిందే అని అంటాడు స్వాములవారు. కనుక ప్రతివారు కొంత కాలానికైనా తనలో ఉన్న ఆత్మ

పరమాత్మతత్వమును తెలుసుకొనుటకు తగిన ప్రయత్నం జేసి తెలుసుకోవాలి లేకుంటే మానవ జన్మవృథా అంటాడు వీరబ్రహ్మేంద్రస్వాములవారు.

ముక్తికి సాధనములు

649 ఉపనిషత్తులందు నుపదేశికులయందు
శ్రుతులయందు శ్రద్ధ చూపవలయు
శ్రద్ధ లేక ముక్తి సాధింప శక్యమా?
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 23

మానవులు ఆపరమేశ్వరతత్వం తెలుసుకోవాలంటే ముందుగా ఉపనిషత్తులను చదవాలి ఉపదేశికులు అనగా ఆత్మజ్ఞానం కలిగిన మహర్షుల యొక్క ఉపదేశములు వినాలి. శ్రుతులు అనగా వేదములు చదువాలి వేదములు చదివినవారిద్వారా వినాలి విన్న తరువాత వినినమాదిరిగా తాను ఆచరించాలి అప్పుడు మాత్రమే ఆపరమేశ్వరతత్వం తెలుస్తుంది అంతేగాని బాహ్య ఆడంబరాలవల్ల అనగా జడపదార్థములను దేవుళ్ళు అని పూజించినందువల్ల యేమీ తెలియకపోగా ఈ మానవ జన్మవృథా చేసుకున్నవాళ్ళు అవుతారు. కనుక బాగా ఆలోచించి సత్యమైన వేద మార్గమును అనుసరించి జన్మసాఫల్యం చేసుకొనండి అని వీరబ్రహ్మేంద్ర స్వాములవారు తెలియజేసినారు.

మనసు - ఆత్మ

106 మనసు బిగియబట్టి మును దశేంద్రియముల
ఎగుడుదిగుడు పోవనీక గట్ట
అగరుగంధమట్టు లాత్మలో గురు డుండు
కాళికాంబ! హంస! కాళికాంబ! ॥ 24

మనస్సు అతి చంచలమైంది. అతి వేగవంతమైంది. ఇది ఎప్పుడూ నేత్రము (కన్ను), శ్రోత్రము (చెవి), త్వక్ (చర్మము) జిహ్వ (నాలుక) ఘ్రాణము (వాసనలు చూచేముక్కు) అనే జ్ఞానేంద్రియాల ద్వారాను. వాక్ (మాటలు) పాణి (చేయి) పాద (కాళ్ళు) పాయువు (మలవిసర్జకావయవము) ఉపస్థ (జననేంద్రియము) లను కర్మేంద్రియముల ద్వారాను బహిర్గతమై బాహ్యప్రపంచంలో సంబంధం పెట్టుకోవాలని చూస్తుంది. అంతర్గతంగా ఉండే ఆపరమేశ్వర తత్వాన్ని గ్రహించాలనే స్థితిలో అది ఉండదు. అది కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే అరిషడ్వర్గాలతో సంబంధం పెట్టకోజూస్తుంది. అందుకనే మనిషికి సుఖ శాంతులుండవు. అట్లు ఎగుడు దిగుడుగా పోయే మనస్సును నిగ్రహించి అంతర్ముఖమొనర్చి పరమేశ్వర ధ్యానమునందు మనస్సు లగ్నమయేట్లు సాధకుడు మొదట ప్రయత్నించవలసి ఉంటుంది. అతివేగంగా చలించే మనస్సును నిగ్రహించడానికి ప్రాణాయామాది యోగ ప్రక్రియల ద్వారా నిత్యము సాధన చేస్తుండాలి. ఇలా నిత్యము అభ్యాసము ద్వారా, వైరాగ్య భావంతో సాధకుడు తీవ్రసాధనలు చేసినపుడు మనోచాంచల్యములు (చిత్తవృత్తులు) క్రమక్రమంగా అణిగి ఆత్మసాక్షాత్కారానికి సాధకుడు యోగ్యుడౌతాడు. అందులకనే ఉపనిషత్కారుడు ఈ శ్లోకమును చెప్పాడు.

పరాంచి ఖాని వ్యతృణత్ స్వయంభూః
తస్మాత్ పరాఙ్ పశ్యతి నాంతరాత్మన్
కచ్చిధీరః ప్రత్యగాత్మానమైక్ష దావృత్త
చక్షు రమృతత్వ మిచ్ఛన్ ॥ కఠ. 2-4-1

పరమేశ్వరుడు చక్షురాది ఇంద్రియములను రూపాది బాహ్య విషయములను ఎరుగుటకు సమర్థములగునట్లు నిర్మించియున్నాడు. అందువలన మానవుడు వాని మూలమున బాహ్య విషయమున ఉండే ప్రాకృతిక రూపాదులను ఎల్లప్పుడు గ్రహించు స్వభావము కలవాడై ఉన్నాడు. అతడు తన అంతఃకరణమును అంతటను వ్యాపించియుండు పరమాత్మను చూడడు కాని, ఒకానొక ధీరుడు - ధ్యానశీలుడైన వ్యక్తి మాత్రమే ఇంద్రియములను బాహ్యే విషయములనుండి మరలించి చిత్తమును పరమాత్మయందు లగ్నము చేయును అపుడతనికి పరమాత్మసాక్షాత్కారము కలుగును కనుకనే స్వామి ఇంద్రియములను సాధకుడు మొదట అరికట్టి మనస్సును నిగ్రహించి వానిని అంతర్ముఖము చేసినపుడు పరమేశ్వర సాక్షాత్కారము కలుగుతుంది అని చెప్పినారు. అపుడతనికి సుగంధమువలె సుఖశాంతులు కలుగుతాయని స్వామి అనియున్నారు.

(మిగతాది వచ్చేసంచికలో)

లఘు గ్రంథంపై బహిరంగ లేఖ

తభ ద్రవ్యం జగద్గురు తోభ్యమేవ సమర్పయేః

శ్రీయుత వైస్ చాన్సలర్
పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గారికి,

గౌరవనీయులైన ప్రధాన్యమూర్తులకు నమస్కారములు సమర్పిస్తు

విషయము : శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రము తేది. 27-12-2012 నుండి 29-12-2012 వరకు జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి లఘుగ్రంథ ఆవిష్కరణపై ఆక్షేపణ తెలియపరుస్తు మరియు శ్రీ మట్టి వెంకట నర్సింహా రెడ్డిగారి అసమగ్ర పరిశోధన గ్రంథాన్ని రద్దు పర్చుటకు డిమాండ్ చేస్తు మెమోరాండమ్ సమర్పించుట గురించి.

సూచన : శ్రీ మట్టి వెంకట నర్సింహారెడ్డి రచయిత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి లఘుగ్రంథం తెలుగు మహాసభల యందు ఆవిష్కరించుట.

పై విషయ సూచనలను అనుసరించి, తమరికి మనవి చేయునది ఏమనగా శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రపై రచన చేసిన శ్రీ మట్టి వెంకట నర్సింహారెడ్డిని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మహబూబ్‌నగర్ తీవ్రంగ ఖండిస్తున్నాము. ఆధ్యాత్మికము ఒక భ్రమగల ఆదర్శము కాదు. అది నిత్య జీవితములో మానవుడు ఆచరించవలసిన దివ్య సాధన ప్రక్రియ. **విషయము ఏమనగా మానవుని మనస్సు ఐదు పొరలతో కప్పబడియున్న విజ్ఞానము.**

"పంచకోశాత్మిక జైని సత్తా కదలి పుష్పవత్"

అనగా మానవ మనస్సు అరటి పువ్వు రేకల పొరలో పుప్పడి దాగి ఉన్నట్లు ఒక్కొక్క పొర విప్పుకొని పూర్తి పుష్పముగా వికసితమైన తర్వాతనే అరటి మొగ్గ తొడుగు ప్రారంభమగును. పువ్వులోని ప్రతి పొర యందు పుప్పడి దాగి ఉన్నట్లు మనిషి మనస్సు యందు 5 పొరలలో తత్సంబంధిత జ్ఞానము దాగి ఉన్నది.

అన్నమయకోశము (ఎ)

ఈ కోశము యొక్క పరిజ్ఞానము శరీరము, శరీరానికి సంబంధించిన సంబంధ బాంధవ్యాలు మరియు కుటుంబ వ్యవహారాలు, తన పరిధి యందు పరివ్యాప్తమైన ప్రాపంచిక విషయ సంబంధాలు గురించి మాత్రమే ఆలోచింపజేయగలదు.

1) మూలాధార చక్రం - కామమయ కోశము

అన్నమయ కోశము కామమయ కోశమునకు అనుబంధ కోశము మాత్రమే కాని ఆ కోశము పూర్తి స్వతంత్రపరమైన కోశము కాదు. కామమయ కోశము శారీరక మరియు మానసిక కోరికలు, వాంచలు తీర్చుకొనుటయందే అధిక ఆసక్తి చూపగలదు.

కోశము యొక్క గుణ స్వభావం : ఆవిశ్రాంతమైన ఆలోచనలు మరియు మానసిక జడత్వము

హృదయ స్పందన గ్రాఫ్ : Beta Waves

నాడి మండలము యొక్క స్వభావము : 13 Cycles ఆ పైన

కోశము యొక్క వ్యవహార స్వభావము : సుఖ భోగాలు మరియు దుఃఖము

The Layer of desires only

2) స్వాధిస్థాన చక్రం – మనోమయ కోశము

ఈ కోశము యొక్క పరిధి అత్యంత చురుకైన మనస్తత్వము కలదిగా ఉండును. ఇది మనిషిని విద్యా రంగంలో, కవులు మరియు కళారంగంలో అపార జ్ఞాన సంపదను కలిగించి, బాహ్య ప్రపంచంలో ఉన్నతునిగా చేయగలదు. ఇట్టి జ్ఞానము పొందిన వారు దేశము నందలి మరియు ప్రపంచమునందలి సామాజిక ఆర్థిక రాజకీయములను నడుపుచు వీరు విశ్వమునందలి ఉన్న శాస్త్ర సాంకేతిక ప్రక్రియలు మాత్రమే ఆలోచింపగలరు. ఇట్టి జ్ఞానము పొందిన వారు న్యూట్రన్స్, ప్రొటాన్స్, ఎలక్ట్రాన్స్ విషయముల గురించి మాత్రమే తమ పరిశోధన చేయగలరు. కాని ఆధ్యాత్మిక విషయాలను ఏ మాత్రము అంచన వేయలేరు. అందుకు వారి సామర్థ్యము సరిపోదు. ఇప్పుడు మనకు కనపడుచున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానులమని చెప్పుకొని మనుషులు పై రెండు కోశాలకు సంబంధించిన వారు మాత్రమే, శారీరక మానసిక సంబంధాలు కలిగి ఉంటారు. ఇలాంటి మనస్తత్వం గలవారు ప్రాపంచిక విషయ వాసనలపై అధిక ప్రాధాన్యత ఇస్తు డబ్బు మరియు పదార్థ సేకరణయందు అధిక శ్రద్ధ చూపగలరు. మరియు శృంగార యిత్యాతి విషయాలయందు అధిక ఆసక్తి చూపిస్తు ఇదే ధర్మము అని జీవితము గడుపుతూ జనన మరణాల చక్రబంధంలో నలిగి పోతున్నారు మరియు వీరి యొక్క అధ్యాయనము పూర్తిగా ప్రపంచం యొక్క బాహ్య జ్ఞానములకు లోబడి వీరి బుద్ధి వ్యవహరించగలదని తమరికి మనవి చేయుచున్నాము.

కోశము యొక్క గుణ స్వభావం : మానసిక శాంతి జాగృతమైన చైతన్యం.

హృదయ స్పందన గ్రాఫ్ : Alpha Waves

నాడి మండలము యొక్క స్వభావము : 8 Cycles ఆ పైన

కోశము యొక్క వ్యవహార స్వభావము : ఉన్నత దశ మరియు ప్రపంచ స్థాయి

The Layer of Reflection and Recollection.

3) మణిపూర చక్రం – అతిమానస కోశము

ఈ కోశము యొక్క మనిషి పరిధి అంతర్ముఖ జ్ఞానమునకు సంబంధించినది, అనిగా ఆత్మకను ఆనంతము వైపు ప్రయాణింప చేయడమే దాని లక్ష్యము కాగలదు. మనసు ఆత్మలో ప్రవేశించినప్పుడు మనస్సుకు శాంతి చేకూర్చి భగవత్ ధ్యానములో మనస్సు గాఢంగా లగ్నము చేయగలదు. అప్పుడు మనస్సు ప్రాపంచిక విషయముల వైపు ఎక్కువ ఆసక్తి కనపర్చదు. ఈ కోశము యొక్క పరిధి మనస్సు అత్యంత విస్తారముచెంది నిర్గుణ బ్రహ్మలో ప్రవేశించును. నిర్గుణ బ్రహ్మలో ప్రవేశించిన మనస్సు సాధకున్ని అత్యంత ప్రగాఢ సాధనలో బ్రహ్మైక్య భావముతో మనస్సు లగ్నము చెంది నిశ్చలముగా నుండుటకు దోహదపడగలదు.

కోశము యొక్క గుణ స్వభావం : భక్తి యందు గాఢ ముద్రలో ధ్యానం

హృదయ స్పందన గ్రాఫ్ : Teta Waves

నాడీ మండలము యొక్క స్వభావము : 4 Cycles ఆ పైన

కోశము యొక్క వ్యవహార స్వభావము : భక్తి

The Layer of Intuition

4) అనాహథ చక్రం – విజ్ఞానమయ కోశము

దీని పరిధి అతి మానసకోశము కన్నా మనస్సు విస్తారము చెంది ఇక్కడ సాధకుని మనస్సు చైతన్యము నొంది బ్రహ్మవైపు ప్రయాణము తీవ్రతరమగును.

కోశము యొక్క గుణ స్వభావం : అతి ప్రగాఢ ముద్రలో ధ్యానం
హృదయ స్పందన గ్రాఫ్ : Delta Waves
నాడీ మండలము యొక్క స్వభావము : 1 Cycle మాత్రమే
కోశము యొక్క వ్యవహార స్వభావము : వైరాగ్యం

The Layer of Discrimination and Non Attachment

5) విశుద్ధ చక్రం – హిరణ్యమయ కోశము

హిరణ్యమయ కోశములోకి ఆత్మ ప్రవేశించినప్పుడు మనస్సు ఆత్మానందము పొంది గురుదేవుని అనుగ్రహము వలన బ్రహ్మైక్యములో అనగా భూమచైతన్యము వైపు ప్రమాణము సాగుతూ శరీరము మనస్సు యొక్క భావ, లయ ఏకమై పరిపూర్ణత్వముతో బ్రహ్మధ్యానములో మనిషి నిమగ్నమై ఉండగలడు.

ఈ కోశము ఆవల అనగా పైన సహస్రార చక్రము కలదు. ఈ చక్రము నందే పరమాత్ముని నివాస స్థానము ఈ చక్రము వైపు జీవాత్మ ప్రయాణము నొంది శరీర మనస్సు యొక్క భావలయాత్మకము చెంది భూమచైతన్యములో నిమగ్నము కాగలదు. అక్కడ లయాత్మకము చెందిన ప్రాణికి త్రికాల జ్ఞానం గోచరమగును కావున శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామివారు ఆస్థితికి చెందిన మహనీయులు కాబట్టి వారు కాలజ్ఞానాన్నే చెప్పగలిగారు.

కోశము యొక్క గుణ స్వభావం : భూమ చైతన్యములో విలీనం
హృదయ స్పందన గ్రాఫ్ : సరళలేఖ మరియు Cosmic Mind
నాడి మండలము యొక్క స్వభావము : Nil
కోశము యొక్క వ్యవహార స్వభావము : సమాధి

The Layer of Earning for the Infinite

మరొక్క పర్యాయము పై విషయము గురించి తెలియపరుచుచూ వైస్ ఛాన్సలర్ తెలుగు విశ్వవిద్యాలయము హైదరాబాదు గారికి, మనవి చేయునది ఏమనగా ! శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారు ఆనాడు కుల మతాలు రాజ్యం ఏలుతున్న సమయంలో అనాటి దురాచారాలను వీరోచితంగా పోరాటం చేసిన యోగి పుంగవులని మనవి చేయుచున్నాము. మరి నాటి దురాచారములను రూపుమాపిన సంఘ సంస్కర్తపై విపరీతమైన వాఖ్యలు చేయడం సమంజసం కాదు. మరియు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారు ధర్మాన్ని తేటతెల్లంగా సునిశితంగా ప్రజలకు విశదీకరించిన మహనీయులు.

ధర్మం అనగా నేమి?

మానవుని జీవన ధర్మం పదార్థం నుండి జనించునదే. కావున మానవుడు అనంతమైన కోరికలను డబ్బు (అర్థం) మరియు పదార్థ సేకరణ వలనే కలుగునని భావించి, మనిషి తన మధుర భావాన్ని నెరవేర్చాలన్న తృష్ణతో డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంతో ఎన్నో అక్రమాలకు లోనై డబ్బు సంపాదించి చివరకు భ్రష్టుడౌవుతున్నాడు మరియు డబ్బును, పదార్థమును సేకరించుట వలన తనకున్న ఆనంత మానసిక శక్తిని కోల్పోతున్నాడు. తత్ఫలితంగా మానవుడు

సుఖః, దుఖః చక్ర బంధములో నలిగి పోవుచున్నాడు. మనిషి తన అనంత తృష్ణ తీరక నిరాశ నిస్పృహలకు లోనవుతున్నాడు.

మానవులు తమ ఆనంత తృష్ణ తీరాలంటే తమ మానసిక భావాధారను ఆత్మవైపు మల్లించి, ఆత్మ పరమాత్మవైపు పయనించడమే మానవ జీవన ధర్మం మరియు ఈ ధర్మ మార్గంలో పయనించువారు సకల ప్రాణులకు సేవ చేయడమే మాధవుని సేవయని మరువరాదు. ఈ ధర్మాన్ని నిర్వర్తించు క్రమములో ప్రజాసేవలో ఉన్న ప్రభువులు గాని, నవాబులు గాని, ప్రభుత్వాలు గాని మరియు ప్రజా సేవకులు గాని ప్రపంచం నందలి సమగ్ర మానవాళికి నాస్వార్థ సేవలందించాలి. ఈ సత్యము ఎవ్వరూ మరువరాదు. ఈ జగత్తుకు నిస్వార్థసేవ చేయడంలో సఫలీకృతం అవుతూనే భగవంతుని కృపకు పాత్రులౌతారని నాటి నవాబులకు, రాజులకు ప్రభోధించిన మహనీయులు శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి వారు యని తమరికి మనవి చేయుచున్నాము. మరియు **శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిగారి కన్నా కొంత ముందు తరం వారైన శ్రీ వేమన గారిని, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారితో పొల్చడము సరియైన విషయము కాదు. శ్రీ వేమన గారు శృంగారం నందు విరక్తి, చెంది మతి స్థిమితం కోల్పొయి తిరుగుతున్న కాలములో ఆయనకు ఆనాడు తటస్తపడిన పూజ్యశ్రీ గురువుగార్లచేత జ్ఞానోపదేశం పొంది వేదాంతిగా మారినాడు. కాని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారు పుట్టుకతోనే జ్ఞానయోగి, కర్మయొగి మరియు రాజయోగి ధర్మగురువులుగా ఆనాడే గుర్తు పొందిన మహనీయులు, కాని ఇతరుల ప్రభోధాలను అనుసరించే ఆగత్యము శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారికి పట్టలేదు.** వీరి మధ్యనున్న సామ్యతను ఎత్తిచూపడంవల్ల కులాల కుమ్ములాటలు మరియు భారతీయ సంస్కృతికి హిందూ మతసామరస్యానికి నేడు భంగం కలిగించే శ్రీ మఱ్ఱి వెంకట నర్సింహారెడ్డిగారి రచనలు వున్నవి.

"ప్రకరోతియి ప్రకృతి"

ప్రకృతి మార్పులతో కూడుకొని ఉన్నదని తెలియపరుస్తున్నాము. అనగా దీని యొక్క అర్థము ప్రకృతిలో నేడు కనిపించేది రేపు కనిపించదు. మరల రేపు కనిపించేది మరునాడు కనబడదు ప్రకృతి యందు. కావున కొన్ని వందల సంవత్సరాల కాలమును రుజువులతో నిరూపణ చేయాలన్న మీమాంసకు సంబంధించిన వీరి పరిశోధన సరియైనది కాదని తెలియపరుస్తున్నాము.

కావున దయచేసి యిట్టి రచనల వల్ల ప్రజా బావుల్యములో వున్న మహనీయున్ని అవమానపరచడము వలన భక్తుల మనోభావాలను దెబ్బతీయడము మరియు సమాజమును అయోమయస్థితిలో నెట్టివేయడము సరియైన విషయము కాదు. ఒక ఆధ్యాత్మిక గురువు మనిషి యొక్క సమస్త కోశములను స్పందన కలిగించే సామర్థ్యమున్నప్పుడే గురువు కాగలడు. అంతటి భూమచైతన్యములో నిండియున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారిని ఒక సామాన్య రచయిత సహస్రాది చక్రములకు దిగువన వున్న చివరి రెండు కోశములకు లోబడి ఉన్న ఒక రచయిత మేధస్సు సహస్రాది చక్రము నందు సమాధి నిష్టలో త్రికాలజ్ఞానములను కలిగిన మరియు భూమ చైతన్యముతో నిండి యున్న పూజ్య గురువును తులనాడడం సమంజసం కాదు. భౌతిక శాస్త్రజ్ఞులు మానవ మనుగడకు పదార్థమే మూలమని గతములో చెప్పియుండిరి. కాని నేడు వారు పదార్థం కన్నా అనుహ్యమైన అదృశ్యశక్తి ఎదో ఈ విశ్వమును నడుపుతున్నదన్న భావనకు రాగలిగారు శాస్త్రజ్ఞులు. ఇలాంటి సైద్ధాంతిక యోగశాస్త్ర విషయములను ఆనాడే చెప్పగలిగారు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామిగారు. అదే యోగశాస్త్ర ఆధ్యాత్మికం (Spirituality). ఇట్టి ఆధ్యాత్మిక విషయములతో తెలుగు నేలను పునిత పరిమళ భరితం చేసిన మహనీయునికి వ్యతిరేకంగా రచన చేసిన వ్యక్తికి తెలుగు వైతాళికుల ఆత్మగౌరవం కాపాడవలసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు పి.హెచ్.డి డిగ్రీ ఇవ్వడం శోచనీయం, అర్థరహితం, తెలుగు భాష సంస్కృతిని కాపాడవలసిన తెలుగు విశ్వవిద్యాలయం వారు తెలుగు సంస్కృతికి చీడ తెగుళ్ళు సోకిన చందంగా వున్న రచయితపై చర్యగైకొని డాక్టరేట్ డిగ్రీని రద్దు చేయవలసిందింగా కోరనైనది.

కె. రామచంద్రయ్య, అధ్యక్షులు
శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం,
మహబూబ్‌నగర్.

పాగరు బోతులంత భవిష్యమంతయు బూటకమని పల్కుచుండేరుమా

(గోవింద వాక్యాలు 8వ)

కాలజ్ఞానాన్ని హేళన చేసిన వారిని కనకదుర్గాదేవి ఖండించి వేస్తుంది

- వినాశకాలే విపరీతబుద్ధి

చదివితే వున్నమతి పోయినట్లు ఈ మధ్యకాలంలో హిందువులపైన హిందుదేవుళ్ళపైన హిందుమతంపైన హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా సినిమాలు, సీరియళ్ళు పుస్తకాలు రావడము వీటిపై వివాదాలు చెలరేగటము తరచుగా జరుగుచున్నాయి. ప్రపంచంలోని అన్ని మతాలకు మార్గదర్శకమైన హిందుమతంపై హిందుదేవుళ్ళపై హిందువులే విమర్శించడము ఫ్యాషన్‌గా మారింది. అదే కోవలో డా॥ మఱ్ఱి వెంకట నరసింహారెడ్డి అనే వ్యక్తి "శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి" అనే లఘుగ్రంథాన్ని వ్రాశాడు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఇటీవల రాష్ట్ర సాంస్కృతిక మండలి, తెలుగు విశ్వద్యాలయంవారు 50 గ్రంథాలు ఆయారంగాలలో ప్రఖ్యాతి గాంచిన వారిచే వ్రాయించి ప్రచురించారు. అందులో "శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి" అనే గ్రంథాన్ని కూడా తిరుపతిలో డిశంబర్ 27-29, 2012న ఏర్పాటుచేసిన మహాసభలలో ఆవిష్కరించడము జరిగింది.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కర్నూల్ జిల్లా బనగానపల్లె గ్రామంలోని గరిమరెడ్డి అచ్చమ్మ ఇంటియందున్న గోవులను గాయుచు కాలజ్ఞానము వ్రాశాడు. మొట్టమొదట గరిమరెడ్డి అచ్చమ్మకు భవిష్యత్ కాలజ్ఞానము భోదించి మంత్రోపదేశం చేశాడు అచ్చమ్మ కుమారుడు పుట్టిగుడ్డివాడైన బ్రహ్మానందరెడ్డికి కంటిచూపు నిచ్చాడు. స్వామివారు వ్రాసిన కాలజ్ఞాన తాళపత్ర గ్రంథాలను అచ్చమ్మ ఇంటియందు పాతరలోవేసి చింతచెట్టు నాటారు. పెదకోమెర్ల గ్రామంలో చనిపోయిన వెంకటరెడ్డిని బ్రతికించాడు. కందిమల్లాయపల్లెలో పోలేరమ్మచే గ్రామపెద్ద కందిమల్లారెడ్డి పొగచుట్టకు నిప్పును తెప్పించాడు. ఇలా స్వామివారు రెడ్లకు అనేక మహిమలను చూపించి ఉన్నత స్థితిలో ఉండాలని ఆశీర్వదిస్తే. ఈ వెంకట నరసింహారెడ్డి పాలుత్రాగి తల్లి రొమ్ముగుద్దినట్లు, అవతార పురుషుడైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిపైన ఆయన వ్రాసిన కాలజ్ఞానముపైన విషాన్ని కక్కాడు. కాలజ్ఞానాన్ని హేళన చేయడమే కాకుండా తాళపత్ర గ్రంథాలను తగలేయాలని బనగానపల్లెలో గరిమరెడ్డి అచ్చమ్మ ఇంటినందున్న పాతరలోని కాలజ్ఞానాలను వెలికి తీయాలని కాలజ్ఞానంపైన అనేక విమర్శలుచేస్తూ పొగరుబోతుతనంతో కాలజ్ఞానాన్ని హేళన చేయడం జరిగింది. కాలజ్ఞానాన్ని హేళన చేయడమంటే కనకదుర్గాదేవి అమ్మవారి ఆగ్రహానికి గురై, కనుమరుగు కాకతప్పదు. ఇది కాలజ్ఞానం ప్రకారము జరిగి తీరవలసియుంది.

- అల్లూరి రాజశేఖర రెడ్డి, హైదరాబాద్

సెల్ : 99488 23532, 99596 29960

గూబగుండం వీరాచార్యులు

అర్చక మరియు పురోహితులు

శ్రీ గాయత్రీ విశ్వకర్మ దేవస్థానము

విశ్వనగర్ కాలనీ, నంద్యాల - 518 502.



వివాహాది సకల శుభకార్యములకు సంప్రదించగలరు

వైభవంగా శ్రీ యేరువ పెద్దయ్యస్వామి తిరునాళ్ళు

కలసపాడు మండలంలోని పాత రామాపురంలో సగిలేరు ఒడ్డున ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కుమారుడు పోతులూరయ్య స్వామి ప్రియశిష్యుడు శ్రీ యేరువ పెద్దయ్యస్వామి తిరునాళ్ళు తేది 23-02-2013 శనివారం రాత్రి వైభవంగా జరిగింది. కడపజిల్లా నుండేకాక కర్నూలు, నెల్లూరు, అనంతపురం ప్రకాశం జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి పెద్దయ్య స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. పెద్దయ్యస్వామి వారసుడు యేరువ చిన్న పెద్దయ్య భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. దాతల సహాయంతో అన్నప్రసాద వితరణ చేశారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభమై యేరవ పెద్దయ్యస్వామికి మహాణ్యాస పూర్వక రుద్రాభిషేకం, హోమాలు తదితర పూజలు నిర్వహించబడ్డాయి. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాన్ని కలిగించని విధంగా బందోబస్తును నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతికకార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. పుల్లారెడ్డిపల్లె గుడిమె సుదర్శన్, పండరి, చెక్కభజనలు, తంబళ్లపల్లె భజన బృందం హరినామ సంకీర్తనలు, పాటలు అలరించాయి.

'మర్రి' రాసిన పుస్తకాన్ని నిషేధించండి

డాక్టర్ మల్లి వెంకట నరసింహారెడ్డి అవాస్తవాలతో, చరిత్రను వక్రీకరిస్తూ, ఇతర మతాలను నిందిస్తూ రాసిన "పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి" అనే లఘు గ్రంథాన్ని వెంటనే నిషేధించాలని. ఆ రచయిత డాక్టరేట్‌ను ఓయూ వెనక్కుతీసుకోవాలని వీరశైవ ధర్మప్రచార సంఘం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేసారు. హైదర్‌గూడలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు డాక్టర్. ఎం. మహంతయ్య స్వామి, రుద్రమదేవి, శోభా, జగదేవ్ దాక్షాయణి, బుచ్చివీరయ్య నాగయ్య పరమేశ్వరయ్య తదితరులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘములు సైతం ఈ రచనను వ్యరేకించామని గుర్తుచేసారు. వీరశైవంలోని మహిళలగూర్చి రచయిత వెంకట నరసింహారెడ్డి నిందాపూర్వక వ్యాఖ్యలు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసారు. పుస్తకంలోని పేజి నెం 52లో వీరశైవం గూర్చి రాసిందంతా నిందాపూర్వకంగా ముఖ్యంగా వీరశైవ మహిళలను కించపరిచేవిధంగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేసారు పుస్తకంలో ఆ పేజీలను తొలగించడమేగాక పుస్తకాన్ని పూర్తిగా నిషేధించి, ఆ రచయితపై చర్యతీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

శ్రీ కాలజ్ఞాని
ఆధ్యాత్మిక, సామాజిక, చైతన్య మాస పత్రిక

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా మరియు మండలం వారీగా
ఏజెంట్లు / విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా

ఆచారి పబ్లికేషన్స్

ఇ.నెం. 15-29-602, ఇ.డబ్ల్యు.ఎస్. క్వాటర్స్,
రోడ్ నెం.2, కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి,
హైదరాబాద్ - 500 072.

+91 9494020070
9494020080
9494020090

మేషరాశి : శుభకార్యములలో పాల్గొందురు, ఇష్టదేవతా దర్శనము చేయుదురు, పెద్దవారితో పరిచయములు పెరిగి తద్వారా ఆదాయము పెరుగును కుటుంబ సభ్యులవారితో అకారణ వైనము కలుగును. ఆకస్మిక అతిధ్యము ఇవ్వవలసి వచ్చును. స్త్రీ సౌఖ్యము కలుగును.

వృషభరాశి : పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు, వ్యవహారములందు ఇబ్బందులు కలుగును. అదాయము బాగుగా పెరుగును, వ్యాపారస్తులకు మందముగా సాగును, వాహనము నడుపునప్పుడు నెమ్మదిగా వెళ్ళుట మంచిది, స్త్రీ సౌఖ్యము

మిథునరాశి : నూతన వ్యక్తులతో ధనాదాయము కలిగిన వ్యవహార సంబంధములు మెరుగుపడతాయి. స్త్రీలు తమ ఆరోగ్యమును జాగ్రత్తగా చూచుకోవలెను. వ్యవసాయదారులకు మాసప్రారంభమున కొన్ని ఇబ్బందులు వచ్చును, అధైర్య పడక ముందుకెళ్లవలెను, విద్యార్థులు అనుకున్న స్థాయికి చేరగలుగుతారు. దైవ, ధార్మిక సంబ/ంధమగు కార్యక్రమములలో పాల్గొందురు.

కర్కాటకరాశి : ఈ మాసమంతయూ సామాన్యముగా నుండును, ఆదాయము నందు ఇబ్బందులు కలుగును, ఖర్చులు ఎక్కువగా ఉండును, అనుకోని వ్యక్తులతో పరిచయములు ఏర్పడును, జాగ్రత్తగా ఉండటం అవసరము. ప్రజోపయోగకరమగు పనులు చేయుదురు, ఇతరుల అభినందనలు, మన్ననలు పొందుదురు. వ్యాపారస్తులకు ఆదాయము పెరుగును.

సింహరాశి : మాసాంతమున ఆదాయము కొంత పెరుగును, చిన్న చిన్న వ్యవహారములతో పెద్ద పెద్ద ఇబ్బందులు ఎదుర్కొందురు, పరుషముగా మాట్లాడుట తగ్గించుకోవాలి, లేదా ఇబ్బందుల పాలగుదురు. దైవ చింతన చేయుట మంచిది. చిరాకు కోపము తగ్గించుకోవాలి. సజ్జన సాంగత్యము అవసరము, భార్య తరపువారితో అనుకోని ధనప్రాప్తి, ఉద్యోగస్తులకు వత్తిడి పెరుగును.

కన్యారాశి : ఇరుగుపొరుగువారితో అపుడపుడు వితండవాదములు చేయుదురు, వ్యవహారములు పూర్తిచేయుటకు శారీరక శ్రమ ఎక్కువ చేయుదురు. ఆచార వ్యవహారములందు మక్కువ పెరుగును, స్త్రీలతో వివాదములు సఖ్యత లోపించుట వలన జాగ్రత్తగా వ్యవహరించుటమేలు. వ్యాపారులకు ఆదాయము సామాన్యముగా నుండును.

తులారాశి : వ్యాపారులకు కొంత అనుకూలమగు కాలము కాదు, చిన్న చిన్న ఇబ్బందులు ఎదుర్కొందురు, సమయము అనవసరము వృధా అవును, ఉద్యోగులకు తమ అధికారులచే ఇబ్బందులు, విభేదములు కలుగును, తగు జాగ్రత్త తీసుకొనుట మంచిది. మనసు ఆహ్లాదకరములగు వార్తలు వినుదురు, బంధుమిత్రులతో విహార యాత్రలు చేయుదురు.

వృశ్చిక రాశి : పండితులు సన్మాన సత్కారములు పొందుతారు, ఉద్యోగస్తులకు బదిలీలకు అవకాశమున్నది. ప్రతి పనీ ఇబ్బందులు, అయిష్టతో చేయవలసి వస్తుంది, మిత్రుల సహాయ సహకారములతో పనులు నెమ్మదిగా పూర్తియగును.

ధనూరాశి : ఆరోగ్యము కుదుటపడుతుంది, గృహము బంధుమిత్రుల ఆనందోత్సాహములతో ఉంటుంది, అనుకున్న పనులు యధావిధిగా నిర్వర్తిస్తారు. కుటుంబమందు శుభకార్యములు చేయుదురు. కొన్ని సందర్భములలో ఆదాయము మించిన సౌఖ్యము, రాజయోగము కలుగుతుంది. కళాకారులకు నూతన పరిచయములు, పెద్దవారిచే గుర్తింపు.

మకర రాశి : రాజానుగ్రహము, పనులయందు నిమగ్నమయ్యి శ్రమించి చేయుదురు, సమయస్ఫూర్తితో కూడిన మాట నేర్పరితనము, ఆదాయము పెరుగును. పండితులకు కళాకారులకు సన్మానములు, సత్కారములు జరుగును. సంతానమునకు మంచిది. కొత్తగా ఒక విషయమునందు ఆసక్తి పెరుగును. తమ కృషికి బంధువుల, మిత్రుల సహాయ సహకారములు లభిస్తాయి.

కుంభ రాశి : మాసమంతయూ సామాన్యముగా నుండును, పనులయందు నిమగ్నమైపోవుదురు, సమయస్ఫూర్తితో పనులను చురుకుగా చక్కబెట్టుకొందురు. ధనలాభము ఉంటుంది, కళాకారులకు మంచి కాలము, గుర్తింపు, పేరు పొందెదరు, అందరినీ సమానముగా చూస్తారు. పెద్దలయందు దయ కలిగి యుందురు.

మీనరాశి : మాసమంతయూ సామాన్యముగా నుండును. ప్రతి పనీ చిన్న చిన్న ఇబ్బందులతో కూడి నెమ్మదిగా పట్టుదలతో చేస్తే పూర్తి యగును. కొన్ని వ్యవహారములందు ఇబ్బందులు పెరుగట వలన చాలా మనఃతాపమునకు లోనగుదురు.

ఓం శ్రీ గణాధిపతయేనమః
ఓం నమ శివాయ నమః
ఓం విశ్వకర్మ పరబ్రహ్మణే నమః
శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామినే నమః

సెల్ : 99896 90316
92908 66675

కన్నోజు శ్రీనివాసా చార్యులు (అర్చకులు)

నవగ్రహ నక్షత్రజపములు, గ్రహశాంతి, రాహు-కేతు, పూజలు, కాలసర్పదోష పూజా మరియు గృహప్రవేశం ఇంటి లగ్నం, ఉపనయణం, శంఖుస్థాపన, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, వివాహము మరియు జాతకాలు చెప్పబడును. ఈ దేవాలయంలో అన్ని శుభకార్యములు జరుపబడును.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయము

గిరినగర్, ఐ.డి.పి.యల్. కాలనీ ఎదురుగా, బాలానగర్ హైదరాబాద్ - 500 037.

ధర్మ సందేహములు - వివరణలు

సందేహము : వాస్తుశాస్త్రంగాని, వేదములుగాని గృహ ప్రవేశ సమయంలో జంతుబలి చేయమని ఆదేశిస్తున్నాయా? మాంసాహారం తినని బ్రాహ్మణులు వైశ్యులు గూడ మూల్యం చెల్లించి ఇతరులతో "బలి" కార్యక్రమం జరిపించాలని కొందరు పెద్దలు చెప్పడం సబబేనా? - వం.సి. వీరాచారి, భువనేశ్వర్

సమాధానము : నాకు తెలిసినంత వరకు గృహప్రవేశ సమయంలో జంతుబలి చేయమని వాస్తు శాస్త్రం ఆదేశించదు. ఒకవేళ ఎవరైనా వాస్తు శాస్త్రంలో ఆదేశించినట్లైతే ఘోరమైన పాపము చేసిన వారౌతారు. ఇందుకు ప్రమాణం ముందు వ్రాయగలను.

నేను వ్రాసిన "వేదోక్త గృహవాస్తు" నందు "బలి" యను పేరుతో గృహప్రవేశ సమయంలో జంతువులను హింసించువారు మహాపాపులని ప్రమాణయుక్తముగా వ్రాసినాను.

గృహప్రవేశ సమయంలో జంతుబలి చేయమని "వేదము" ఆదేశించదు. కాని ఏ ప్రాణిని హింసించవద్దని ఉపదేశిస్తుంది. ఇందుకు ప్రమాణము : "గాం మా హిగ్ సేః" (యజు॥౧-౧౩), "అవిం మా హిగ్ం సేః" (యజు॥౧౩-౨౫) "అశ్వం మా హిగ్ం సేః మా హిగ్ం సేః సర్వభూతాని" అనగా గోవును, గొఱ్ఱెను, అశ్వమును దేనిని హింసింపకు. ఇంతేకాక సర్వభూతములను మిత్ర దృష్టితో జూచుచూ, దేనిని హింసింపకుము అని ఎన్నియో వేదవాక్యములు ప్రాణిహింస చేయకుమని భోధించు చున్నవి. కావున "బలి" యను పేరుతో పక్షులను, జంతువులను హింసించుట మహాపాపము. ఇందుకు ప్రమాణము ముందు వ్రాయగలను.

బ్రాహ్మణులు, వైశ్యులు "బలి" కార్యక్రమం జరిపించాలని కొందరు పెద్దలు చెప్పుట సబవు కాదు. అట్లు చెప్పువారు మహాపాపులు. ఇందుకు ప్రమాణము ముందు వ్రాయగలను.

బ్రాహ్మణుడెవరు? :-

అధ్యాపనమధ్యయనం యజనం యాజనం తథా ।
దానం ప్రతి గ్రహం చైవ బ్రాహ్మణానామ కల్పయత్॥

(మనుస్మృతి ౧-౮౮)

౧. వేదమును చదువుట, ౨. చదివించుట, ౩. యజ్ఞముచేయుట, ౪. చేయించుట, ౫. దానమిచ్చుట, ౬. తీసుకొనుట - ఈ ఆరు బ్రాహ్మణుని కర్మలు. పై ఆరు కర్మలు ఎవనిలో గలవో అతడే బ్రాహ్మణుడు.

గృహప్రవేశ సమయంలో జంతుబలి చేయమని చెప్పు బ్రాహ్మణుడు, బ్రాహ్మణుడే కాడు, మహాపాపి, ఇందుకు ప్రమాణము ముందు వ్రాయగలను.

వైశ్యుడెవరు? :

పశూనాం రక్షణం దానమిజ్యాధ్యయనమేవచ ।
వణిక్పథం కుసేదం చ వైశ్యస్య కృషిమేవ చ ॥

(మనుస్మృతి ౧-౯౦)

౧. పశువులను పోషించుట, ౨.దానమిచ్చుట ౩. యజ్ఞము చేయుట, ౪. వేదమును చదువుట, ౫. వ్యవసాయము చేయుట, ౬.వ్యాపారము చేయుట ఈ ఆరు వైశ్యుని కర్మలు.
పై ఆరు కర్మలు ఎవనిలో గలవో ఆతడే వైశ్యుడు.

గృహప్రవేశ సమయంలో జంతుబలి చేయమని చెప్పు వైశ్యుడు, వైశ్యుడే కాడు, మహాపాపి. ఇందుకు ప్రమాణము ముందు వ్రాయగలను.

బలి యనగానేమి?

౧. అసరహర్బలిమిత్తే హరన్తో శ్వాయేన తిష్ఠతే ఘానమగ్నే ।
(అధర్వ వేదము ౧౯-౫౫-౭)

౨. రాయస్పోషేణ సమిషా మదన్తో మా తే అగ్నే ప్రతివేశా రిషామ ॥ (అధర్వవేదము ౧౯-౫౫-౨)

అగ్నే = ఓ పరమేశ్వరా! గుఱ్ఱము ముందు ఖాధ్య పదార్థములను పుష్కలముగ నుంచునట్లు నీ యాజ్ఞను పాలించుటకు గాను, ఆహరహః = ప్రతి దినము భౌతికాగ్ని యందు హోమము చేయుచు, బలిమ్ – భోజనము నతిథుల కందించుచు మేము వాంచించిన చక్రవర్తి రాజ్యలక్ష్మి నానందముతో ననుభవింతుము. అగ్నే = ఓ పరమాత్మా! ప్రతివేశాః = నీ యాజ్ఞకు ప్రతికూలముగ వర్తించువారమై నీచే సృష్టింపబడిన ప్రాణులను, మా రిషాను = అన్యాయముగ కష్ట పెట్టకుందుము గాక! నీ కృపవలన సర్వ ప్రాణులు మాకు మిత్రములగు గాక! వేమును వానికి మిత్రము లగుదుముగాక! పరస్పరముపకార మొనరించు కొందుము గాక!

బలి : బలిః (బల్+ ఇన్) ౧. ఆహుతి, బహుకరణ, సమర్పణ; ౨. నిత్య ఆహారము (బియ్యము, ధాన్యము, నెయ్యి మొ।)లో నుండి కొంత భాగమును జీవులన్నిటికి ఉపహారము; (దీనిని 'భూతయజ్ఞ"మని కూడా అందురు). నిత్య పంచమహా యజ్ఞములలో ఒకటి., బలి వైశ్యదేవయజ్ఞము (మనస్మృతి ౩-౮౧) దీని అనుష్ఠానము ఇంటి ద్వారమునకు సమీపమున, భోజనము చేయుటకు పూర్వం నిత్య ఆహారములోని కొంత భాగము బయట ఆకాశములో చల్లుట – చల్లవలెను. (సంస్కృత – హిందీ కోశ్).

బలి యనగా అన్నమును అగ్నిహోత్రములో ఆహుతినిచ్చి, జీవులకు – ప్రాణులకు పెట్టుటని సంస్కృత – హిందీ కోశ్, వేద ప్రమాణములతో స్పష్టమైనది.

బలివైశ్వదేవ యజ్ఞము – భూత యజ్ఞము :

వైశ్యదేవస్య సిద్ధస్య గృహ్యే ఔ గ్నే విధిపూర్వకమ్।
ఆభ్యః కుర్యాద్దేవతాభ్యో బ్రాహ్మణో హోమమన్వహమ్॥
(మనస్మృతి ౩-౮౪)

గార్హస్థ్య అగ్నిలో సిద్ధమైన పాకమును సర్వదేవతల నిమిత్తము అన్నమును విధి పూర్వకముగ ప్రతిదినము దేవతల ఉద్దేశ్యముతో హవనము చేయవలయును.

పాకశాలలో భోజనార్థము సిద్ధమైన దానిని దివ్య గుణములు కలుగుటకు ఆ పాకాగ్నిలో విధి పూర్వకముగ మంత్రములతో నిత్యము హోమము చేయవలయును.

శునాం చ పతితానాం చ శ్వపచాం పాపరోగిణామ్ ।
వాయసానాం కృమీణాం చ శనకైర్నిర్వపేద్భువి॥
(మనస్మృతి ౩-౯౨)

కుక్కలకు, బీదలకు, కుష్ఠ మొదలగు రోగులకు, కాకి మొదలగు పక్షులకు, చీమలు మొదలగు క్రిమికీటకములకు అన్న భాగములనిచ్చి వాని జీవితమునకు తొడ్పడ వలయును.

వంట ఇంటిలో అన్నము సిద్ధమైన తరువాత, దానిని దివ్య గుణములు కలుగుటకు ఆ పాకాగ్నిలో విధి పూర్వకముగ మంత్రములతో నిత్యము హోమము చేయవలయును, ఉప్పు, కారము కలవని ఆహార పదార్థము, బెల్లం నెయి, అన్నం కలిపి పొయ్యిలో గాని, వేరుగ తీయబడిన అగ్నిలో గాని, హోమకుండ ముందుగాని ఈ క్రింది పది మంత్రములతో ఆహుతుల నివ్వవలయును.

౧. ఓం అగ్నయే స్వాహా॥ ౨. ఓం సోమాయ స్వాహా॥ ౩. ఓం అగ్నిషోమాభ్యాం స్వాహా॥ ౪.ఓం విశ్వేభ్యోదేవభ్యః స్వాహా॥ ౫. ఓం ధన్వన్తరయే స్వాహా॥ ౬. ఓం కుహ్వైస్వాహా స్వాహా॥ ౭. ఓం అనుమత్యై స్వాహా॥ ౮. ఓం ప్రజాపతయే స్వాహా॥ ౯. ఓం సహద్యావా పృథివీభ్యాం స్వాహాఃా॥ ౧౦. ఓం స్విష్టకృతే స్వాహా॥

పై మంత్రములతో అగ్ని, సోమ, ధన్వంతరి మున్నగు పదములచే పరమేశ్వరునే గ్రహింపవలయును.

మరల ఈ క్రింది మంత్రములతో ఆయా దిశలందు ఆయా దిశలను వస్తువులను ఉద్దేశించి యథాశక్తి బలిదాన గ్రాసము (అన్నం ముద్ద)లను ఒక విస్తరి యందుంచవలెను. సమయమును బట్టి వానిని

అతిథులకు తినిపించవలయును అతిథి వచ్చేసే అవకాశము లేనిచో నా భాగములను కొంచెముగ పెట్టి వాని నగ్నియందు వేయవలెను. దిశల చెప్పబడిన బలిదానము (అన్నం ముద్ద)లు విస్తరి మధ్య నుంచవచ్చును.

౧.ఓం సానుగాయేన్ద్రాయ నమఃll (తూర్పున), ౨. ఓం సానుగాయ యమాయ నమఃll (దక్షిణమున), ౩. ఓం సానుగాయ వరుణాయ నమఃll (పడమర), ౪.ఓం సానుగాయ సోమాయ నమఃll (ఉత్తరమున), ౫. ఓం మరుద్భ్యో నమఃll (ద్వారమున), ౬. ఓం అద్భ్యో నమఃll (జలస్థానమున), ౭. ఓం వనస్పతిభ్యో నమఃll (రోలై, రోకలి ఉండు ప్రదేశమున), ౮. ఓం శ్రియై నమఃll (ఈశాన్యమున), ౯. ఓం భద్రకాల్యై నమఃll (నైఋతిన), ౧౦. ఓం బ్రహ్మపతయే నమఃll (మధ్యన), ౧౧.ఓం వాస్తు పతయే నమఃll (మధ్యన), ౧౨. ఓం విశ్వేభ్యో దేవేభ్యో నమఃll (పై భాగమున), ౧౩. ఓం దివాచరేభ్యో భూతేభ్యో నమఃll (పైభాగమున), ౧౪. ఓం నక్తంచారిభ్యో భూతేభ్యో నమఃll (పై భాగమున), ౧౫.ఓం సర్వాత్మ భూతయే నమఃll (వెనుక), ౧౬.ఓం పితృభ్యః స్వధాయిభ్యః స్వధా నమఃll (దక్షిణమున) (మనుస్మృతి ౩-౮౨ నుండి ౯౧)

పై మంత్రములలోని నామములు పరమేశ్వరునే బోధించును.

శూనాం చ పతితానాం చ శ్వపచాం పాపరోగిణామ్ ।
వాయసానాం, కృమీణాం చ శనకైర్నిర్వపేద్భువి ॥

(మనుస్మృతి ౩-౯౨)

కుక్కలకు, బీదలకు, కుష్ఠ మొదలగు రోగులకు, కాకి మొదలగు పక్షులకు, చీమలు మొదలగు క్రిమి కీటకములకు, చండాలునకు, నీ ఆరు నామములచే నారు భాగములను భూమిపై పెట్టవలెను. ఆ యారు భాగములను యెవరెవరి నామములు గణింపబడిననో వారి వారి కివ్వ వలయును.

బలివైశ్వదేవ యజ్ఞము – భూత యజ్ఞము సమాప్తము. వంట అవగానే అన్నమును కొంత తీసుకొని అగ్ని హోత్రము నందు ఆహుతుల నిచ్చి, పిదప కుక్క మొదలగు జంతువులకు, కాకి మొll పక్షులకు, బీదలకు, రోగులకు, చీమ మొll క్రిమి కీటకములకు, చండాలురకు పెట్టుట "బలి" అని సంస్కృత – హిందీ కోశ్, మనుస్మృతి, వేదము చెప్పుచుంటే దానికి విపరీతార్థమును తీసుకొని పక్షులను, జంతువులను హింసించువారు మహాపాపులు,

ఇందుకు ప్రమాణము :

అనుమన్తా విశసితా నిహన్తా క్రయ విక్రయీ ।
సంస్కర్తా చోపహర్తా చ ఖాదకశ్చేతి ఘాతకాఃll

(మనుస్మృతి ౫-౫౧)

౧. చంపుటకు సలహానిచ్చువాడు, ౨. మాంసమును కోయువాడు, ౩.పశువులు మొదలగు వానిని చంపువాడు, ౪. వానిని చంపుటకు తీసుకొనువాడు, ౫. అమ్మువాడు, ౬. మాంసమును వండువాడు, ౭. వడ్డించువాడు, ౮. తినువారు – ఈ ఎనమండుగురు హంతకులు మరియు పాపులు.

ఈ మహాపాపులకు నరకము తప్ప స్వర్గము లేదు.
గమనిక : పంచమహా యజ్ఞములను గురించి తెలుసుకొన గోరువారు నేచే వ్రాయబడిన "వైదిక సూక్తములు" "విశ్వకర్మ విశిష్టత" అను పుస్తకములను చదవండి.

సంచర్ల వేంకట రామాచార్యులు,
విశ్రాంతి ఉపాధ్యాయులు,
ఫోన్: 040-2412 4548, సెల్: 99495 06064

ఈ మాస పత్రికలోని రచయితల వ్యాసాలు, కథనాలు, విషయములు, అభిప్రాయములు, సూచనలు ఆయా రచయితల అభిప్రాయములుగా భావించవలెను. పత్రిక యాజమాన్యం, సంపాదకుల అభిప్రాయములు ఎంత మాత్రము కావు. కావున పాఠకులు గమనించ గోరుతున్నాము. – ప్రధాన సంపాదకులు

కాలజ్ఞాన గోవింద వాక్యములు - వివరములు

గత సంచిక తరువాయి

"నెల్లూరు సీమంత నీచెదరమయ్యేను
కల్లూరు నదికి వరదలొచ్చేను"

రాబోయే భవిష్యత్తులో పెద్ద తుఫాన్ల ప్రభావంవల్ల నెల్లూరు గ్రామం నీటిలో మునిగిపోతుందని, అదే సమయంలో కల్లూరుకు వరదలు వస్తాయని భావం. ఇది భవిష్యత్ కాలజ్ఞాన వాక్యము. పార్థివనామ సంవత్సరాంతములో... ఇది జరిగే అవకాశము ఉన్నది.

" ఎల్లమ్మకని చెప్పి మల్లమ్మకని చెప్పి
కల్లు మాంసము పెట్టి తింటారు"

జాతర పేరుతో ఎల్లమ్మ దేవతయని, మల్లమ్మ కూడా దేవతయని కల్లు మాంసములు ఆరగింపు చేసి పెట్టుకొని తింటున్నారు. ఇది ఒక సామాజిక దురాచారము మన సమాజములో...!!!

"కల్ల దేవతలని కొలిచేటి వారంతా
పిలువ పేరు లేక పోతారు"

అటువంటి అబద్దపు భక్తితో అనవసరమైన దేవుళ్లను కొలిచి మనుష్యులు చాలా మంది సమసి పోతారని అర్థము. అనగా జీవహింసలాంటివి చేసి చెడిపోతారని భావము.

"రామేశ్వరమునందు రణరంగమయ్యేను
రాష్ట్రధిపతులంతా రాలేరు"

ఇది మూడవ ప్రపంచ యుద్ధములోని ఆఖరు ఘట్టము. కలి పురుషునితో పాటు ఎదిరించి నిలువలేక కల్కి భగవానుని చేతిలో వీరంతా నాశనమవుతారని, సంహరింప బడతారని కాలజ్ఞాన వాక్యము. పార్థివ మరియు వ్యయనామ సంవత్సరముల మధ్యలో జరిగే అవకాశమున్నది.

"కంచికామాక్షమ్మ కన్నులు తెరచేను
నామాటలే నిజములయ్యేను"

కంచిలో వున్న కామాక్షమ్మ యుగాంత సమయములో కన్నులు తెరుస్తుందని ఆకాలములో ప్రళయాలు జరుగుతాయని, అప్పుడు నా మాటలు నిజాలు అవుతాయని, ప్రజలు గ్రహిస్తారని కాలజ్ఞాన వివరణము. ఇది భవిష్యత్ కాలజ్ఞాన వాక్యము.

"మహారాష్ట్ర దేశాన మందలుగ రాలేరు
మధురలో మంటలు ఎగసేను"

జరిగిపోయిన లాథూర్ భూకంపం మరియు కొయినా భూకంపములను తలపిస్తుంది. భవిష్యత్తులో కూడా మరో భూకంపం వుంది. మధ్య భారతదేశంలో వస్తుంది.

"మకరమందున గురువు ప్రవేశమైతేను
మతములన్నియు గతములయ్యేను"

గురువు మకర రాశిలోకి ప్రవేశించగానే అనగా ప్రపంచములోని మతాలు అన్నియు సమసిపోయి ఒకే పాలనలోకి వస్తుందని భావము.

"రాములు ముగ్గురు రాజ్యాలు యేలేరు
రాత్రి పగలుగా మారేను"

మీరు ముగ్గురు ముఖ్యమంత్రులు ఒకరు యం.జి. రాంచంద్రన్ తమిళనాడులో, రెండవ ఆయన రామకృష్ణ హేగ్డే కర్నాటకలో, మూడవ వ్యక్తి ఎన్.టి.రామారావు గారు ఆంధ్రప్రదేశ్‌లో ఒకే కాలంలో ఒక వెలుగు వెలిగి పరిపాలించారు. ఇది కాలజ్ఞానం ప్రకారం సంభవించినదే!!!

"రామరామాయనుచు రాలేరు కొందరు
రాళ్ళ వర్షమునాడు కురిసేను"

ఇది అయోధ్యకు సంబందించినది బాబ్రీ మసీదు కూల్చివేలో జరిగిన అల్లకల్లోల పరిస్థితిని తెలియజేసిన

కాలజ్ఞాన వివరము. ఆనాడు కొందరు మరణించారు.!! భక్తులు పోలీసులు రాళ్ళు రువ్వుకున్నారు!

"ముండమోపులంతా కన్నెలుగా మారేను
ముత్తయిదువుల వలె ముందు నడిచేరు"

వితంతువులయిన ఆడవారు పెండ్లి, పేరంటాల సమయములో ముందు నడుస్తారని తెలియజేస్తూ కొందరు మళ్లీ వివాహాలు చేసుకుంటారని భావము. విధవ వివాహాలు జరుగుతాయి అని అర్థము!

"ఆడువారికి చాలా అధికారమొచ్చేను
ఆచారములు అంతరించేను"

ఈ కాలములో కుటుంబాలలో ఆడవారికే పెత్తనము నిలిచి వుంటుందని, మరియు కొందరు ఆడవారు ఉద్యోగాలలో, రాజకీయాలలో ప్రవేశించటము వల్ల ఆచారములు అంతమైపోతాయని అర్థము. ఈ పాటికే రిజర్వేషన్‌ల కారణంగా జరిగిపోతూనే ఉన్నది.

"పాతాల గంగమ్మ పరుగెత్తి వచ్చేను
– పల్లెల పట్నాల ముంచేను"
"బిరబిరా ప్రవహించి బెజవాడ కొచ్చేను
– దుర్గమ్మ ముక్కుపోగు నందేను"

ఇది ప్రళయకాల సమయములో, పార్థివ, వ్యయ మధ్యకాలములో జరుగు పరిణామములు, అన్ని నదుల లోని నీళ్ళు కృష్ణానదికి రావటం వల్ల నది పొంగి అమ్మవారి ముక్కు పోగును అందుకుంటుంది. మహాజల ప్రళయం!

"దుర్గమ్మ కొండపై కలకలమ్ములు పుట్టి
దుర్మార్గులు రాలిపొయ్యేరు"

పరిశీలనలో ఈ వాక్యము కొండ చుట్టూ కొండపైన కొండ క్రింద అనేక గృహములు నిర్మించబడినందున ఏమాత్రం భూమి కంపించినా ఇది జరుగుతుంది.

"తల్లులకు బిడ్డలకు తగవులొచ్చేను
ధనమొక్కటే ధర్మమయ్యేను"

ఈ కాలములో ధనమును ప్రధానముగా చేసుకొని జీవించుచున్నారు. కనుక బంధువులతో, స్నేహితులతో, చివరికి కుటుంబ సభ్యులతోను, ఒకరికి ఒకరు మోసం చేసుకుంటూ కోర్టులకెక్కటము! ఈనాడు జరుగుతున్న యధార్థము!!

"చెరువులు బావులు నదులన్ని ఇంకేను
కుప్పలుగా జనులంత కూలేరు"

అనావృష్టి కారణంగా భూమిపైన నీటి ఊటలు తగ్గిపోతాయి. నదులు, చెరువులు, మావులు సెలయేర్లు ఎండిపోయి దాహంతో అలమటిస్తారు. ఇది భవిష్యత్ కాలజ్ఞాన వాక్యము.

"కాలజ్ఞాన వాక్యములు కల్లన్న వారెల్ల
కల్లన్న మల్లనక పోతారు"

నాస్తికులు భవిష్యత్తు నమ్మక, దేవున్ని కూడా నమ్మక, భవిష్యత్ బూటకమని పలికి నశిస్తారని భావము, ఒకవేళ అన్నవాల్లు, మల్లి అని అనకముందే ఈ కలియుగాంతంలో నాశనమైపోతారని హెచ్చరిక, దయచేసి ఈ విషయమును మనన్పూర్తిగా అర్థము చేసుకొనేది.

"భిక్తితో శ్రద్ధగా భజియించువారంతా
వత్తులై లోకాన వెలిగేరు!"

భిక్తి కలిగి యుండి భగవంతుని మాటలు విశ్వసించినవారు, కాలజ్ఞానం సత్యమని చాటువారు, భగవంతుని అవతారము కొరకు ఎదురుచూచువారలు తప్పక జీవించి వుంటారని కాలజ్ఞానములోని వివరణ. ఇది భవిష్యత్ కాలజ్ఞాన వాక్యము.

"వీరభోగవసంతరాయలుగానే వచ్చి
భక్తులకు దర్శనం ఇస్తాను"

నాభక్తులయిన వారందరికి కలియుగాంతంలో ప్రళయము జరుగు కాలములో, నాకొరకు ఎదురు చూచువారికి నేను తప్పక దర్శనము ఇస్తానని శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి వారి అభయము ఇది సత్యము!

"గోళాలు కదిలేను గ్రహణాలు వచ్చేను
గ్రహములన్నీ గతులు తప్పేను"

భూగోళముతో పాటు చుట్టూ వున్న అన్ని గ్రహములు గతులు తప్పి తిరుగుతాయట. గ్రహణాలు కూడా అనేకముగా వస్తాయని అర్థం. అనగా గ్రహాల గల్లంతు జరుగగలదు అని భావము! ఇది భవిష్యత్ కాలజ్ఞాన వాక్యము!

"దుర్మార్గులందరూ దూళ్ళైపొయ్యేరు
ధర్మాత్ములే నిలిచి యుండేరు"

దుష్టులు, దుర్మార్గులు, నీచులు, పాపులు అయిన వారంతా ధూళిలో కలిసి పోతారు! ధర్మాత్ములు మాత్రం బ్రతికి వుంటారు!! ఇది ప్రళయకాల సమయములో జరుగును!!

"కాగల కార్యములు కనురెప్ప పాటులో
జాగలేక వేగ జరిగేను"

ఇవి ఈ కలియుగాంతంలో జరుగు పరిణామములు, జరిగినవి జరిగిపోగా జరుగుచున్నవి జరుగుతూ వుండగా, జరుగవలసినవి ఏమాత్రము ఆలస్యము లేకుండా అతివేగముగా జరుపబడతాయి అని, అవసరమునుకంటే కన్ను మూసి తెరిచేలోగా ఒక్క రాత్రి నుండి తెల్లవారులోగా జరిగిపోతాయి.!! పార్థివ నామ సంవత్సరము ఆఖరు సమయములో ఇది జరుగగలదు. అని పరిశీలనలో తోస్తున్నది...!!!

"వీరబ్రహ్మము కీర్తి విస్తారమయ్యేను
వింత వింతలు చాలా పుట్టేను"

బ్రహ్మంగారి కీర్తి కూడ విస్తరించి పోతుంది. ప్రతి గ్రామానికి దేవాలయాలు వెలుస్తాయి. ఎక్కడ ఏవింతలు పుట్టినా, ఏ విచిత్ర సంఘటనలు జరిగినా, ప్రతివారు బ్రహ్మంగారిని తలచుకుంటారు. కాలజ్ఞానము కూడా విపరీతముగా ప్రచారములోనికి వస్తుంది!. వింతలు ఎలా ఎలా పుడతాయో, అలా అలా కీర్తి వ్యాపించిపోతుంది అని అర్థము. ఇది స్వయంగా బ్రహ్మంగారు కాలజ్ఞానములోని గోవింద వాక్యాలలో వ్రాసిన విషయములు. వివరములు, ముందు ముందు ఇంకా జరుగగలవు.!!!

"బాలికా గర్భమున బాలుడుదయించేను
పట్నాలలో లక్ష్మి యేడ్చేను"

ఒక చిన్న వయసు కలిగిన అమ్మాయికి ఒక బాలుడు జన్మిస్తాడని అర్థము. ఈ మధ్యకాలములో జరిగిపోయినది. ముమ్ముందు కూడా జరుగగలవు. రెండవ వాక్యము వివరము ఏమనగా డబ్బు వున్న కోటీశ్వరుల ఇల్లల్లో విపరీతంగా ధనము మూల్గుతుందని, ఆ ధనము బయటకు రావటానికి ప్రయత్నాలు కూడా జరుగుతాయని కాలజ్ఞాన వివరములు! ఎసిబి వారి దయవల్ల ఇది జరుగుతూనే వున్నది. ముమ్ముందు జరుగగలదు అని భవిష్యత్ కాలజ్ఞాన వాక్యములు!

"పైరులకు తెగుళ్ళు రైతులకు దిగుళ్ళు
పుడమిపై పెరిగి పొయ్యేను"

రైతుల యొక్క పంటలు చెడిపోతాయని వారికి దిగులు పుట్టి వ్యవసాయం చేయలేక బాధలు పడలేక ఆత్మహత్యలు చేసుకుంటారని, మరియు గిట్టుబాటు ధర లభించక బాధలు అనుభవిస్తారని భావము. దిన పత్రికలలో ప్రతీరోజు చదువుతూనే వున్నాము. ఇంకా ఇంకా జరుగగలవు...!!

"నా యంత్రమును మంత్రమును పూజించు
వారికి భయములేని అభయమిచ్చేను"

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి యంత్రమును, మంత్రమును పూజించి, జపించి భక్తితో యున్నవారికి బాధలు కలుగవని అభయము ఇచ్చుట! స్వామి వారి వరప్రసాదము ఇది!

"ఆరోగ్యములు కలిగి ఇశ్వర్యములు పెరిగి
పరలోక సౌఖ్యము పొందేరు"

నమ్మిన వారికి ఆరోగ్యాలు బాగుగా వుండి, ఆర్థిక పరిస్థితులు చక్కగా వుండి, ఈ లోకములోను రానున్న పరలోకములోను సుఖములు కలిగి సంతోషముగా జీవిస్తారని స్వామివారి యొక్క కాలజ్ఞాన వివరములు!!! ఇది భవిష్యత్ కాలజ్ఞాన వాక్యములు!!!

"కాల కారణములు తెలియ ఎవరి వశముకాదు
నా భక్తులే తెలిసేరు"

ఈ కలియుగము యొక్క విషయములు, మరియు రానున్న ప్రళయములు, విపరీతాలు, నూతన యుగ స్థాపనము, అన్ని విషయాలు ఇతరులయియిన వారికి తెలియజాలవు. ఒక్క నా భక్తులకు, పుణ్యాత్ములకు, ధర్మాత్ములకు నా రాక కొరకై ఎదురు చూచువారికి మాత్రమే కాల కారణములు తెలియజేయబడతాయి అని కాలజ్ఞానంలోని ఖచ్చితమయిన వివరణాత్మకమైన విషయములు!! – సశేషము

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి జననం - విభిన్న ధోరణులు

నాల్గవ ప్రపంచ మహాసభల్లో వెలువరించిన లఘుగ్రంథాల్లో 'శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి' అనే డా॥ మట్టి వెంకట నరసింహారెడ్డి రచించిన గ్రంథంపై రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో విమర్శలు, నిరసనలు, ధర్నాలులాంటి కార్యక్రమాలతో ఇటు రచయితను, అటు ముఖ్యమంత్రిని, వారి మంత్రివర్గాన్ని, అటు ప్రచురించిన తెలుగు విశ్వ విద్యాలయం వారిని, ఈ పుస్తక ప్రచురణలో పాలుపంచుకున్న అధికార యంత్రాంగానికి ముచ్చెమటలు పట్టాయనడంలో అతిశయోక్తి లేదు. మాకందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ నిరసనజ్వాలలకు ప్రభుత్వమే దిగివచ్చి తెలుగు విశ్వవిద్యాలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి లఘుగ్రంథంపై కమిటీనివేసి పుస్తక కొనుగోలు మరియు పునఃముద్రణ నిలిపివేసేందుకు నిర్ణయం తీసుకున్నారంటే దీనికి కారణం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భక్తుల ఘనవిజయంగా అభివర్ణించవచ్చు.

అసలు ఈ లఘుగ్రంథంలో అభ్యంతరకర విషయాలు ఏమి ఉన్నాయి. ఎందుకు ఈ లఘుగ్రంథంతో పాటు పరిశోధన గ్రంథమును నిషేధించి, రచయితకు ప్రధానం చేయబడిన డాక్టరేట్‌ను సైతం వెనక్కి తీసుకొవాలనే భక్తుల ఆందోళనలు చూస్తుంటే ముందుగా ఈ లఘుగ్రంథంపై సంపూర్ణంగా చర్చించాల్సిఉంది.

కానీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి దౌర్భగ్యమేమంటే వారి మఠం పీఠాధిపతులు / మఠాధిపతులుగా చెప్పుకుంటున్నవారుగాని, ఆస్థాన కవులుగాని, ఆస్థాన పండితులు, మేధావులుగా చెలామణి అవుతున్న కొందరు మహానుభావులు మరియు స్వలాభంకోసం స్వామిపేరుతో ఎన్నో గ్రంథాలను, తత్వాలను, గీతాలను, చరిత్రలను వ్రాసి అమ్ముకొని సొమ్ముచేసుకొని జీవనభృతిని పొందుతున్నవారు సైతం ఈ లఘుగ్రంథంపై అభ్యంతరాల ఖండనపై తమ గళాలను, కలాలను ప్రక్కనపెట్టి చోద్యం చూస్తున్న వైనం చూస్తుంటే కేవలం వారున్నది. డబ్బు సంపాదనకేగాని, స్వామివారి మఠానికి, స్వామివారి ఉనికికి మచ్చతెచ్చే విషయాలపై వారి ప్రమేయముండదన్న విషయం తేట తెల్లమవుతున్నది. ఏది ఏమైనా ఈ లఘు గ్రంథంలోని అభ్యంతరకరంగా చెప్పబడుతున్న విషయాలు ఇటు భక్తులకు సమస్త ప్రజానీకానికి స్వామివారిపై అయోమయానికి గురిచేస్తున్నాయనుటలో అతిశయోక్తిలేదు. స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఈ గందరగోళ విపత్కర పరిస్థితుల్లో శ్రీ స్వామి మఠాధిపతి ఇకనైన మౌనవ్రతం వీడి ఈ లఘుగ్రంథం మరియు పరిశోధనాత్మక గ్రంథంపైగల అభ్యంతరాలను సందేహాలను నివృత్తి పరచవలసిన ఆవశ్యకత మరియు భాద్యత ఎంతైనా ఉంది.

ఈ లఘు గ్రంథంపై ఎవరు స్పందించినా, స్పందించకున్నా, శ్రీ స్వామివారి భక్తులకు, సమస్త ప్రజానీకంనకు గల అభ్యంతరాలపై నిజానిజాలను తెలియ పరచవలసిన గురుతర భాద్యత 'శ్రీ కాలజ్ఞాని' ఆధ్యాత్మిక సామాజిక చైతన్య మాస పత్రికపై ఉందని గుర్తెరిగి లఘుగ్రంథంలోని కొన్ని విషయాలపై పత్రికాపరంగా చర్చించాలనే తలంపుతో మాకు లభించిన కొన్ని విషయాలను పొందు పరుస్తున్నాం. కనుక ఈ శీర్షికలో పాల్గొనాలనుకొనే ఔత్సాయిక రచయితలు మేధావులు తమ ప్రామాణిక రచనలు పంపితే మన అభిమాన మాసపత్రిక "శ్రీకాలజ్ఞాని" లో ప్రచురించ గలము - సదా మీ సేవలో "శ్రీ కాలజ్ఞాని" యాజమాన్యం, సంపాదక మరియు సలహా సభ్యులు.

బ్రహ్మంగారి కాలం

బ్రహ్మంగారి కాలం క్రీ.శ. 1608 (కీలక) నుండి క్రీ.శ. 1693 (శ్రీముఖి) వరకు అని పండిత పరిశోధకులు నిర్ణయించి సునిశ్చితం చేశారు. ఈ నిర్ణయాన్ని ఎవ్వరూ మార్చరాదని, మార్చితే అప్రమాణమని బెదిరింపులాంటి ఆజ్ఞను జారీ చేశారు. కాని వారి నిర్ణయం తప్పు. ఖచ్చితమైన బ్రహ్మంగారి సమాధి కాలనిర్ణయాన్ని ఈ క్రింద చూడండి!

వేమన కాలంలాగే బ్రహ్మంగారి కాలం ఊబిలో పాతిన స్తంభమైపోయింది. 13వ శతాబ్ది మొదలుకొని 18వ శతాబ్ది చివరి వరకు బ్రహ్మంగారి కాలం ఊగిసలాడుతూనే ఉంది. వేమన కాలనిర్ణయ ఆధారాలతో పోల్చుకుంటే బ్రహ్మంగారి కాలనిరూపణకు ఉపకరించే ఆధారాలు ఖచ్చితమైనవీ, నిర్ణయసాధ్యాలు కూడ! అయినా 600 సంవత్సరాల సుదీర్ఘ వలయంలో బ్రహ్మంగారు చిక్కుకుపోయారంటే అందుకు ముఖ్యంగా రెండు కారణాలు కనిపిస్తాయి. ఒకటి : బ్రహ్మంగారి కాలజ్ఞానాలు, రెండు : బ్రహ్మంగారు భగవంతుడన్న విశ్వాసం, కాలజ్ఞానాలు, గోవిందవాక్యాలలోని చారిత్రకాంశాలు సమన్వయించి కాలాన్ని నిర్ణయించిన పరిశోధకులు ఒక వర్గం. వీరంతా దాదాపుగా 17వ శతాబ్దిని బ్రహ్మంగారి కాలంగా నిర్ణయించారు. జవంగుల నాగభూషణదాసు, వడ్డాది వీర్రాజు సిద్ధాంతి, పి.బి. రాఘవాచార్యులు – బ్రహ్మంగారు క్రీ.శ. 1594లో సమాధి చేసారని అన్నారు. ఈ వాదానికి నాగభూషణదాసుగారు ఆధ్యులుగా కన్పిస్తున్నారు. ఈయన ప్రకారం, బ్రహ్మంగారు బనగానపల్లెలో వీరప్పయ్య నామంతో 124 సంవత్సరాలు, కందిమల్లయ్యపల్లెకు వచ్చి వీరబ్రహ్మం పేరుతో 175

ఇక శ్రీగురుని కాలనిర్ణయమునకొచ్చిన పలువురు పలువిధములుగ పరిశోధన ఫలితములను వెలువరించినారు. అందరి పరిశోధనలకన్న శిల్పసాగర. బ్రహ్మశ్రీ తాటికొండ వేంకట రాఘవాచార్యులు గారనుసరించిన పద్ధతి సమంజసముగ, సందర్భోచితముగ, సహేతుకముగ నున్నదని పలువుర అభిప్రాయము.
అది ఈ క్రింది విధముగ నున్నది.

	కలియుగాబ్ధములు	క్రీస్తు శకము
ఈశ్వరమ్మగారి జీవితాంతము కలిగతాబ్దములు	4871	1771
జీవితకాలమును వాడుకనుబట్టి తీసివేయగా	95	95
	4776	1676
ఈశ్వరమ్మగారికి పది సంవత్సరముల ఈడున శ్రీ గురుడు జీవసమాధిని ప్రవేశించినందు వలన –		
పది సంవత్సరములు కలుప వలయును	10	10
	4786	1686
శ్రీ గురుని జీవితకాలము	86	86
	4700	1600

దీనినే ఈ నాటి క్రీస్తుశకపు సంవత్సరములలోకి మార్చుకొని చూచిన ఈ క్రిందివిధముగా నుండెను.

ప్రస్తుతపు కలిగతాబ్ధములు ...	5113 క్రీ.శ. 2013
వెనుకటి సంవత్సరములు...	4700 క్రీ.శ. 1600
	413 413

సంవత్సరాలు, బనగానపల్లె ప్రవేశం నాటికి బ్రహ్మంగారు పది పన్నెండు సంవత్సరాల బాలుడు కాబట్టి, అవి పది పన్నెండేండ్లు మొత్తం 310 సంవత్సరాలు జీవించి 1594లో జీవసమాధిని పొందారు. అంటే ఆయన అభిప్రాయంలో బ్రహ్మంగారి కాలం క్రీ.శ. 1284 నుండి క్రీ.శ. 1594 వరకు. 310 ఏళ్ళు! స్వామి 300 సంవత్సరాలు జీవించాడని విశ్వసించే భక్తులు ఇప్పటికీ ఉన్నారు. దాసు గారు ఆ విధంగా చెప్పటానికి కారణం బ్రహ్మంగారు. భగవంతుడన్న అచంచల భక్తి తత్పరతయే. నాగభూషణదాసుగారు, ఆయనను అనుసరించిన కొందరు తప్ప బ్రహ్మంగారి కాలాన్ని అంత వెనకకు ఈడ్వడానికి ప్రయత్నించిన చారిత్రక స్పృహ కలిగిన పరిశోధకులు ఎవ్వరూ లేరు.

ఇదీ బ్రహ్మంగారు జీవించిన కాలం!

ఇంతవరకూ పలువురు పరిశోధకులు బ్రహ్మంగారు 17వ శతాబ్దివాడని నిశ్చయించినారు. పండితామోద సమర్థనలు కూడా 17వ శతాబ్ది దాటి 18వ శతాబ్ది తొలి సగం వరకు వస్తాయి. అంటే దాదాపు 60 ఏళ్ళ తేడా అన్నమాట. ఒక కాలజ్ఞాని విషయంలో కాలం ఖచ్చితంగా తెలిసి ఉండటం చాలా అవసరం. కాలజ్ఞానాల పరిశీలనలో కర్త కాలం చాలా ముఖ్యపాత్ర వహిస్తుంది.

బ్రహ్మంగారిని 17వ శతాబ్ది దాటించే అంతరంగిన సాక్ష్యాలు కొన్ని కాలజ్ఞానంలో లభిస్తున్నాయి.

1. అశ్వం మీద నైజాం పోయిన చలిచెలమల నరసింహారెడ్డి చచ్చీని.

2. నిజాముల కద్వదూయా (ద్వితీయా) యేడుల భానుడు ఏటగలిసె.

చలిచెలమల ప్యారా వారు (చలిచెలమల రెడ్ల ఇంటిపేరు ప్యారా వారు) మొట్టమొదట చలిచెలమల మొదలైన నాలుగు గ్రామాల్లో రెడ్డితనం చేసేవారు. కావలిరుసుం వసూలు చేసుకునే అధికారం కూడా వారికుండేది.

అనగా శ్రీ గురుడు 2013-14 నాటికి 413 సంవత్సరములకు పూర్వముండి యున్న వారని తెలియవలయును. అనగా క్రీ.శ. 1600 ప్రాంతపు వారలని ఊహించవలయును...

అటులగాక శ్రీ శివరామబ్రహేంద్రులవారి జీవిత చరిత్ర ప్రకారమైన కలియుగాబ్దములు 5113లో 4614 తీసివేసిన 499 సంవత్సరములు వచ్చును. అనగా శ్రీ గురుడు 499 సంవత్సరముల నాటివారుగా అనుకొనవలసియున్నది. కాని దీనికి వివరములా గ్రంథమునందు ప్రచురించబడలేదు.

బ్రహ్మశ్రీ నాగశ్రీగారు రచించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర జీవిత చరిత్రమునందు శ్రీ గురుడు క్రీస్తుశకం 17వ శతాబ్దము నాటి వారని తెలుపుచున్నారు. అటులయిన ఈ క్రింది వివరములు గమనించ ప్రార్థన.

1. క్రీ.శ. 1608 సంవత్సరమునకు సరియైన కీలక నామ సంవత్సరమువారి జన్మమున్నట్లుగా వారు నిర్ణయించినారు.
2. క్రీ.శ. 1619వ సంవత్సరమునకు 12 సంవత్సరములు వయసుగల శ్రీ గురుడు బనగానిపల్లెకు చేరినట్లు తెలిపిరి. అప్పటికది సరియైన సిద్ధార్థినామ సంవత్సరము
3. క్రీ.శ. 1645 సంవత్సరము నాటికి శ్రీ గురునకు 37 సంవత్సరముల వయస్సు. అప్పటికి కందిమల్లాయపల్లె చేరినాడు.
4. క్రీ.శ. 1693 నాటికి శ్రీ గురునకు 85 సంవత్సరముల వయస్సు ... జీవ సమాధి... మోదలగు కార్యక్రమములు.

బ్రహ్మశ్రీ కొండూరు వీరరాఘవాచార్యులవారి ప్రకారము శ్రీ గురుడు సజీవసమాధి యందు ప్రవేశించుట. క్రీ.శ. 1690 ప్రాంతము.

తరువాత మొగలాయీలు గోలుకొండ సామ్రాజ్యాన్ని ఆక్రమించినప్పుడు నంద్యాల ప్రాంతంలో కుతుబ్‌షాహీల కింద సామంతులుగా ఉన్న హండేవారు కూడా అడుగంటి పోయారు. వారి ఆధీనంలో ఉన్న 'చలిచెలమలాది పూర్వపు రెడ్డిగం' ఉన్న గ్రామాలనే జాగీరుగా పొందారు. ఇవిగాక మరోసారి నరసింహారెడ్డి కాలంలో తుపాకుల కృష్ణప్ప నాయకుడనే గజదొంగ తలగొట్టి తెచ్చినందుకు బహూకృతిగా దావూదుఖాన్ బహద్దురు దగ్గర సనదు పొందిన గ్రామాలతో సంస్థానం విస్తరించిన ఈ కాలం బహుశ : 1705 – 1712 మధ్య కావచ్చు.

మొగలు చక్రవర్తి ఫరూక్‌షేర్ 1713లో నిజాం ఉల్‌ముల్క్ ఆసఫ్‌జా ఉరఫ్ మీర్ ఖమ్రుద్దీన్‌ఖాన్, చిన్‌కిలిచ్‌ఖాన్‌ను దక్కను సుబేదారుగా పంపాడు. కాని, నిజాం ఆపదవిలో స్థిరపడకముందే మళ్ళీ 1715లో ఢిల్లీ నుండి పిలుపొచ్చింది. అపుడు ఢిల్లీ సంహాసనం అంతఃకలహాల్లో చిక్కుకుపోయింది. ఆ వాతావరణం నిజాముకంతగా రుచించలేదు. 1724లో దక్కను సుబాను వశం చేసుకునేందుకు ఔరంగాబాదు నుండి తన సైన్యాలను తీసుకొని హైదరాబాదు వైపు బయలుదేరాడు. ఢిల్లీ చక్రవర్తి, హైదరాబాదు సుబేదారుగా ఉన్న ముబారిజ్‌కు నిజాంను ఎదిరించవలసిందిగా సందేశం పంపాడు. ముబారిజ్, నిజామును హైదరాబాదు సమీపంలో షకర్‌ఖేడా వద్ద ఎదిరించాడు. యుద్ధంలో ముబారిజ్ చచ్చాడు. హైదరాబాదు నిజాం వశమయ్యింది. స్వతంత్ర హైదరాబాదు సుబాకు నిజాం పట్టాభిషిక్తుడయ్యాడు. 'నిజాం ఉల్‌ముల్క్' అన్నది బిరుదనామం. అదే పేరుతో సంహాసనమెక్కిన ఆయన రాజ్యం నిజాం రాష్ట్రంగా, నైజాం ప్రాతంగా వ్యవహృతమయ్యింది. నిజానికి నైజాం అన్న పదమేలేదు. సంబంధార్థంలో వచ్చే తద్ధిత ప్రత్యయం యాదృచ్ఛికంగా ఒక అన్యభాషా పదానికి చేరి అదే అర్థంలో నిజాం – 'నైజాం' కావడం విశేషమే.

ఏ ప్రభువైనా ఒక ప్రాంతానికి కొత్తగా అధికారానికొచ్చాక తన సామ్రాజ్య భాగాలన్నింటిని స్థిరపరచుకుని Revenue Settlement కొరకు

విశ్వతరంగణి పత్రికలో బ్రహ్మశ్రీ కట్టా సత్యనారాయణగారు ప్రచురించిన వివరముల ప్రకారము.

1. బ్రహ్మముగారి జననము ..	క్రీ.శ. 1604-05
2. బనగానపల్లె యందుండుట.	క్రీ.శ. 1619 లో
3. కందిమల్లాయపల్లె నివాసము – వివాహము	క్రీ.శ. 1644-45
4. శ్రీ గురుని ప్రథమ సంతానము శ్రీ సిద్ధలింగయ్య జననము..	క్రీ.శ. 1646-47
5. రెండవ కుమారుడు గోవిందయ్య	క్రీ.శ. 1649-50
6. మూడవ కుమారుడు	క్రీ.శ. 1652-53
7. నాల్గవ కుమారుడు	క్రీ.శ. 1655-56
8. ఐదవ కుమారుడు	క్రీ.శ. 1658-59
9. కుమార్తె	క్రీ.శ. 1661-62
10. ఈశ్వరమ్మగారి జననము	క్రీ.శ. 1679-80
11. సిద్ధయ్య జననము	క్రీ.శ. 1665 లో
12. బ్రహ్మంగారి వద్ద శిష్యుడుగా	క్రీ.శ. 1660 లో
13. తిరిగి ముడుమాల కు సిద్ధయ్య వెళ్ళినది..	క్రీ.శ. 1692 లో
14. బ్రహ్మంగారి జీవసమాధి..	క్రీ.శ. 1692 లో
15. సిద్ధయ్య వివాహము...	క్రీ.శ. 1695 ప్రాంతంలో
16. సిద్ధయ్య జీవితకాలం	క్రీ.శ. 70 సంవత్సరాలు
17. సిద్ధయ్య సమాధి...	క్రీ.శ. 1735 లో

కాలనిర్ణయము పైవిషయములబట్టి చూచిన శ్రీ గురుడు 17వ శతాబ్దివాడనుట నిర్వివాదము. కాకున్న నాలుగైదు సంవత్సరముల తేడా తప్ప చెప్పుకొనవలసిన తేడా ఏమియును లేదు. శివరామబ్రహ్మేంద్రుల చరిత్రలోని సంవత్సరములకు ఈ పై వివరములకు పొత్తు కుదరదు.

ఆయా నవాబులు, సంస్థానాధీశులు చిన్న చిన్న జాగీర్దార్లు పాలించే ప్రాంతాలన్నింటినీ తన జప్తీ కిందకు తెచ్చి ఎదురు తిరిగిన వాళ్ళను తొలగించి, అధికారాన్ని అంగీకరించిన వాళ్ళకు వారి వారి ఆధీనం కింద ఉన్న ప్రాంతాలను ఖాయపరుస్తూ ఫర్మానాలు జారీ చేయటం ఆనవాయితీ. ఈ తతంగ మంతా జరగడానికి దక్కను వంటి సువిశాల భూభాగానికి కనీసం ఒకటి రెండు సంవత్సరాల కాలం తీసుకుంటుంది.

ఈ సమయంలోనే తన సంస్థాన ప్రాంతాలను నిజాం ఆధీనం కింద ఖాయపరచుకోవడం కొరకు 'చలిచెలమల నరసింహారెడ్డి అశ్వంమీద నైజాం వెళ్ళి' ఉంటాడు. నరసింహారెడ్డి అశ్వం మీద నైజాం పోయినపుడే మరణించాడో లేదో చెప్పగలిగే చారిత్రక సాక్ష్యమేదీ లేదు. మరణించే ఉండవచ్చు! ఇదంతా 1724 తరువాత, అంటే నిజాం దక్కను అధికారంలోకి వచ్చిన తరువాతి సంగతి. ఈ కాలంనాటి సంగతి చెప్పిన బ్రహ్మంగారు 1724-25 ప్రాంతాల వరకు జీవించే ఉన్నాడు.

నిజాములక ద్వదూయా (ద్వితీయా) యేడులభానుడు యేటగలిసె

నిజాములక - నిజాం -ఉల్-ముల్క్; ద్వదూయా-అది తప్పు. అలాంటి పదమేలేదు. 'ద్వితీయా' అని ఉండాలి. ద్వితీయా యేడుల - రెండవ సంవత్సరంలో, భానుడు ఏట గలిసె చనిపోయాడు అని భావం.

ద్వితీయా యేడుల - అనే బ్రహ్మంగారి మాటకు ప్రభవాది సంవత్సరాల్లోని క్రమంలో రెండవది అయిన విభవ అని అర్థం.

నిజాం-ఉల్-ముల్క్ విభవ, క్రీ.శ. 1748 మే 21వ తేది ఔరంగాబాదు నుండి వస్తూ బురాన్‌పూర్ దగ్గర తన స్థావరం (camp)లో మరణించాడు.

బ్రహ్మంగారు నిజాం అస్తమయాన్ని చెప్పారంటే ఆయన నిస్సందేహంగా 1748 మే వరకూ జీవించి ఉన్నాడు. ఆ తరువాత

శ్రీ నాగశ్రీగారి ప్రకారము శ్రీగురుని కాలము	క్రీ.శ. 1608 లో
శ్రీ వోలేటివారి ప్రకారము	క్రీ.శ. 1600 లో
శ్రీ కట్టా సత్యనారాయణగారి ప్రకారము	క్రీ.శ. 1604 లో
శ్రీ శివరామ బ్రహ్మంగారి జీవితచరిత్ర ప్రకారము	క్రీ.శ. 1504 లో
శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులవారి ప్రకారము	క్రీ.శ. 1604 లో
శ్రీ జవంగులవారి ప్రకారము	క్రీ.శ. 1594 లో

అయితే ఒకానొక కాలజ్ఞానవాక్యమును పరిశీలించి చూచిన ఈ వాదనంతయు వ్యర్థము కాగలదు. ఏమిటనిన "మాచర్లలో రాజులందరు ఒక మదవతిచే హతులై పోదురు" - అన్న వాక్యములు బట్టి ఆ మదవతి నాగమ్మయే యని తలచిన, పల్నాటి యుద్ధ కాలము 1181-82 అగుచున్నది. అట్టిసమయమున ఈ క్రీ.శ. 1600 శ్రీ గురుని జన్మమనుటకు కుదరదు. క్రీ.శ. 1182కు పూర్వపువాడై యుండవలయును. ఈ విధముగ ఒకదానినొకటి పొత్తు కుదురుటలేదు. కనుక చరిత్రకారులు మరికొంత పరిశోధన జరుపవలసిన ఆగత్యమింక ఎంతైనను ఉన్నదనుటకు సందేహము లేదు. ఇదియంతయు చూచి శ్రీ మరుపూరి కోదండరామిరెడ్డిగారు "...యీ గచ్చపొద కదిలించకుండా వీరబ్రహ్మేంద్రస్వాములవారి కాలము 1781-1791 మధ్య దని వ్యవహారానికి నిర్ణయించుకుంటే మునిగి పోయ్యేది ఏమీ ఉండనట్లు అనిపిస్తుంది" - అన్నారు వారి 22-12-74 నాటి వ్యాసములో.

శ్రీ జవంగుల నాగభూషణదాసుగారి ప్రకారము వీరబ్రహ్మముగారి కాలము 1594 చెప్పినారని. "కాని బ్రహ్మాన్ని అంత వెనుకకు నెట్టడానికి వీలులేదు" - అని డా॥ యన్. గోపి వారి "కర్మయోగి వీరబ్రహ్మం" - వ్యాసమందు తెలియ చేసినారు.

క్రీ.శ. 1594 గనుక లెక్కలోనికి తీసికొనిన 2013 నాటికి శ్రీ గురుడు 419 సంవత్సరముల నాటివాడుగా పరిగణింపవలసి వచ్చును.

బ్రహ్మంగారు సమాధి ప్రవేశం ఎప్పుడు చేశారన్నది ప్రస్తుతం తేలవలసిన అంశం. అందుకు బహిరంగమైన సాక్ష్యాల పరిశీలన కూడా అవసరం.

వెలుపలి సాక్ష్యాలు

1. మఠాధిపతుల క్రమం : బ్రహ్మంగారు జీవసమాధి అనంతరం ఆయన రెండవ కొడుకు గోవిందయ్య ప్రథమ పీఠాధిపతిగా వచ్చాడు. ఈయన తరువాత బ్రహ్మంగారి మూడవ కొడుకు గోవిందయ్య తమ్ముడు పోతులూరయ్య రెండవ పీఠాధిపతి. ఇతడి తరువాత బ్రహ్మంగారి కుమార్తె వీరనారాయణమ్మ కొడుకు నొసం పెద్ద గోవిందయ్య మూడవ పీఠాధిపతి. ఇక్కడి నుండి వీరనారాయణమ్మ సంతతివారే మఠాధిపతులుగా కొనసాగుతున్నారు. నాలుగవ పీఠాధిపతిగా నొసం పెద్ద గోవిందయ్య కొడకు గోవిందయ్య వచ్చాడు. గోవిందయ్య తమ్ముడు వెంకటాద్రయ్య అయిదవ పీఠాధ్యక్షులు. వెంకటాద్రయ్య మొదటి కొడుకు పెద్దవీరయ్య ఆరవ పీఠాధ్యక్షుడు. ఇతని తరువాత వెంకటాద్రయ్య నాలుగవ కొడుకు, పెద్ద వీరయ్యకు చిన్న తమ్ముడు అయిన గోవిందయ్య ఏడవ పీఠాధిపతిగా వచ్చాడు. గోవిందయ్య అన్న పెద్దవీరయ్య కొడుకు చిన్నవీరయ్య ఎనిమిదవ మఠాధ్యాక్షు కాగా, తదనంతరం ఇతని చిన్నయన, ఏడవ పీఠాధిపతి అయిన గోవిందయ్య కొడుకు వెంకటేశ్వరస్వామి తొమ్మిదవ మఠాధిపతి అయ్యాడు. వెంకటేశ్వరస్వామి 1932లో మరణించాడు. తరువాత ఈయన కొడుకు శ్రీనివాసస్వామి పదవ పీఠాధికారిగా వచ్చాడు. ఈయన 1969లో పరమపదించారు. అటు పిమ్మట ఈయన కొడుకు వీరభోగ వసంత వేంకటేశ్వరస్వాములవారు పదకొండవ పీఠాధిపతిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. అంటే ఇప్పటిదాకా పదిమంది పీఠాధిపతులు గతించారు. పదవకొండవవారు కొనసాగుతున్నారు. వారి క్రమం క్రింద

కాని 1686 ప్రాంతమందు ఆంగ్లేయులు వచ్చి ఆక్రమించుకొనుదాక బీజపూరు ప్రతినిధులే కర్నూలును పరిపాలించుచుండిరి. ఆయా నవాబులలో ఒకరిని శ్రీ గురుడు కలిసియుండవలయునని యనుకొనిన శ్రీ గురుడు 1594 ప్రాంతపు వానిగా చెప్పుటకు కుదరదు.

శ్రీ కట్టా సత్యనారాయణగారి మాటలలో శ్రీగురుని కాలనిర్ణయమును గురించి ఇటులున్నది. (విశ్వతరంగిణి – నవంబరు – 87)

"17వ శతాబ్ధి తొలిరోజుల వరకు కర్నూలు కోట మహమ్మదీయుల వశము కాలేదు. అప్పటిదాక రామరాయల మనుమడు గోపాలరాజు పాలించుచున్నాడు. క్రీ.శ. 1630 ప్రాంతంలో బీజపూర్ సుల్తాను పనుపున 'అబ్దుల్ వాహబ్' కర్నూలుపై దాడిచేసినాడు. అబ్దుల్ వహబ్ మరణానంతరం క్రీ.శ. 1686లో కర్నూలు సీమ కోట మోఘులాయిల వశం అయినది. దావూద్‌ఖాన్ కర్నూలు జాగీర్దారు అయ్యాడు. ఇతని సోదరుడు ఇబ్రహీంఖాన్ పాలనలో ప్రజలు సుఖముగా ఉన్నారనవచ్చు. 17వ శతాబ్ది అంతాన బనగానపల్లె నవాబులు కర్నూలు జిల్లాలోని కొంత భాగాన్ని ఆక్రమించుకొన్నారు. మహమ్మద్-బైగ్-ఖాన్ ఈ కుటుంబానికి మూలపురుషుడు. ఇతను క్రీ.శ. 1655లో (బనగానపల్లె) కిలాదార్‌గా నియమింపబడినాడు. ఇతను క్రీ.శ. 1686 వరకు అంటే తన కొడుకు గద్దె నెక్కేవరకు పాలించినాడు. అతని కొడుకు పేరు మహమ్మద్-బైగ్-ఖాన్-ఎలంగ్. క్రీ.శ. 1725లో ఇతని పాలన ముగిసినది.

17వ శతాబ్ధంలో గోల్కొండ నవాబులు కడప జిల్లా నాక్రమించినారు. గండికోట నవాబులు, కడప నవాబులు గోల్కొండ రాజ్య ప్రతినిధులుగా పరిపాలించినవారు. క్రీ.శ. 1640 నాటికే కడప నవాబు పాలన మొదలైనది. క్రీ.శ. 1713నాటి అబ్దుల్ నబీ ఖాన్ కీతడు తాత. (మొదటి నవాబు) మధ్యలో ఉన్న తండ్రి గురించి చరిత్రలేదు. బ్రహ్మంగారు తండ్రినో తాతనో కలిసి యుంటారు.

"పై అంశాలను పరిశీలించిన 17వ శతాబ్ది పూర్తిగా బ్రహ్మంగారి చరిత్రోదంతములతో నిండి యున్నట్లు తెలియుచున్నది.

"సిద్ధాద్రినామ సంవత్సరమందు బనగానపల్లెలో
పరగంగ నిలచి । రత్నసింహాసన మెక్కియు
తాను। కృతయుగ ధర్మంబు నడిపించుట
కొఱకు । వీరవసంతుడై యున్నాడు ॥

"దీనిని బట్టి సిద్ధాద్రినామ సంవత్సరములో బ్రహ్మం బనగానపల్లె యందున్నట్లు తెలియుచున్నది. 60 సంవత్సరాల కాలచక్రంలో ఏ సిద్ధాద్రియైనా కావచ్చు. 1739, 1679,1619,1559 వగైరా, క్రీ.శ. 1679 నాటికి ఆనాటి నవాబులను బ్రహ్మం కలిసికొన్నట్లు గమనించి యున్నాము. అంటే క్రీ.శ. 1619 నాటి సిద్ధాద్రియందు బనగానపల్లె యందున్నాడన్నమాట. అచ్చమ్మ గారింట పశువుల కాయునప్పటికి ఆయన వయస్సు 14-15 సంవత్సరములుండవచ్చు. దాన్ని బట్టి క్రి.శ. 1604-1605 ప్రాంతమున జన్మించి యుండవచ్చు." -- అని సత్యనారాయణగారూహించుచున్నారు.

గోవిందమాంబ తల్లిదండ్రుల గూర్చి : శ్రీ గురు బ్రహ్మేంద్ర స్వాములవారు శ్రీ శివరామ బ్రహ్మేంద్రస్వాములవారి జీవిత చరిత్రలో ఇటుల వ్రాసియున్నారు.

"నృసుమనెడి గ్రామములో విశ్వబ్రాహ్మణ వంశజుడగు నృసుము భ్రమరాచార్యులు ఆయన ధర్మపత్ని లక్ష్మీదేవిగర్భమున గోవిందమాంబ జన్మించును...." - అని వ్రాసి యున్నారు. శివకోటయాచార్యుల ప్రస్తావన ఇందులో లేదు. ఇతర గ్రంథముల యందును ప్రస్తుత ప్రచారములో నున్న గ్రంథముల యందును పెదకొమెర్ల వాసియైన శివకోటయాచార్యుల కుమార్తెగనే యున్నది. ఇంతియే గాక వీరబ్రహ్మగురుని ఐదవకుమారుని గూర్చి ప్రస్తుతము ప్రచారములోనున్న విషయము, వీరభద్రస్వామియే



పై పీఠాధిపతుల క్రమంలో ఎనిమిది మంది అన్నదమ్ములొచ్చారు. అంటే ఎనిమిది మందీ కలిపి నాలుగు తరాల్లోకే వస్తారన్న మాట. బ్రహ్మంగారి నుండి ఆరు తరాలు గతించాయి. 7వ తరం ప్రస్తుతం నడుస్తూ ఉంది. బ్రహ్మంగారితో కలుపుకొని ఎనిమిదవతరం అవుతుంది. గతించిన 7 తరాల కాలం 7X30=210 సంవత్సరాలు. 7వ తరం వ్యక్తి నిర్యాణ కాలమైన 1969లో తీసివేస్తే (1969-210=175) కీ.శ. 1758 వస్తుంది. అది బ్రహ్మంగారి సమాధి కాలం. అయితే ఇది ఉజ్జాయింపుగా తేలుతుంది. ఖచ్చితమని చెప్పలేము పది పదిహేనేళ్ళ తేడాతో దరిదాపుల్లో తేలుతుంది. బ్రహ్మంగారి తరువాతి నుండి తరాలు లెక్కించాం కాబట్టి 1758కి ముందు బ్రహ్మంగారు జీవించి ఉన్నారు.

ఈశ్వరమ్మ ఆధారంగా బ్రహ్మం కాలం

ఈశ్వరమ్మ కాలం ఆధారంగానే పూర్వపరిశోధకులందరూ బ్రహ్మంగారి కాలనిరూపణకు ప్రయత్నించారు. ఈశ్వరమ్మ కాలం ఇంచుమించుగానైనా ఫలానా అని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి చాటగొండు సుబ్బయ్య, ఈశ్వరమ్మ శిష్యుడు చాటగొండు చెంగన్న అని చెబుతూ "ఈ చెంగన్న మా తండ్రిగారి తండ్రిగారికి జ్యేష్ఠుడు. ఆ పరమాణము ననుసరించి ఈశ్వరమ్మగారు సమాధి అయి సుమారు నూటముప్పదేండ్లుగా ఏర్పడుచున్నది. అంతకుముందు ఆమె జననము సుమారు నూరు సంవత్సరములకు". ఆయన లెక్క ప్రకారం ఈశ్వరమ్మ కాలం 1703-1803. పూర్వపరిశోధకులు కొందరు ఈశ్వరమ్మ 1770 వరకు జీవించిందని చెప్పారు.

చాటుగొండ చెంగన్న ఈశ్వరమ్మ శిష్యుడు. చెంగన్న తమ్ముని కొడుకు రామయ్య, రామయ్య కొడుకు - "వీరబ్రహ్మంగారి చరిత్ర", "బ్రహ్మంగారి సంతాన చరిత్ర" వ్రాసిన సుబ్బయ్య. 1950లో 'కాళికాంబ పద్యరత్నాల'ను కూడా ప్రకటించారు. దీన్నిబట్టి 1960 వరకు ఆయన జీవించి ఉన్నాడని పోతులూరయ్యగా ఉద్భవమందెనని. కాని శివరామబ్రహ్మేంద్రులవారి చరిత్రలో.

"... బాలవాసుకి తన యవతారమును చాలించెను. తర్వాత గురువనుజ్ఞనుబట్టి కొంతకాలమునకు కందిమల్లాయపురమున శ్రీ పోతులూరి వీరబ్రహ్మముగారికి, గోవిందమాంబయందు ఐదవ కుమారుడుగ నవతరించెను." - అని వ్రాసినారు. అతని పేరు దక్షిణామూర్తియని, ఈ దక్షిణామూర్తియే వనిపెంట, సూరిశెట్టిపల్లి మొదలగు గ్రామములు సంచారము చేసెను, అని వ్రాసియున్నారు...

బ్రహ్మముగారి సంతానము ప్రస్తుత ప్రచారమందున్న పద్ధతి.

కుమారులు : 1. సిద్ధలింగాచార్యులు. 2. గోవిందాచార్యులు

3. ఓంకారాచార్యులు 4. శివరామాచార్యులు 5. పోతులూరయ్యాచార్యులు.

కుమార్తె : వీరనారాయణమ్మ

శివరామబ్రహ్మేంద్రుల చరిత్ర ప్రకారము :

కుమాళ్ళు : 1. గోవిందస్వామి. 2. పోతులూరయ్యస్వామి. 3. ఓంకారస్వామి. 4. గిరిరాజయ్యస్వామి, 5. దక్షిణామూర్తి

శ్రీ టి.వి రాఘవాచార్యులుగారును, గిరిరాజయ్యగారిని ప్రస్తావించినారు. వారి ప్రకారము శ్రీ గురుని కుమారులు.

1. గోవిందయ్య,
2. ఓంకారయ్య
3. శివరామయ్య,
4. గిరిరాజయ్య,
5. పోతులూరయ్య,
6. వీరనారాయణమ్మ (కుమార్తె)

ఊహించవచ్చు. ముసలి ఈశ్వరమ్మకు పడుచు చెంగన్న శిష్యుడనుకుంటే చెంగన్న ఈశ్వరమ్మకు మనుమని తరంవాడు అవుతాడు. సుబ్బయ్య నుండి వెనుకకు ఆ ప్రకారంగా ఈశ్వరమ్మ వరకు వేసుకుంటూ వెళితే ఈశ్వరమ్మ కాలమేమిటో ఉజ్జాయింపుగా తేలిపోతుంది. అపుడామె ఏ వికృతితో సమాధి ప్రవేశం అయిందో సులభంగా గ్రహించవచ్చు.

చాటుగొండు సుబ్బయ్య
|
రామయ్య
|
చెంగన్న
|
చెంగన్న తండ్రి
|
ఈశ్వరమ్మ
(చెంగన్న తాతతరం)

సుబ్బయ్యకు ఈశ్వరమ్మ నాలుగవ తరానిదవుతుంది. సుబ్బయ్యతో కలుపుకొని ఐదు తరాలు. తరం 30 ఏళ్ళచొప్పున 5X30=150 ఏళ్ళు, సుబ్బయ్యకాలం 1960లో 150పోతే 1810. ఈశ్వరమ్మ అప్పటికింకా జీవించి ఉంది. ఎంత 5-10 సంవత్సరాల తేడా వచ్చినా ఆమె సమాధి ప్రవేశం 1770 నాటి వికృతికి వెళ్ళలేదు. ఆమె వికృతినామ సంవత్సర మార్గశిర బహుళ నవమినాడు సమాధి ప్రవేశం చేయబోతున్నట్లుగా తన కాలజ్ఞానంలో చెప్పుకుంది. వారం లేక పోవడం వల్ల అది ఏ వికృతో నేరుగా తేలదు. ఇతరేతర ఆధారాలను బట్టి ఈశ్వరమ్మ 1830 డిసెంబరు 8వ తేది బుధవారం మార్గశిర బహుళ నవమినాడు జీవసమాధి పొందింది. ఈశ్వరమ్మ 95 సంవత్సరాలు జీవించిందన్న ప్రసిద్ధి ఉందన్నారు కాబట్టి 1830లో 95 తీసివేస్తే 1735 ఆమె జననకాలం అవుతుంది. ఈ లెక్కన చూస్తే బ్రహ్మంగారి సమాధికాలం దరిదాపుల్లో తేలిపోతుంది. ఈశ్వరమ్మ

దేశభక్త వోలేటి సుబ్రహ్మణ్య శర్మగారి ప్రకారం శ్రీగురుని వంశవృక్షము

బ్రహ్మంగారి సమాధి కాలం నాటికి 14 సంవత్సరాల అమ్మాయి. బ్రహ్మంగారి సమాధి 1749.

ఏవిధంగా చూచినా ఈశ్వరమ్మ 18వ శతాబ్ది తరువాత కూడా జీవించి ఉండని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈమె జననం బ్రహ్మంగారి సమాధికంటే 10-14 ఏండ్లు ముందే జరిగింది. బ్రహ్మంగారి సమాధి 1749. ఈశ్వరమ్మ కాలం 1735-1830.

బ్రహ్మంగారి సమాధికాలాన్ని బట్టే జన్మ సంవత్సరాన్ని ఊహ చేయాలి తప్ప మరొక ఆధారమేదీ లేదు. కాలజ్ఞానంలోని ఉద్భవ సంవత్సరాలు అవతారపురుషునినే కాని బ్రహ్మనివి కావు. ఒక మంజరీ ద్విపద - "సిద్ధాద్రి నామ సంవత్సరమందు బనగానపల్లెలో పరగంగ నిలిచి" (ఆ వాక్యం బ్రహ్మానికి సంబంధించిందో పట్టిన వీరేశ్వరునికి సంబంధించిందో చెప్పలేము) అని బ్రహ్మంగారు బనగానపల్లెలో ప్రవేశించిన సంవత్సరాన్ని తెలుపుతుంది. 1679 సిద్ధాద్రి అవుతుంది. బ్రహ్మంగారు 10-12 సంవత్సరాల ప్రాయంలో బనగానపల్లెలో ప్రవేశించాడని జనప్రచారం ఉంది కాబట్టి 1667 ప్లవంగలో ఆయన జననం జరిగి ఉంటుంది. కాదు అనుకుంటే ఒక వ్యక్తి జీవితం 97-98 సంవత్సరాలు సాగటం అపురూపమేమి కాదు కాబట్టి బ్రహ్మంగారి సమాధికాలం 1749లో 97 సంవత్సరాలను తీసివేస్తే 1652 నందనలోనో 1653 విజయలోనో ఆయన జన్మించి ఉండటానికి అవకాశం అంది. నందనలో జన్మించి ఉంటాడని చెప్పటానిక్కూడా ఒక కారణముంది. 1652 నందనలో వీరభోగ వసంతరాయలు జన్మిస్తాడనే పుకార్లతో దేశమంతా గగ్గోలు పుట్టింది. జనం ఎదురుచూశారు. వీరుడు రాలేదు. ఇలా ప్రతినందనలోనూ జరిగేది. బహుశః బ్రహ్మంగారు వీరుడు జన్మిస్తాడన్న ఆ సంవత్సరంలో జన్మించడం వల్లనే వీరభోగవసంతరాయలు అవతారస్ఫూర్తిని తన గురువు ద్వారా పొంది. తరువాతి కాలంలో తానే అవతారపురుషుడినని, వీరునిగా అవతరించబోతున్నానని చెప్పుకొని ఉండవచ్చు.

చంద్రశేఖరాంబ యనబడు ప్రకృతాంబ తండ్రిగారి వంశవృక్షము



భర్త : పరిపూర్ణయాచార్యులు

వీరనారాయణమ్మకు శ్రీవోలేటి వారు ముగ్గురు కుమారులనే చూపించినారు. శ్రీ టి.వి. రాఘువాచార్యులుగారు నలుగురు కుమారులుగా చూపించినారు. అదియునుంగాక, వీరనారాయణమ్మ భర్త తిరుమాలాచార్యులని వోలేటి వారు వ్రాయగా, టి.వి. రాఘువాచార్యులవారు వీరనాగయ్యయని వ్రాసినారు.

శ్రీ టి.వి రాఘవాచార్యులవారి ప్రకారం వీరబ్రహ్మంగారి వంశ వృక్షము ఈ క్రింది విధముగ నున్నది.



"శార్వరి సంవత్సరంలో పుట్టిన వీరయోగి పాదయే - సాక్షి" అని ఏప్యకాలజ్ఞానంలో ఒకమాట కనిపిస్తుంది. 1660 శార్వరి సంవత్సరం. అయితే ఆ వాక్యంలోని విషయం ఎంతవరకు విశ్వసనీయమో చెప్పలేము. మొత్తం మీద బ్రహ్మంగారిది 1652-1749 మధ్యకాలం అని చెప్పవచ్చు.

బ్రహ్మం సమాధి పొందిన సంవత్సరం

ఏవిధంగా చూచినా బ్రహ్మంగారు 18వ శతాబ్దం పూర్వార్ధం వరకు వస్తారు. నిజాం నవాబు మరణోదంతం బ్రహ్మంగారు తన కాలజ్ఞానంలో నమోదు చేశాడు కాబట్టి 1748 వరకు ఆయన జీవించింది నిజం. ఆ తరువాత ఆయన సమాధిగతుడైన కాలమేది అన్న ప్రశ్నకు బ్రహ్మంగారి సమాధి తిథి ఖచ్చితమైన సమాధానం ఇస్తుంది.

బ్రహ్మంగారు సమాధిగతుడైన దినం వైశాఖ శుద్ధ దశమీ ఆదివారం! వైశాఖంలో శుద్ధ దశమి ఆదివారంతో కూడి క్రీ.శ. 1749 ఏప్రిల్ 16వ తేదికి సరి అయిన శా.శ. 1671 శుక్లనామ సంవత్సరంలో వచ్చింది.

బ్రహ్మం సమాది పొందిన కాలం అదే!

శ్రీ శివరామ జ్యోతిష్యాలయం

సెల్ : **9347283433**

షట్ చక్ర విలక్షణాచలదీక్షిత రాజయోగి

కాసోజు జనార్థనాచార్యులు (పురోహిత్)

వాస్తు-ప్రశ్న జ్యోతిష్యం - వాస్తు దోష, సంతాన నవగ్రహ యంత్రములు శుద్ధిచేసి ఇవ్వబడును.
గ్రహచార శాంతి హోమ జపములు చేయబడును.
ఇ.నెం. **3-3-207**, మజీద్ లైను, ఎల్.బి.నగర్, హైదరాబాద్ - **500 074.**

కాసోజు శ్రీధరాచార్యులు

ఇ.నెం. **6-70/4**, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయము ప్రాంగణము, శ్రీ బ్రహ్మంగారి దేవాలయం, ఎల్.బి. నగర్, హైదరాబాద్-**500 074.** సెల్ : **9393005616**

శ్రీ జవంగుల నాగభూషణంగారి ననుసరించి శ్రీ గురుని వంశ వృక్షము



*శ్రీ వేంకటేశ్వరస్వాములవారు 10-9-1932వ తేది సరియగు అంగీరస నామ సంవత్సర భాద్రపద శుద్ధ ఏకాదశి శనివారము పగలు 12 గంటలకు బ్రహ్మైక్యసిద్ధి పొందిరి.

*శ్రీ శ్రీనివాసస్వాములవారు 19-7-1969 వ తేదీ సరియగు సౌమ్యనామ సంవత్సర ఆషాఢ బహుళ పాడ్యమి మంగళవారము సాయంత్రము 4-30 గంటలకు బ్రహ్మైక్య సిద్ధి పొందిరి. (సశేషము)

కడపలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామికి పాలాభిషేకం

భారతీయ సంస్కృతి విలక్షణమైనది. అది మునిజన సమ్మతమైంది. అలాంటి సంస్కృతులతో విలసితమైన భారతీయ ఆధ్యాత్మిక వికాసతేజం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి. అలాంటి వీరబ్రహ్మేంద్రస్వామివారు రచించిన కాలజ్ఞానం కట్టు కథని ఆయన జీవితాన్ని అదిక్షేపిస్తూ మఱ్ఱి నరసింహారెడ్డి రాసిన తెలుగు వైతాళికులు గ్రంథంలోని తప్పుడు రాతలను వెంటనే రద్దు పరచాలని కడప జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నినందించింది. తేది 21-02-2012 గురువారం స్థానిక కోటిరెడ్డి కూడలి వద్దనున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు మఱ్ఱి రాసిన వెర్రిరాతలను నిషేదించాలని డిమాండ్ చేశారు. అలాంటి తప్పుడు సంకేతాలుగల రాతల పుస్తకాన్ని మంత్రి వట్టి వసంత కుమార్ ఆవిష్కరించడం దారుణమన్నారు. మఱ్ఱి వెంకట నరసింహారెడ్డి పుస్తకాన్ని నిషేదించాలని, అతనికి ప్రధానం చేసిన పిహెచ్.డి పట్టాను రద్దుచేయాలని సంఘం నాయకులు, ప్రజలు కోటిరెడ్డి కూడలి నుంచి ర్యాలీగా వచ్చి ఆర్వో హేమ సాగర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అధ్యక్షులు వారిలో ఉమామహేశ్వరాచారి, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బణ్ణాచారి, కట్టా నర్సింహులు, మోహనాచారి, సుబ్బరాయాచారి, సుదర్శనాచారి, శంకరాచారి, బాలవీరాచారి, సురేంద్రాచారి, వి.సి. మహాసభల కన్వీనర్ మల్లిఖార్జున, షిండే భాస్కర్, రజక సంఘం మల్లయ్య వారితోపాటు బ్రహ్మంగారిమఠం నుంచి వచ్చిన వ్యక్తులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం చేరుటకు రవాణా మార్గాలు

1. **విజయవాడ, గుంటూరు ప్రాంతం నుంచి : రైలుమార్గంద్వారా గిద్దలూరు స్టేషను చేరవలెను. గిద్దలూరు నుండి బస్సు మార్గంలో పోరుమామిళ్ల దాటిన తరువాత మల్లేపల్లె చేరవలెను. అక్కడనుండి మఠం చేరుకోవచ్చు.**
   విజయవాడనుండి కడపకు వచ్చు ఆర్.టి.సి. బస్సుల ద్వారా మల్లేపల్లె వచ్చి తరువాత మఠం చేరుకోవచ్చు.
2. **బెంగుళూరు ప్రాంతం నుంచి : రైలు మార్గంలో కడప చేరవలెను. కడప నుండి మైదుకూరు, మల్లేపల్లె మీదుగా బస్సు మార్గంలో మఠం చేరుకోవచ్చు.**
3. **చెన్నై ప్రాంతం నుంచి : రైలు మార్గంలో కడప చేరవలెను. కడప నుండి మైదుకూరు, మల్లేపల్లె మీదుగా బ్రహ్మంగారి మఠం బస్సు మార్గంలో చేరుకోవచ్చు.**
   బస్సు మార్గంలో చెన్నై ప్రాంతం నుంచి కడప మైదుకూరు మార్గంలో మఠం చేరుకోవచ్చు.
4. **నెల్లూరు ప్రాంతం నుంచి : బస్సు మార్గంద్వారా బద్వేలు, అక్కడినుండి నందిపల్లె మీదుగా బ్రహ్మంగారిమఠం చేరుకోవచ్చు.**

బస్సుటైమింగ్స్ - బద్వేల్ నుండి బ్రహ్మంగారి మఠం

ఉ॥ 5.30, 6.00, 7.30, 8.30, 9.30, 12.00, 1.30, 2.30, 4.00, 5.00, 6.30, 9.00

బద్వేల్ నుండి పలుగురాళ్ళ పల్లె, సిద్దయ్యగారి మఠం మీదుగా

పోరుమామిళ్ళకూ ఉ॥ 5.15, 10.30 మ॥ 3.45

శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దీక్ష, మాలధారణ

శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి మాలధారణ, దీక్ష ఈ విజయనామ సంవత్సరమునందు 18-04-2013 నుండి ప్రారంభించబడుచున్నది. భక్తాదులు ఈ దీక్షలో పాల్గొని భగవత్ ప్రీతిపాత్రులగుదురని కోరుచున్నాము.

ఈదీక్షలో పాల్గొనుటకు కుల, మత, స్త్రీ, పురుష వయోబేధములేదు. దీక్ష ముప్పదిరెండు దినములు సాగును. ముప్పది మూడవ దినము వైశాఖ శు॥ దశమి అగునట్లు చూచుకొనవలెను. ఆనాడు కందిమల్లాయపల్లెలోని బ్రహ్మంగారి మఠంనందు **ఆరాధనా గురుపూజా మహోత్సవములు** జరుగును. ఆ శుభదినమున దీక్షావిరమణ జరుగవలెను. ఆ ప్రకారము ఈ సంవత్సరము తేది 18-04-2013 గురువారం నుండి మాలధారణము గావించుకొని దీక్షను ప్రారంభించవలెను.

దీక్ష తీసుకొనువారు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠాధిపతులచేగాని, ప్రత్యేకంగా నియమింపబడిన ఆధ్వర్యులవారిచేగాని లేదా ముమ్మారు దీక్ష పొంది గురుబ్రహ్మం అయినవారిచేగాని దీక్ష పొందవలెను. దీక్షాపరుడు తన దీక్ష సామాగ్రితో మఠంలో జరుగు ఆరాధన నాటికి మఠంవచ్చి శ్రీ స్వామి సజీవసమాధిని దర్శనం చేసుకొని తదుపరి మఠాధిపతుల సమక్షమున వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని దీక్షావిరమణ చేయించుకొనవలెను.

దీక్షాధారణము : దీక్షాపరుడు ఎరుపురంగు లేదా గోధుమరంగు వస్త్రములు ధరించవలెను. పాలభాగమున విభూతి పూసుకొనవలెను, నొసట గంధం, కుంకుమ దిద్దుకొనవలెను. మెడలో రుద్రాక్షమాలగాని, తులసిమాలగాని ధరించవలెను.

శ్రీ స్వామివారి పటము లేదా విగ్రహమును ఒకటిన్నర అడుగు చౌకముగల ఎరుపురంగు వస్త్రంలో బియ్యం పరచి ఆ బియ్యంపై "ఓం" కారమును వ్రాయవలెను. దర్భాసనముపై పద్మాసనము వేసుకొని కూర్చొని ఎరుపురంగు అక్షతలతో శ్రీ స్వాములవారి అష్టోత్తర శతనామములను పఠించుచు పూజచేయవలెను. తదుపరి **"ఓం నమో వీరబ్రహ్మణే"** అను మంత్రమును నూటా ఎనిమిది పర్యాయములు జపించవలెను. ఈ కార్యక్రమము ప్రతి దినమూ ఉదయం సాయంకాలమూ చేయవలెను. ఆ తరువాత విధిగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠమునకుగాని ఏదేని దేవాలయమునకుగాని వెళ్ళి దైవదర్శనం చేసుకొనవలెను.

బ్రహ్మం - గురుబ్రహ్మం : మొదట దీక్ష పొందిన వ్యక్తిని "బ్రహ్మం" అందురు. ముమ్మారు దీక్ష పొందినవారు "గురుబ్రహ్మం" అగుదురు. దీక్ష పొందినవారిని "బ్రహ్మం" అని పిలువవలెను. దీక్ష పొందినవారు ఇతరులను బ్రహ్మం అనియే పిలువవలెను.

నియమములు :

1. పాదరక్షలు ధరించరాదు.
2. నేలపై చాపమీదగాని, ఏక వస్త్రము పరుచుకొనిగా శయనించవలెను.,
3. ప్రతి దినము ఇంటిని శుభ్రపరచి మడిబట్టలతో వండిన శాకాహారమునే భుజించవలెను. ఏకభుక్తము మాత్రమే చేయవలెను. రాత్రికి అల్పాహారము స్వీకరించవలెను.
4. అసత్యమాడరాదు, మితముగా మాట్లాడవలెను. వీరబ్రహ్మ నామస్మరణము చేయుచుండవలెను.

5. దీక్షాకాలమున ప్రతి ఆదివారముగాని లేదా కనీసం ఒక ఆదివారమైన ఉండగలవారు ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 6-00 గంటల వరకు మౌనదీక్ష పాటించవలెను.
6. బ్రహ్మచర్యము పాటించవలెను.
7. మద్యమాంసాది, మత్తుపదార్థాలు, ధూమపానము మానవలెను.
8. క్షౌరము చేయించుకొనరాదు.
9. దీక్షాదారులకు కుల, మత, స్త్రీ పురుష వయోభేదములేదు.

సత్సంగము : దీక్షపొందినవారు నియమిత కాలమున ఒకచోటచేరి సత్సంగము నందు పాల్గొనవలెను. ఈ సమయములో వీరబ్రహ్మ భజన చేయవలెను. బ్రహ్మంగారి చరిత్ర పారాయణమునకు కొన్ని బ్రహ్మనామ చరణములు ఇవ్వబడినవి. మరికొన్ని తయారు చేసుకొని పారాయణము చేసుకోవచ్చును.

1. జై వీరబ్రహ్మ జై, గోవిందమాంబ జై
2. బ్రహ్మం శరణం, శరణం బ్రహ్మం
3. సద్గురు శరణం, బ్రహ్మం శరణం
4. బ్రహ్మం బ్రహ్మం, వీరబ్రహ్మం

శ్రీ విజయనామ సంవత్సరం 18-04-2013వ తేది గురువారం నుండి దీక్ష ప్రారంభించవలెను.

ఇరుముడి : దీక్షాపరులు స్వామివారి మహానైవేద్యమునకు అవసరమయ్యే బియ్యం బెల్లము, కొబ్బెర, నెయ్యి ఇతర సుగంధ ద్రవ్యములు, తగు దక్షిణతో ఇరుముడి కట్టుకొని వచ్చి విరమణ సమయములో మహానివేదన మందిరమునందు ఇరుముడి సామాగ్రి సమర్పించవలెను.

32 రోజుల దీక్ష 19-04-2013 వ తేది నుండి,
21 రోజుల దీక్ష 29-04-2013 తేది నుండి,
11 రోజుల దీక్ష 03-05-2013 తేది నుండి
దీక్ష విరమణ 20-05-2013 వైశాఖ శుద్ధ దశమి

భక్తాదులు ఈ దీక్షా కార్యక్రమమునందు విరివిగా పాల్గొని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి కృపకు పాత్రులు కాగలరు. - ప్రధాన సంపాదకులు

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి
ఆరాధనా, గురుపూజా మహోత్సవములు
వైశాఖ శుద్ధ దశమి 20-05-2013
17-5-2013 శుక్రవారం నుండి తేది 22-05-2013 బుధవారం వరకు

తేది : 19-2-2013 రోజున హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ (ధర్నాచౌక్‌లో) డా॥ మట్టి నరసింహారెడ్డి లఘు పుస్తకం పై నిషేధం విధించాలని మహాధర్న మరియు నిరాహారదీక్ష శిభిరంలో పలువురు రాజకీయ నాయకులు సంగీభావం తెలుపుతూ ప్రసంగిస్తున్న దృశ్యాలు

GOOD CITIZEN'S PLAY SCHOOL

Nursery, LKG, UKG — No Admission Fee

High Quality Education At Low Fee

GOOD CITIZEN'S HIGH SCHOOL

(Recognised by Govt. of A.P.)

Class I to X

L.B. Nagar, Hyderabad - 74.

ADMISSIONS ARE IN PROGRESS

For Admission Please contact School Correspondent / Incharge

Ph : 040-24037246 / 9290081313

E-mail : goodcitizensschool.1988@gmail.com

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్
హైద్రాబాద్

అందరికి విద్య అందుబాటు కొరకు మన రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన వృత్తి విద్యా కోర్సులకు అడ్మిషన్స్ 2012 - 13 కొరకు ఎస్.ఎస్.సి / ఇంటర్మీడియట్‌లో భాగంగా లేదా బేసిక్ (3 నెలలు) అడ్వాన్స్‌డ్ (6 నెలలు) వృత్తి విద్యా సర్టిఫికేట్ కోర్సులుగా మరియు వృత్తిలోని క్షేత్ర నిపుణుల సర్టిఫికేట్ కోర్సులుగా ఇప్పుడు గుడ్‌సిట్‌జన్స్ హై స్కూల్‌లో నిర్వహించబడుచున్నవి.

కరీంనగర్ జిల్లా ధర్మారం మండలం, కటికెనపల్లిలో

తేది : 12-2-2013 మంగళవారం నుండి 14-2-2013 గురువారము వరకు జరిగిన

శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి

యంత్ర-శిల విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగినది.

ఈ కార్యక్రమ ముఖ్య దృశ్యాలు

ఓం హ్రీం క్లీం శ్రీం శివాయ బ్రహ్మణే నమః

శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి దివ్యకరముల నుండి వెలువడి మనో వికాసమునకు ఆత్మ దర్శనమునకు మనశ్శాంతికి మూలమైన **ఓం హ్రీం క్లీం శ్రీం శివాయ బ్రహ్మణే నమః** అనే ద్వాదశాక్షరీ మహామంత్రమును రోజుకు 100 సార్లు చొప్పున 120 రోజులు జపించిన వారికి ఈతిభాధలు తొలగి, ఆయురారోగ్య భోగభాగ్యములతో సుఖంబుగ నుండెదరు.

ఈ మహామంత్రమును ఏకాలములో 12వేల సార్లు జపించిన వారికి తప్పక నేను దర్శనమిస్తానని కాలజ్ఞానం గ్రంథమున శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారు సెలవిచ్చియున్నారు. కావున భక్తాదులు ఈ మహా మంత్రమును జపించి తరించ ప్రార్థన.

ప్రతి సోమవారము వీరబ్రహ్మేంద్రస్వాములవారి పూజచేసి సాయంత్రము భజన కార్యక్రమము నిర్వహించిన భక్తులను స్వామివారు ఎల్లవేళలా కాపాడి రక్షించును – సంపాదకులు

బ్రహ్మశ్రీ వై. చంద్రమౌళి భవాని

(పూజారి మరియు దేవి ఉపాసకులు)

సెల్ : 94947 80945, 93924 58207

అమ్మవారి సన్నిధిలో మీ ముఖం చూసి, ఫోటో చూసి గతం, వర్తమానం, భవిష్యత్తును తెలుపగలరు. వివాహము, ఉద్యోగం, కోర్టు, శత్రుపీడ, ఆరోగ్యము సంతానం గురించి, ఇంట్లో అశాంతి, ఆర్థిక ఇబ్బందులు మొదలైన విషయములు తెలుపగలరు.

సంప్రదించు సమయం : సా॥ 5-00గం॥ నుండి రాత్రి 9-00 గం॥లవరకు
మంగళవారం మరియు శుక్రవారం వీలుపడదు.
శ్రీ మహంకాళి ఆలయము

ఇ.నెం. 1-5-19, ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ప్రక్కన, హైదరాబాద్ - 500 020. (ఆం.ప్ర)

శ్రీ కాలజ్ఞాని
ఆధ్యాత్మిక, సామాజిక, చైతన్య మాస పత్రిక

సంవత్సర చందా	రూ.	180/-
మూడు సంవత్సరాల చందా	రూ.	500/-
జీవిత సభ్యులు	రూ.	2,116/-
రాజపోషకులు	రూ.	10,116/-
మహారాజపోషకులు	రూ.	15,116/-

ఆకర్షణీయమైన డిజైన్‌తో పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక వ్రముఖుల వ్యాసాలతో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం విశేషాలను అందించాలనే లక్ష్యంతో వెలువడుతున్న మీ, మా "శ్రీ కాలజ్ఞాని" మాస పత్రికకు చందాదారునిగా చేరండి. చేర్పించండి. మీ చందాలను ఎమ్.ఓ లేదా చెక్కు లేదా డి.డి. ద్వారా పంపగలరు.

మీ చందాలను పంపించవలసిన చిరునామా

ACHARY PUBLICATIONS
D.No. 15-29-602, EWS Quarters, Road No. 2,
Phase - II, K.P.H.B. Colony, Kukatpally,
Ranga Reddy (Dist.,) A.P.,
Cell : 9494020070, 80, 90